హాయిగా... గత సంక్రాంతులపై బెంగలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 348, పేజీలు : 10+4 వెల : 6.50


ఆంధ్ర, రాయలసీమ వర్సిటీల విసిల నియామకం 2లో

6 లక్షల లడ్డూల తయారీ దిశగా టిటిడి 3లో






### సమతకు నిలువెత్తు రూపం

# అంబేద్కర్ మహావిగ్రహం

## సామాజిక న్యాయశిల్పం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీలు

**విజయవాడ జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి :** తాడేపల్లిలోని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. సామాజిక సమతా సంకల్పం సభ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఈ రోజు ఉదయం 11.30గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన భావజాలానినన భూజన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక వ్యక్తి జగన్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేసూనత చరిత్ర పుటల్లో సిఎం జగన్ తన పేరు లిఖించుకున్నార న్నారు. సిఎం జగన్ భావితరాల భవిషత్తు కోసం పనిచేస్తున్నారని మంత్రి అన్నారు.
అంబేద్కర్ విగ్రహం పెడతానని సిఎం చెప్పారని, చెప్పిన ట్లుగానే రూ.404 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని కాపాడుకుందా మని, జనవరి 19నజరిగే మహాయాజ్ఞాన్ని ≫2


బుధవారం కోచిలో పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ

# మార్పులపై కసరత్తు ముమ్మరం

## నేడో, రేపో నాలుగో జాబితా విడుదల

### ఆయా ప్రాంతాల నేతలతో సిఎం జగన్ విస్తృత చర్చలు

### 25 నుంచి సిఎం రాష్ట్రవ్యాప్త పర్యటన




**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ప్రజాప్రభుత్వాన్ని స్థాపిస్తామని, లక్ష్యాలకు అనుగుణంగా సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో పార్టీ పరిస్దితి,ఆయా నియోజక వర్గాల్లో లక్ష్యాలకు అనుగుణంగా జరిగిన అభివృద్ధిపై సిఎం జగన్ కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే ఆయన 59 నియోజకవర్గాలకు సంబంధించి ఆయన మార్పులు,చేర్పులు చేసారు.ఇందుకు సంబంధించి మూడు జాబితాలు విడుదల చేసారు. జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, విడదల రజని, వేణుగోపాల్ కృష్ణలకు ఆయనస్థానచలనం చేసారు. మంత్రి అమర్నాథ్‌ను అనకాపల్లి నుంచి తప్పిస్తున్నారు. ఆయనకు మరో బెర్తు నిర్ణయించినట్లు సమాచారం.విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టిడిపి నుంచి వచ్చిన కేశినేని నాని అభ్యర్థిగా ప్రకటించారు. ఇక ఇంతకు ముందు విడుదల చేసిన జాబితాల్లో మంత్రి జయరామ్‌ను కర్నూలు పార్లమెంటుకు పంపారు. ఈ క్రమంలో కాపు రామచంద్రారెడ్డి,కొలుసుపార్ధసారధి,ఆళ్ళరామకృష్ణారెడ్డి ఎపిలో సార్వత్రిక ఎన్నికలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధమగుతుంది.ఇప్పటికే ఆయా స్థానాల్లో అభ్యర్థులకు ఆ పార్టీ ఖరారు చేసింది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పలువురు సీట్టింగ్‌లకు స్థాన చలనం చేసింది. పలువురు కొత్తవారికి అవకాశం కల్పించింది. పాతవారిని పక్కన బెట్టింది. సీట్ల ≫2


## సిఎం జగన్‌తో బాలినేని భేటీ

చర్చల అనంతరం మనసు మారిన మాజీ మంత్రి 2లో

## నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలకు ఇసి ఆదేశం 2లో

## బడులకు మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడిగింపు 2లో





సామాజిక న్యాయశిల్పం పోస్టరు ఆవిష్కరిస్తున్న మంత్రి మెరుగు నాగార్జున, ఎంపీలు విజయసాయి తదితరులు

# అంబేద్కర్ మహావిగ్రహం

>> విజయవంతం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమసమాజాన్ని నిర్మించిందని, సిఎం జగన్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని రూపొందించారని అన్నారు. భావి తరాలకు అందించేలా నిర్మాణం చేశారని, బడుగు, బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని విజయసాయి పేర్కొన్నారు. సమతా న్యాయ శిల్పాన్ని 19న ఆవిష్కరిస్తున్నామని. ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ లక్ష్యాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మదిలోంచి వచ్చిన ఆలోచనలకు ప్రతి రూపంగా అంబేద్కర్ స్మృతివనం రూపుదిద్దుకుందని, బెజవాడ నడిబొడ్డున ఉన్న విశాలమైన స్వరాజ్య మైదానంలో 85 అడుగుల ఎత్తైన పెడస్టల్ పైన 125 అడుగుల అంబేద్కర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఠీవిగా నిలబడిందని చెప్పారు. అంబేద్కర్‌ని కొందరు నేతలు ఓట్ల కోసం వాడుకుంటే జగన్ మాత్రం ఆయన ఆశయాలను నెరవేరుస్తున్నారని ఎంపీ నందిగం సురేషన న్నారు. ప్రపంచంలోనే ఇది అతి పెద్ద విగ్రహమని తెలిపారు. సీఎం జగన్‌కి మా జాతులన్ని రుణపడి ఉంటాయని చెప్పారు. సిఎం జగన్ అందరికంటే గొప్ప అంబేద్కర్ వాదని ఎస్సీ విభాగం అధ్యక్షుడు, జూపూడి ప్రభాకర్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరపురాని ఘట్టమని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరం కలిసి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వరాజ్ మైదానాన్ని గత పాలకులు ఇష్టారాజ్యంగా వాడుకున్నారని మంత్రి ఆదిమూపు సురేష్ మండిపడ్డారు. ప్రైవేటు వారికి ఇచ్చి మాల్ కట్టాలని చూశారని గుర్తుచేశారు. కానీ, సిఎం జగన్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడస్థాపించారని, అంబేద్కర్ భావజాలాన్ని జగన్ ముందుకుతీసుకెళ్తున్నారని చెప్పారు. దళితులకు అధిక సీట్లను కేటాయించిన ఘనత సిఎం జగన్‌దే అని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్అన్నారు.

## నేడు మేనల్లుడి పెళ్లి నిశ్చితార్థానికి హైదరాబాద్‌కు సిఎం జగన్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు సాయంత్రం విజయవాడ నుంచి బయలుదేరి హైదారాబాద్ వెళ్తున్నారు.తన మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధానికి ఆయన హాజరవుతారు.ఈ కార్యక్రమానికి ఆయన చెల్లెలు పిసిసి అధ్యక్షురాలు షర్మిల వచ్చి స్వయంగా తాడేపల్లిలో ఉన్న సిఎం జగన్ ఇంటికి వచ్చి ఆహ్వానించి వెళ్లారు. ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద కుమారుని పెళ్లి కార్డు ఉంచిన అనంతరం ఆమె కుమారుని తొలిపెళ్లి కార్డును అన్నకే ఇచ్చారు. ఈ క్రమంలో సిఎం జగన్ గురువారం సాయంత్రం 6.15గంటలకు తాడేపల్లి నుంచి బయలు దేరి ప్రత్యేక విమానంలో హైదారాబాద్ చేరుకుంటారు. అక్కడి గోల్కోండ రిసార్ట్స్ మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితర్ధానికి హాజరవుతారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 517144
2nd Prize Rs.7000/- 45935
3rd Prize Rs.3500/-
16182 17267 29390 56798 63346
69360 69443 75305 87557 94798
4th Prize Rs.200/-
0436 0747 1509 3984 5822 7684 8282
8486 8530 9840
5th Prize Rs.100/-
0249 1160 1846 2755 2936 3523 4943
6285 8000 8124
6th Prize Rs.50/-
0083 1275 3323 5014 6540 7619 9326
0205 1316 3387 5023 6549 7787 9461
0303 1702 3811 5140 6599 8034 9594
0336 1778 3899 5154 6632 8073 9637
0350 1905 3999 5361 6740 8213 9658
0377 1955 4219 5824 6749 8264 9702
0457 1993 4280 5875 6751 8274 9771
0461 2078 4304 5885 6847 8322 9845
0499 2556 4398 5937 6876 8393 9921
0504 2586 4410 5986 7107 8406 9987
0782 2814 4460 6063 7114 8567
0800 2857 4482 6114 7177 8723
0808 3023 4532 6226 7204 8800
1099 3088 4610 6402 7266 9029
1192 3285 4852 6453 7579 9220

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 955871
2nd Prize Rs.7000/- 69974
3rd Prize Rs.3500/-
18367 32866 33939 35170 42803
55517 62150 63362 70868 85599
4th Prize Rs.200/-
0161 2471 5422 5648 5839 7357 7825
9276 9298 9854
5th Prize Rs.100/-
0412 1211 3643 4791 5762 6163 6193
6955 8187 8485
6th Prize Rs.50/-
0087 1162 2746 4851 6538 7610 9307
0159 1189 2860 5315 6562 7628 9418
0258 1382 3344 5382 6629 7671 9424
0288 1469 3413 5470 6655 7761 9540
0303 1656 3625 5616 6724 7941 9605
0368 1855 3729 5636 6924 7965 9624
0370 1909 3937 5649 7040 7974 9841
0371 1959 4304 5783 7181 8007 9918
0606 2002 4376 5820 7323 8044 9944
0646 2094 4459 5890 7350 8063 9955
0659 2228 4483 5939 7394 8074
0738 2231 4485 6372 7567 8269
0747 2313 4664 6373 7573 8400
0867 2345 4685 6387 7586 8669
0904 2535 4752 6436 7588 9146

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 493783
2nd Prize Rs.7000/- 22914
3rd Prize Rs.3500/-
12028 13552 14541 23596 31668
36856 38184 46687 65144 81951
4th Prize Rs.200/-
2256 5719 6959 7417 7616 7823 8519
8986 9557 9817
5th Prize Rs.100/-
0556 0768 1502 4776 6714 7144 7314
8131 9709 9715
6th Prize Rs.50/-
0046 1471 2819 4748 6231 7226 8774
0101 1493 2825 4813 6251 7322 9333
0259 1592 2868 4886 6339 7515 9392
0485 1655 2923 4905 6344 7518 9511
0498 1797 3239 4950 6389 7926 9580
0508 1825 3259 5108 6495 8022 9640
0653 1904 3609 5142 6515 8082 9673
0688 2025 3681 5271 6529 8127 9790
0723 2026 3770 5362 6534 8235 9955
0728 2130 3812 5418 6611 8304 9989
0741 2207 3847 5459 6705 8418
1083 2242 3934 5562 6737 8621
1271 2410 4146 5770 7039 8678
1310 2542 4213 6066 7177 8688
1372 2751 4592 6125 7190 8690

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 729908
2nd Prize Rs.7000/- 71937
3rd Prize Rs.3500/-
00192 02474 13335 17546 37676
50966 69644 87149 89668 93253
4th Prize Rs.200/-
0088 1031 1686 2000 4086 4863 6466
7617 8514 9063
5th Prize Rs.100/-
0290 1941 5548 6177 6723 6980 7370
7844 9759 9937
6th Prize Rs.50/-
0023 1350 2789 4437 6010 7189 8758
0063 1460 2792 4465 6011 7199 8922
0241 1477 2796 4702 6036 7322 9007
0342 1587 3011 4790 6133 7359 9175
0363 1651 3115 4846 6183 7612 9238
0371 1704 3381 4854 6261 7656 9285
0453 1779 3407 4925 6285 7713 9290
0608 1892 3535 5135 6288 7897 9414
1100 2066 3574 5256 6374 7980 9894
1105 2129 3798 5351 6468 8059 9901
1170 2248 3933 5479 6484 8110
1183 2384 3991 5757 6659 8192
1194 2446 4093 5903 6713 8423
1303 2633 4193 5950 6806 8728
1334 2747 4348 5966 6884 8738

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 213587
2nd Prize Rs.7000/- 36257
3rd Prize Rs.3500/-
22935 41482 46903 47991 55424
58058 61187 89167 93252 99388
4th Prize Rs.200/-
0575 1445 1531 2678 3577 4078 4659
7027 7331 7706
5th Prize Rs.100/-
1200 1948 2140 5303 6457 7026 7350
8488 8596 8999
6th Prize Rs.50/-
0010 1410 3249 4740 5996 7582 8812
0018 1428 3251 4749 6249 7869 9286
0116 1536 3481 4978 6551 8116 9392
0481 1545 3560 5096 6818 8131 9419
0505 1866 3692 5150 6821 8211 9511
0690 2380 3890 5170 6859 8231 9592
0692 2398 3975 5259 6994 8325 9638
0724 2457 4057 5281 6996 8356 9689
0728 2520 4100 5351 7061 8536 9696
0820 2620 4121 5356 7361 8639 9883
0861 2701 4133 5383 7405 8647
1164 2836 4299 5388 7450 8662
1195 2929 4429 5696 7543 8663
1212 2973 4688 5777 7558 8747
1292 3208 4727 5908 7576 8800

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 681852
2nd Prize Rs.7000/- 79134
3rd Prize Rs.3500/-
02055 04870 07197 10163 12985
42750 42948 49503 84393 94846
4th Prize Rs.200/-
0020 1843 3187 4423 4671 5705 6215
7699 8492 9010
5th Prize Rs.100/-
0326 3233 5641 6501 6578 6611 7415
7729 8170 8413
6th Prize Rs.50/-
0196 2007 2989 4347 5904 7612 9005
0238 2017 3048 4505 5975 7724 9220
0405 2060 3061 4615 6010 7812 9453
0443 2248 3078 4843 6227 7975 9462
0667 2257 3082 5027 6441 8211 9647
0747 2353 3084 5203 6493 8286 9724
0799 2428 3481 5205 6653 8333 9824
0918 2610 3571 5337 6669 8352 9851
1060 2646 3590 5493 6715 8562 9861
1256 2704 3610 5494 6837 8591 9882
1277 2758 3716 5595 7149 8645
1607 2783 3734 5656 7187 8647
1719 2892 3746 5689 7361 8723
1831 2958 3853 5753 7524 8850
1871 2984 3854 5802 7597 8917

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 875725
2nd Prize Rs.7000/- 29531
3rd Prize Rs.3500/-
02918 32728 35900 41135 48798
64743 78502 87884 99126 99941
4th Prize Rs.200/-
2137 4150 4324 5285 5440 6595 8014
8090 9091 9883
5th Prize Rs.100/-
0936 1895 2287 2681 2831 5633 5876
7158 7575 9301
6th Prize Rs.50/-
0004 0996 2575 4368 5710 7076 8765
0050 1126 2649 4377 5778 7116 8816
0106 1336 2763 4404 5972 7161 8880
0126 1402 3010 4446 5989 7316 9133
0247 1425 3058 4487 6147 7462 9298
0337 1540 3125 4639 6287 7637 9330
0338 1602 3364 4763 6303 7745 9428
0428 1697 3450 4934 6325 7979 9760
0459 1809 3692 4965 6424 8002 9765
0473 1865 3796 5096 6457 8011 9842
0612 2072 3995 5302 6458 8164
0765 2259 4139 5494 6558 8619
0776 2319 4219 5512 6644 8628
0975 2436 4350 5513 6942 8719
0977 2547 4361 5683 6960 8755

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 321439
2nd Prize Rs.7000/- 80053
3rd Prize Rs.3500/-
21351 23583 27001 30961 35125
41062 48179 60043 62924 88885
4th Prize Rs.200/-
1853 2114 2136 4590 5104 5748 8097
8247 9953 9979
5th Prize Rs.100/-
2030 2755 3405 3462 3557 3590 5805
5893 6126 8543
6th Prize Rs.50/-
0233 1818 3057 4705 6364 7909 8913
0380 1955 3074 4747 6453 7918 8937
0460 2004 3090 4770 6460 7964 9006
0490 2154 3149 4815 6477 7977 9057
0620 2175 3413 4973 6914 8040 9089
0693 2269 3576 5076 6925 8093 9327
0703 2356 3708 5239 6976 8338 9338
0834 2379 3917 5295 6998 8372 9466
0963 2489 3994 5297 7272 8375 9856
1009 2559 4028 5387 7364 8415 9937
1069 2595 4194 5415 7432 8441
1174 2638 4234 5683 7442 8492
1310 2957 4428 5725 7518 8550
1482 2968 4485 5798 7651 8588
1780 2970 4540 5898 7803 8800

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 125336
2nd Prize Rs.7000/- 64318
3rd Prize Rs.3500/-
00931 01445 09069 15394 34638
35895 37822 44736 54139 88390
4th Prize Rs.200/-
3166 3765 3919 4352 5839 5855 6149
6584 8819 9940
5th Prize Rs.100/-
0315 0973 1384 1415 2669 3471 3524
5681 5764 8363
6th Prize Rs.50/-
0152 1894 3318 4658 6420 7366 9451
0318 1915 3613 4898 6446 7638 9543
0518 1965 3634 4989 6541 7667 9547
0631 1984 3636 5013 6578 7758 9616
0679 2001 3646 5093 6581 7851 9685
0690 2301 3759 5114 6646 8580 9699
0742 2351 4251 5175 6851 8602 9742
0801 2462 4323 5268 6856 8662 9792
1044 2563 4421 5293 6905 8696 9918
1204 2618 4459 5733 6920 8786 9954
1401 2635 4502 5816 6968 8829
1561 2774 4532 5911 7001 8932
1819 2847 4593 6080 7044 9137
1884 2976 4606 6092 7155 9277
1887 3087 4630 6236 7204 9331

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 145736
2nd Prize Rs.7000/- 62441
3rd Prize Rs.3500/-
01064 08517 14104 32410 45699
65789 67954 82360 97096 98106
4th Prize Rs.200/-
0787 1315 3585 4428 6524 8072 8188
8405 8751 9172
5th Prize Rs.100/-
0808 3550 3999 5425 5602 5610 5724
6790 8939 9762
6th Prize Rs.50/-
0026 1367 2627 4006 5620 7106 9195
0067 1368 2685 4009 5711 7302 9263
0182 1372 2765 4033 5898 7427 9323
0255 1591 2862 4317 5952 7559 9348
0412 1593 2909 4407 6029 7643 9367
0494 1720 2984 4429 6193 7694 9576
0611 1887 3043 4678 6204 7708 9777
0676 1901 3145 4772 6274 7809 9882
0682 1985 3461 5034 6323 8282 9919
0806 1988 3536 5086 6376 8397 9926
0807 2056 3571 5103 6401 8533
0872 2176 3607 5248 6633 8650
0891 2249 3688 5368 6731 8798
0906 2361 3703 5459 6832 8982
1357 2590 3985 5546 6983 9063

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 347822
2nd Prize Rs.7000/- 58831
3rd Prize Rs.3500/-
14686 25334 36238 36638 47269
58567 69473 71475 82748 93199
4th Prize Rs.200/-
0045 0309 0603 0856 1118 1446 1733
5175 5950 8667
5th Prize Rs.100/-
0135 0666 1946 2080 6178 6461 6547
9240 9674 9909
6th Prize Rs.50/-
0005 1704 3639 5522 6687 8202 8950
0062 2139 3703 5595 6714 8277 9082
0191 2174 3745 5605 6767 8287 9121
0252 2179 3861 5688 7174 8318 9183
0522 2310 3940 5714 7224 8380 9602
0700 2490 4063 5745 7259 8412 9616
0865 2678 4069 5801 7382 8485 9690
0976 2874 4291 5825 7398 8606 9814
0993 2876 4336 5868 7759 8638 9936
1336 2967 4484 5970 7848 8689 9979
1353 3149 4557 5975 7942 8830
1365 3163 4986 6250 8069 8837
1426 3481 5124 6482 8130 8848
1496 3495 5256 6656 8193 8925
1615 3620 5267 6676 8195 8947

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 81185
3rd Prize Rs.3500/-
13752 24726 35320 46680 57359
68367 79543 81462 92110 92385
4th Prize Rs.200/-
0688 3344 4727 5177 6541 6717 7146
7775 8151 9308
5th Prize Rs.100/-
0886 1463 3232 4170 5057 6714 6978
9184 9515 9722
6th Prize Rs.50/-
0117 2595 4121 5361 6167 7571 9186
0314 2663 4186 5372 6240 7651 9189
0637 2967 4223 5459 6243 7732 9262
0668 2983 4245 5473 6382 7821 9357
0854 3026 4288 5501 6452 7829 9399
0903 3035 4500 5505 6570 8138 9455
0936 3158 4509 5525 6713 8142 9496
0962 3187 4510 5669 6844 8159 9684
1028 3242 4992 5703 6874 8269 9699
1142 3601 5010 5908 6936 8373 9789
1451 3745 5025 5948 7054 8523
1470 3803 5093 6023 7369 8595
1581 3874 5173 6083 7474 8733
2408 3990 5196 6099 7477 8796
2427 4052 5199 6141 7541 8846

# మార్పులపై కసరత్తు ముమ్మరం

>>మార్పులు, చేర్పులు విషయంలో సిఎం జగన్ చాలా స్పష్టతతో ఉన్నారు.
నేడో,రేపో నియోజక వర్గాల సమన్వయకర్తల నాలుగవ జాబితాను విడుదల చేసేందుకు సిఎం జగన్ సిద్ధమవు తుంద న్నారు.సంక్రాంతి పండుగ కారణంగా గత నాలుగు రోజుల పాటు అభ్యర్థుల మార్పులు, చేర్పుల కసరత్తు నిలిచిపోయింది. తాజాగా బుధ వారం నుంచి మళ్లీ ఆయా నియోజకవర్గాల స్థితి గతులపై సిఎం జగన్ చర్చలు ప్రారంభించారు.పార్టీ అందరికి ప్రయోజనం కల్పించింది, మన పార్టీ ప్రజల మధ్య పుట్టింది.
వారి ఆలోచనలకు, అవస రాలకు గౌరవం ఇస్తూ మనం వారికి సంక్షేమం అందించా మన్నారు. వీటిని గురించి మరింత అవ గాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులను గడప, గడపకు తదితర కార్యక్రమాలనడుమ ప్రజల్లో వెళ్లామన్నాం, ఇవి ముఖ్యమని స్పష్టం చేసాం.ఈ కార్యక్రమాలను నిర్వహించని వారికి వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని తెల్చి చెప్పామన్నారు.
మనం ప్రజలతో ఉండాలను కుంటున్నాం, అలా ఉండలే నప్పుడు టిక్కెట్టు ఎందుకు అని ఈ సందర్భంగా ఆయన పలువురు నాయకులను ప్రశ్నించినట్లు సమాచారం.
నేను నాకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నాన నుకోవద్దు, అందరిని అభిప్రాయాలు, ముఖ్యంగా ప్రజల నుంచివచ్చిన నివేది కలను అధ్యయనం చేస్తున్నా నన్నారు.
పార్టీ లక్ష్యాలకు,ఆశయాలకు అనుగుణంగా నడుచుకోలేని వారు, ప్రలోభాలకు గురయ్యే వారే బయటకు పోతామంటున్నారు. పోనివ్వండి, మనం మంచి చెద్దామనుకున్న వారు నమ్మకం లేక బయటకు పోయారు.వారి స్థితిని గుర్తు తెచ్చుకోవాలి. సీటు లతో పాటు మంత్రివర్గంలో బెర్తులు నిర్ణయించమని అడుగుతున్నారు.వాళ్లకి వాళ్లమీద నమ్మకం,మనం ప్రజలను నమ్ముకున్నాం, ప్రజలను నేను నమ్ము తున్నాను.
నేను మంచిచేసానను కుంటేనే ఓటు వేయమంటున్నారు. ఎన్నికలకు క్యాడర్ సన్నద్ధం చేయడానికి ప్రాంతాల వారి పర్యటనకు సిఎం జగన్ సిద్ధమవుతున్నారు.175కు 175కు సీట్లును వైనాట్ 175 అనే నినాదంతో సొంత చేసుకోవాలనే నిర్ణయంతో ఆయన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. అలకలు, బెదిరింపులకు ఆయన స్పందించడం లేదు.
ఈ నేపథ్యంలో సిఎం జగన్ స్వయంగా రాష్ట్ర పర్యటనకు దిగుతున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో క్యాదరును సమాయత్తం చేసేం దుకు ఆయన పర్యటన లక్ష్యంగా నిర్దేశించు కున్నారు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సిఎం జగన్ పర్యటన ప్రారంభమవుతుంది.
ఈ నెల 25వ తేది నుంచి రీజినల్ క్యాడర్ సమావేశాలు మొదలవు తాయి. తొలి సమావేశానికి విశాఖ భీమిలి వేదిక కానుంది.
పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఈ బేటీ జరుగుతుంది.
వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడరుకు ఈ బేటీలో సిఎం జగన్ దిశానిర్దేశం చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో, నాలుగు నుంచి ఆరు జిల్లాలకు కలిపి ఒకే కేడర్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆంధ్ర, రాయలసీమ వర్సిటీల విసిల నియామకం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం,రాయలసీమ యూనివర్శిటీలకు వైఎస్ చాన్సలర్లును రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమించారు. ప్రస్తుతం వీసీగా ఉన్న పీవీజీడీ ప్రసాదరెడ్డిని ఉపసంచాలకునిగా కొనసాగింపచేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపసంచాలకునిగా డాక్టర్ సుదీర్ ప్రేమ్‌కుమార్‌ను నియమించారు. ఈయన జెఎన్‌టీయూ హైదారాబాద్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్నారు.ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం 1991 కింద గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాయలసీమ విశ్వవిద్యాలయ విసిగా నియమమించారు.ఈ ఇద్దరు విసిలు నియామకపు తేదీ నుంచి మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ పేరట జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.


19న విజయవాడలో ప్రారంభించబోతున్న అంబేద్కర్ విగ్రహం

# దేశానికే తలమానికం అంబేద్కర్ మహావిగ్రహం

## రేపు ఆవిష్కరణ సందర్భంగా సిఎం జగన్ సందేశం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో దేశానికే తలమానికం కానున్నదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఇక్కడ నిర్మాణం చేసిన అంబేద్కర్ మహాశయుని అత్యంత ఎత్తయిన విగ్రహం ఓ చారిత్రక చిహ్నం అన్నారు.వర్గరహిత సామాజిక వ్యవస్థను ఆకాంక్షించిన బాబాసాహెబ్ స్మృతివనం,సుసంపన్నమైన భారతీయ సంస్కృతికి అద్దంపట్టే అనేక చారిత్రాత్మక నమునాలు,అత్యంత విలువైన వైజ్ఞానికి జ్ఞానసంపదను అందించే పుస్తకాలయాలు, సమావేశ ప్రాంగణాలతో ఉంటుందన్నారు. విజయవాడలో ఈ నెల 19 అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభమవుతున్నాయి.ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాలు, సిఎంఒ కార్యాలయం నుంచి విడుదల చేసిన సమాచార పత్రాల్లో ఆయన ప్రజలకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ విజయవాడలో మనం ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ మహా శిల్పం మన రాష్ట్రానికే కాదు, దేశనికే తలమానికం ఇది,స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఇది సామాజిక న్యాయ మహాశిల్పం. ఈ నెల 19న చారిత్రక, స్వరాజ్యమైదానంలో ఆవిష్కరించబోతున్న ఈ విగ్రహం, దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం. ఇది 81 అడుగుల వేదిక మీద, ఏర్పాటు చేసిన 125 అడుగుల మహాశిల్పం అంటే 206 అడుగుల ఎత్తైన విగ్రహం. ఆ మహానుభావుడి ఆకాశమంతటి వ్యక్తిత్వం, ఈ దేశ సామాజిక ఆర్థిక రాజకీయ, మహిళా చారిత్రల్ని మార్చేలా, దాదాపు 100 ఏళ్ల క్రితమే ఆయన వ్యక్తం చేసిన భావాలు కలకాలం మన దేశాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి. బాధ్యతతో, ఆయన భావాల మీద అచంచల విశ్వాసంతో వాటిని మన నవరత్నాల్లో అనుసరిస్తున్న ప్రభుత్వంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా, 19వ తేదీన అందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని కోరుతున్నాను. ఆయన అణగారిన వర్గాలకు చదువులు, దగ్గరగా తీసుకు వెళ్లిన మహనీయుడు. ఆయన అంటరానితనం మీద, ఆధిపత్య భావజాలం మీద తిరుగుబాటు చేసిన మహానుభావుడు. ఆయన, సమ సమాజ భావాలకు నిలువెత్తు రూపం. ఆయన రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ హక్కుల ద్వారా నిరంతరం మనల్ని కాపాడే ఓ మహాశక్తి. ప్రతి వాడలో ఉన్న ఆయన విగ్రహం అణగారిన వర్గాలకు నిరంతరం ధైర్యాన్ని అందని ప్రసాదించే ఓ మహా స్ఫూర్తి. దళితులతోపాటు కులాలు, మతాలకు అతీతంగా, పేదలందరి జీవితాల్లో ఈ 77 సంవత్సరాల్లో వచ్చిన అనేక మార్పులకు మూలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావాలు. కాబట్టే ఆయన్ను ఇంతగా గౌరవించుకుంటున్నాం. ఇప్పుడు మన విజయవాడలో ఆవిష్కరిస్తున్న ఈ మహా శిల్పం మన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోవటం మాత్రమే కాకుండా, చరిత్రను తిరగరాసేలా, మరెందరికో వందల సంవత్సరాల పాటు స్ఫూర్తి ఇస్తుంది. ఇది మన సమాజ గతిని, సమతా భావాల వైపు మరల్చటానికి సంఘ సంస్కరణకు పెత్తందరీ భావాల మీద తిరుగుబాటుకు, రాజ్యాధికారంలో పేదల స్థానాన్ని సుస్థిరం చేసేందుకు, నిరంతరం స్ఫూర్తి ఇస్తుందని విశ్వసిస్తున్నాను. జైహింద్ అంటూ సిఎం తన సందేశంలో వ్యాఖ్యానించారు.

# సైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపకుండానే వాయిదా వేసిన సుప్రీం

**విజయవాడ, జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టులో చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో బుధవారం విచారణ జరుకుండానే వాయిదా పడింది. ఈ కేసు తదుపరి విచారణ తేదిని తరువాత ప్రకటిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది.ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్ ఏపీ హైకోర్టు కొట్టివేసింది.దాంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఫైబర్‌నెట్ కేసులోని అంశాలు 17-ఏ సెక్షన్‌తో ముడిపడి ఉన్నందున ధర్మాసనం గతంలో ఈ కేసును వాయిదా వేసింది. అప్పటి వరకు చంద్రబాబుపై తదుపరి చర్యలు తీసుకోవద్దంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ అనుమతిలేకుండా తనను అరెస్ట్ చేయడం సరికాదని,తన కేసులో 17-ఏ సెక్షన్‌ను పరిగణనలోకి తీసుకుని కేసును క్వాష్ చేయాలని సుప్రీం కోర్టును అభ్యర్థించారు.స్కిల్ స్కామ్ కేసులోను ఆయన ఈ అభ్యర్ధన చేసారు.ఈ రెండు రోజులను జతకలిపి సుప్రీం ద్విసభ్య ధర్మాసనం మంగళవారం తీర్పువెల్లడించింది.ఈ తీర్పులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన న్యాయమూర్తులు సీజె నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి కేసు బదిలీ చేసారు.ఈ క్రమంలో తీర్పును అనుసరించి సుప్రీం కోర్టు ధర్మాసనం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై స్పందిస్తుందని న్యాయనిపుణులు అభిప్రాయపడ్డారు. ఈరోజు ఫైబర్‌నెట్ కేసులో న్యాయమూర్తు జస్టిస్ అనిరుద్ధబోస్,జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం విచారణ చేపట్టాల్సి ఉంది.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం వద్ద ఈ కేసును ప్రస్తావించారు. అయితే నేడు ఈ కేసు విచారణకు బెంచ్ కూర్చోవడం లేదని తెలిపారు. విచారణ మరోతేదీననిర్వహిస్తామని స్పష్టం చేసారు.

## నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలకు ఇసి ఆదేశం

**కడప బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలు చేపట్టాలని ఇసి ఆదేశించింది. అప్పటి తిరుపతి ఆర్ఓ, ఇప్పటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాపై విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

### వారం - వర్జ్యం

తేది : 18-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా.8.45, అశ్వని రా.2.57
వ.రా.11.03-12.37
దు.ఉ.10.33-11.18, 2) మ.3.02-3.47
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకుంటారు. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు

**కర్కాటకం:** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వాహన యోగం.

**కన్య:** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. శుభవార్తల వింటారు.

**తుల:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతాన విద్యావకాశాలు పొందుతారు.

**మీనం:** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బడులకు మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడిగింపు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులకు ప్రభుత్వం ఉత్సాహాన్నిచ్చే కబురు చెప్పింది.అప్పుడే సెలవులయి పోతున్నాయా ! అనుకుంటున్న పిల్లలకు సంక్రాంతి సెలవులను మూడు రోజులు పొడించి,హుషారు కలిగించింది. ఏపీలో సంక్రాంతి సెలవులు నిజానికి ఈ నెల 18న అంటే గురువారంతో ముగుస్తాయి. ప్రభుత్వం ఈ సెలవులను మూడు రోజులు పొడిగించింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. పాఠశాలలు జనవరి 22న అంటే వచ్చే సోమవారం తిరిగి తెరుచుకుంటాయి. నిజానికి ఈ ఏడాది సంక్రాంతి సెలవులు తక్కువగా ఇచ్చారనే విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.
ఈ మూడు రోజులు పాఠశాలలు నిర్వహించే విద్యా సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని విద్యాశాఖ హెచ్చరించింది.10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వాహణకు అనుమతి లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది.కళాశాలలకు ఈ సెలవులు వర్తిస్తాయి.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సిఎం జగన్ పిలుపు అందుకున్నారు. ఆయనతో సిఎం జగన్ సుదీర్ఘ సమయం చర్చించారు.పలు విషయాలు తెలుసుకున్నారు.బాలినేని చెప్పిన పలు అంశాలపై ఆయన సానుకూలరీతిలో స్పందించారు. ఒక దశలో సిఎం జగన్ దగ్గర కొన్ని అంశాలపై అసహనం వ్యక్తం చేస్తే,పార్టీ వ్యవహారం,తిరిగి ప్రభుత్వం అధికారంలోకి రావడం అనే విషయంలో మీకు బాధ్యత లేదా? అని ప్రశ్నించినట్లు సమాచారం. మీలో మీరు ఎందుకు బేదాభిప్రాయాలు పెట్టుకుంటారో నాకు తెలియదు. మీరు చెప్పింది జరగాలంటారు. మీరు నన్ను గౌరవిస్తున్నారా? పంతాలు, పట్టింపులతో నన్ను ఇబ్బంది పెడుతున్నారా? అని సిఎం జగన్ బాలినేని శ్రీనివాస్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం. నా అభిప్రాయం చెప్పాను. కొన్ని విషయాల్లో అసంతృప్తికి వచ్చాను. మీకుగాని పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని బాలినేని సిఎం జగన్‌తో వ్యాఖ్యానించారంటున్నారు. ఆ తరువాత పరిణామాల్లో వ్యవహారం ఒక కొలిక్కి వచ్చినట్లు కీలకసమాచారం. గిద్దలూరు,దర్శి, కొండేపి అసెంబ్లీ ఇన్‌చార్జీల నియామకంలో తన మాట వినలేదనే అంశాన్ని ఆయన నేరుగా సిఎం జగన్‌కు తెలిపారు.కొండెపిలో దాసు లేదా కొత్తగా పార్టీలో సీటు ఆశిస్తున్న స్థానికుడైన హైదారాబాద్‌కు వాణిజ్యవేత్త అల్లు రామనర్శయ్య(రాము),ఇతర జౌత్సాహికులకు టిక్కెట్లు ఇవ్వాలనే ఆలోచనను గతంలో పార్టీ ముందు ఉంచామని బాలినేని సిఎం జగన్ తెలిపారంటున్నారు.అస్సలు కొండేపి విషయంలో ఏమీ జరిగిందనే అంశాన్ని,అనంతర పరిస్థితులను మీ దృష్టికి తెచ్చారా? లేదా అని ఆయన సిఎం జగన్‌ను అడిగినట్లు బాలినేని సన్నిహితులు చెబుతున్నారు. మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఎంపీ సీటు కేటాయింపు,తన నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పంపిణీ ఇళ్ల స్థలాలు కేటాయించాలనే తాను అడుగుతున్నట్లు బాలినేని సిఎం జగన్‌కు వివరించారు.ఈ సందర్భంలో జగన్ ఇచ్చిన వివరణలో భవిష్యత్తులో ఆయన విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు వివరించారంటున్నారు.దీంతో బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మొత్తపడినట్లు సమాచారం. బాలినేనితో మాట్లాడిన తరువాత సిఎం జగన్ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో అనే సందిగ్ధత ప్రకాశం జిల్లా క్యాడర్‌లో ఉంది.

# కుటుంబ వ్యవస్థపై ఆధారపడిన దేశం 'భారత్'

## సంక్రాంతి సంబరాలకు కోనసీమ ప్రసిద్ధి

## జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జెడి.లక్ష్మీనారాయణ



ప్రభలతీర్థంలో ఏకాదశరుద్రులను దర్శించుకుంటున్న జెడీ.లక్ష్మీనారాయణ

**అంబాజీపేట, జనవరి17, ప్రభాతవార్త** కుటుంబ సంబంధాలు, బాంధవ్యాలు చాలా ముఖ్యమని, భారతదేశం కుటుంబ వ్యవస్థపై ఆధారపడి ఉందని, కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే దేశం బలోపేతం అవుతుందని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జేడీ.లక్ష్మీనారాయణ అన్నారు. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని సంక్రాంతి మరునాడు కనుమ రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో జరిగే ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామానికి చెందిన కోనసీమ ఆహారనిధి అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ ఆహ్వానం మేరకు ముందుగా ఇరుసుమండకు చేరుకున్నారు. తెలుగువారి సంప్రదాయ దుస్తులు ధరించిన ఆయన అక్కడనుండి బయలుదేరి జగ్గన్నతోటలో కొలువైన ఏకాదశరుద్రులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి రైతుల పండుగని, వ్యవసాయంలో రైతులకు సహకారమందించిన పశువులకు కృతజ్ఞతలు తెలిపే పండుగన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంలో ప్రభుత్వ వ్యవస్థల లోపం కొట్టొచ్చినట్లు కనబడుతోందన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ వ్యవస్థలను క్రమబద్ధీకరించడంతో పాటు, ఏకాదశరుద్రులను భక్తులు నేరుగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ టూరిజం డవలప్‌మెంట్‌ను కూడా ఉపయోగించుకోవాలన్నారు. జనరద్దీని క్రమబద్ధీకరించేందుకు తగినంత మంది పోలీసులను వినియోగించుకోవాలని, ఆ లోపంకూడా కనిపిస్తోందని, జామ్ అయిన ట్రాఫిక్‌ను మేమే క్లియర్ చేసుకున్నామని లక్ష్మీనారాయణ తెలిపారు. ఏకాదశరుద్రుల ప్రభ రిపబ్లిక్ డే వేడుకల్లో ఏపీ శకటంగా ప్రదర్శన కావడంతో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందన్నారు. దీంతో రాబోయే రోజుల్లో మరింత మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై తప్పుడు ఆరోపణలు

## ఇక ఉద్యమం ఉధృతం చేస్తాం

### గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామారావు



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న లోతా రామారావు

**రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త** అంగన్వాడీలు తమ న్యాయమైన 11 సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన దీక్షలపై ప్రభుత్వం ఆరోపణ జరిపిన చర్చల్లో 10 సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించిన ప్రకటనలో వాస్తవం లేదని, ఐదు సమస్యల పరిష్కారానికి మాత్రమే సానుకూలంగా స్పందించిన తీరుపై గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రకటనలు సరికాదని, సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రామారావు ఆరోపించారు. బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల యూనియన్ సెక్టార్ కార్యదర్శులు చిన్ని కుమారి, కలిశెట్టి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్ వాడీలు చేపట్టిన దీక్షలు 37 రోజుకు చేరాయి. గిరిజన సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కుంజం జగన్నాధం, కొండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణలు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామారావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, నర్సివేణి, రమణి, మంగ, చిన్నమ్ములు, సుందరమ్మ, రత్నం, నాగమణి, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు ఈ డోలీ మోత! నాడు బిడ్డ - నేడు తల్లి మృతి

# గ్రామాల్లో పక్కా రోడ్లు లేక గిరిజనుల పాట్లు

**శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త :** ఇంకెన్నాళ్ళు ఈ డోలీ మోత స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడుస్తున్నా ఇదే పరిస్థితి. దేవుడు కరుణిస్తే జీవిస్తాడు. లేకపోతే మరణిస్తాడు. గిరిజనుల జీవం ఇంతేనా.. మరణాలు తప్పవా... మండలంలోని దారపర్తి గిరిజన పంచాయతీలో దారపర్తి, గూనపాడు, దుంగాడ, పోర్లు, రాయపాలెం, చిలకపాడు గ్రామాలు అలాగే మూలబొడ్డవర పంచాయతీలో చిట్టంపాడు గ్రామాలు పక్కా కొండ ప్రాంతాల్లో ఉన్నాయి. అయితే ఆయా గ్రామాలకు వెళ్ళాలంటే రోడ్డు సదుపాయం లేదు పెద్ద పెద్ద రాళ్లపై నడుస్తూ గిరిజనులు నరకయాతన పడుతూ ఎస్.కోట తదితర మైదాన ప్రాంతాలకు వెళ్ళాల్సిందే. ఆయా గ్రామాలు నంఉచి ఎస్.కోట ప్రాంతానికి చేరుకోవాలంటే సుమారు 15 కిలోమీటర్ల దూరం నడక ప్రయాణం చేయాల్సిందే మరి. ఇక ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు అత్యవసరమైన వైద్య సేవలు అందించాలన్నా డోలీ మోత సహాయంతో ఎస్.కోట చేరుకోవాలి. ఇక రోడ్డు విషయానికొస్తే ఎన్నికలు సమయంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి చేస్తామని నాయకులు లేనిపోని హామీలు గుప్పించి ఓట్లు దండుకుంటారు. గెలిచిన తరువాత హామీలు గాలిలో కలిసి పోతాయి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇదే పరిసి_ఇ దారపర్తి, మూలబొడ్డవర గిరిజన పంచాయతీలలోని గ్రామాల్లో పక్కా రోడ్డు లేకపోవడం వల్ల గిరిజనులకు అత్యవసర సేవలు అందకపోవడంతో గతంలో ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసి పోయిన సంఘటనలు కూడా జరిగాయి. అనారోగ్యంతో బారిన పడిన గిరిజనులను కొండ ప్రాంతం నుంచి డోలీ మోతతో కాలినడకన తీసుకొస్తున్న సమయంలో సరైన వైద్యం అందకపోవడంతో మార్గ మధ్యంలోనే మృతి చెందిన సంఘటన ఉన్నాయి. అదేవిధంగా మూలబొడ్డర గిరిజన పంచాయతీలోని చిట్టంపాడు గ్రామంలో గ వారం రోజుల పరిధిలో తల్లి బిడ్డ మృతి చెందాడు.

గ్రామానికి చెందిన గంగమ్మకు ఏడు నెలల బాలుడు ఉన్నాడు. అయితే తల్లి బిడ్డ ఇద్దరు ఆనారోగ్యానికి గురవ్వడంతో ఈ నెల ఏడో తేదీన డోలీ మోతతో ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అయితే సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో బాలుడు ఆసుపత్రిలోనే మృతి చెందాడు. అదేవిధంగా బాలుడు తల్లి గంగమ్మ కూడా చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మంగళవారం మృతి చెందింది.



మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

## అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రానికే గర్వకారణం

### మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈ నెల 19వ తేదిన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయస్మార్ నుంచి బౌద్ధబిక్షవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలిగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన భావజాలాన్ని భుజాన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అని మంత్రి కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అనిమంత్రి కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తూ చరిత్ర పుటల్లో సీఎం జగన్ తన పేరు లిఃంచుకున్నారు. సీఎం జగన్ భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. గత పాలనలో అవమానాలు, ఆవహేళనలు, దాడులు, చూసామన్నారు. పీఎం జగన్ వలన రాజ్యాధికారం పొందగలిగామన్నారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం జగన్ చెప్పారు. చెప్పినట్లుగానే రూ.425 కోట్లుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసారన్నారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు. బడుగు, బలహీన, అణగారిన, దళిత వర్గాలకు సీఎం జగన్ పెద్దపీట వేసారన్నారు. చిట్టచివరికి వారికి సైతం సంక్షేమం అందాలనే లక్ష్యంతో ఆయన సనిచేసారన్నారు. అవినీతి లేని పాలన,.పారదర్శకత, జవాబు దారీతనం మా ప్రభుత్వం ఎంచుకున్న ప్రధాన లక్ష్యాలు, నేను ఉన్నాను.

# కుప్పం వైపు కృష్ణా జలాలు - హంద్రీ - నీవా కాలువల ద్వారా తరలింపు

## ఫిబ్రవరి నెలాఖరులోగా సిఎం జగన్‌చే ప్రారంభం !

**కుప్పం, జనవరి 17 ప్రభాతవార్త** కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలనే లక్ష్యంతో ప్రారంభించిన హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు వడివడిగా కుప్పం వైపు పరుగులు తీస్తున్నాయి. బుధవారం కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం వర్దికుప్పం గ్రామ సమీపంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల్లోకి కృష్ణాజలాలు చేరాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప, ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్, చిత్తూరు జడ్పీచైర్మన్ శ్రీనివాసులు తదితరులు కృష్ణమ్మకు జలహారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2011సెప్టెంబర్‌లో కుప్పంలో ప్రకటించిన విధంగానే కుప్పంకు హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు రైతులకు, ప్రజలకు అందుబాటులో తెస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రామకుప్పం మండలంలో ప్రవేశించిన కృష్ణా జలాలు శాంతిపురం, గుడుపల్లె మీదుగా కుప్పం మున్సిపల్ పరిధిలోని చివరి పాయింట్ పరమసముద్రంకు చేరుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరో నెలలోపే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పంకు విచ్చేసి కృష్ణాజలాలను రైతులు, ప్రజలకు అంకితం చేయనున్నారని సమాచారం. ఇందుకోసం అధికార వైఎస్సార్సీ నేతలు తగు ఏర్పాట్లకు సిద్ధమయ్యారు. కాగా ఇప్పటికే సింహభాగం పనులు పూర్తి అయ్యాయని మిగతా ప్యాచ్ వర్కులు కూడా పలుచోట్ల చేపట్టాల్సి ఉందని ఈ పనులను సైతం త్వరగా పూర్తి చేస్తామని మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ ఇఇ రమేష్ ప్రభాతవార్తకు తెలిపారు. మూడు చోట్ల లిఫ్టులు సైతం ఏరా ్పటుచేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా కృష్ణానదిలో బ్యాక్ వాటర్ నిల్వలు తగ్గిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోను చివరి పాయింట్ కుప్పం వరకు కృష్ణా జలాలు తరలించేందుకు హెచ్ఎస్ఎస్ఎస్ అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారు. కాగా హంద్రీ-నీవా జలాలు కుప్పంకు పూర్తిస్థాయిలో చేరితే ఈ ప్రాంత రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దివంగత సిఎం ఎన్టీఆర్ హయాంలోనే కుప్పంకు హంద్రీ- నీవా జలాలు తేవాలని నిర్ణయించి కాలువల కోసం స్థలాలను సైతం ప్రతిపాదించారు. అనంతరం కొన్నాళ్లు ఎటువంటి పురోగతి కన్పించలేదు. 2004లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక మరలా హంద్రీ-నీవా కాలువ తెరపై వచ్చింది. సుమారు 463కోట్ల ప్రాథమిక అంచనాతో పెద్దపంజాణి మండలం అప్పినపల్లి నుంచి 143కి.మీ.ల దూరం మేర కుప్పం వరకు హంద్రీ-నీవా కాలువల నిర్మాణ పనులను అప్పటిసిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. కాగా ఈ కాలువ పనుల్లో భాగంగా కాలువల నిర్మాణంతో పాటు సొరంగం నిర్మాణ పనులు సైతం శాంతిపురం - గుడుపల్లె మండలాల మధ్య చేపట్టారు. కాగా కాలువల నిర్మాణ వ్యయ పరిమితి పెరగడంతో 2019జనవరిలో అదనంగా మరో వంద కోట్ల నిధులు సైతం ప్రభుత్వం అప్పట్లో విడుదల చేసింది. ఈ కాలువల నిర్మాణాలకు సంబంధించి పలుచోట్ల రైతులు కూడా కోర్టును ఆశ్రయించడంతో పనులు కొంత మందగించాయి. అయితే అదే ఏడాది ఎన్నికల నాటికి దాదాపు సింహభాగం పనులు పూర్తయ్యాయి. తదనంతరం వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడింది. కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చే తాము ఓట్లు అడుగుతామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో 2011లో కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హంద్రీ-నీవా కాలువలు పూర్తి చేసి నీళ్లందిస్తామని ప్రకటించారు. అనంతరం కోర్టును ఆశ్రయించిన రైతులను ఒప్పించి పరిహారం అందించారు. పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న కాలువల పనులను అదనపు నిధులతో మొదలు పెట్టారు. అన్నీ కుదిరితే ఫిబ్రవరి నెలాఖరులోగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం ప్రజలకు కృష్ణమ్మ జలాలను అంకితం చేయనున్నారు.





# 6లక్షల లడ్డూల తయారీ దిశగా టిటిడి అడుగులు!

## ప్రసాదం తయారీకి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనం కోసం దేశవిదేశాల నుండి ప్రతినిత్యం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవు తుండటంతో, అందుకు తగ్గట్లు అవసరమైన లడ్డూప్రసాదాల తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు లడ్డూతయారీలో కీలకమైన బూంది తయారు పోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ దాదాపు 4 లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే ఆ మేరకు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్ష మంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80 వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామి వారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తుంటారు. లడ్డూప్రసాదాల కోసం భక్తులు లడ్డూవితరణ శాల వద్ద క్యూలలో నిలబడి తంటాలు పడుతున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ప్రస్తుతం టిటిడి అమలు చేస్తున్న విధా నంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తు నికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజు కు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతు న్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నా యంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగు తున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధా న్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుండటం విశేషం. ప్రతినెలా కూడా 20లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటుండగా లడ్డూల అమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

**- డిమాండ్ మేరకే 6లక్షలు లడ్డూలు తయారీ!:**
గోవిందుని దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూంది తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీ పోటులో సామర్థ్యం పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నారు. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.

దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

# జైలులో శ్రీను, విజయవాడలో అతని కుటుంబం నిరాహారదీక్ష

## ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్న కొడుకు: కోడికత్తికేసులో తల్లి సావిత్రి

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై కోడికత్తితో హత్యాయత్నం జరిగింది. ఈ కేసులో నిందితునిగా ఉన్న శ్రీనివాసరావు అలియాస్ కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. శ్రీను అయిదేళ్ళగా జైలులో మగ్గుతున్నాడన్నారు. అతడికి ఏమవుతుందోనని భయంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. తన కొడుకు ఈ నెల 18 నుంచి విశాఖ జైలులోనే నిరసన దీక్ష చేపడుతున్నాడన్నారు, తాము అతనికి మద్దతుగా విజయవాడలో దీక్ష చేస్తామన్నారు. కోడి కత్తి శ్రీను నేరం జరిగినప్పడే పోలీసులకు పట్టుపడ్డాడు. అయిదేళ్ళగా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో రాజకీయం లేదని, దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ ప్రకటించింది. ఈ కేసులో సీఎం జగన్ ఘటనపై లోతైన విచారణ



కోడి కత్తి శ్రీను తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు

జరపాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇక అయిదేళ్ళ కోడి కత్తి శ్రీను బెయిల్ కోసం అనేక పర్యాయాలు ఎన్ఐఏ కోర్టులో అభ్యర్ధనలు దాఖలు చేసారు. దాంతో కోడికత్తి శ్రీను బెయిల్ రాలేద.ఈ క్రమంలో కోడికత్తి శ్రీను బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం అది విచారణ పరిధిలో ఉంది. ఈ నేపథ్యంలో అయిదేళ్ళ పాటు తన కొడుకుపై నేర విచారణ జరుగకుండా జైలు ఉంచడం ఎక్కడి న్యాయంకోడికత్తి శ్రీను తల్లి సావిత్రి అన్నారు. దర్యాప్తు సంస్థ శ్రీను దాడి వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని చెబుతున్నా, ఎందుకు బెయిల్ ఇవ్వరని వాపోయారు. ఈ విషయంలో సీఎం జగన్‌ను ప్రాదేయపడ్డామన్నారు.

నిందితుడి తమ్ముడు సుబ్బరాజు మీడియాతో మాట్లాడుతూ నిందితుడు దళితుడైనందునే ఇప్పటి వరకు న్యాయం జరుగలేదన్నారు. సాక్ష్యం చెప్పేందుకు సీఎం జగన్ కోర్టుకు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తమ జిల్లాకు వస్తే ఒక రోజు ముందే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారన్నారు. శ్రీను ఫోన్ చేసి జైలులో నిరాహార దీక్ష చేపడుతున్నాడన్నారు. శ్రీదుర్గమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబం విజయవాడలో నిరాహారదీక్ష చేస్తోందన్నారు.

# సిఎం చొరవతో కుప్పానికి కృష్ణాజలాలు:ఎంపి రెడ్డెప్ప

## వర్దికుప్పం వద్ద కాలువల్లో విశేష పూజలు!




కృష్ణాజలాలకు హారతులు పడుతున్న ఎమ్మెల్సీ భరత్

**రామకుప్పం, జనవరి 17 ప్రభాతవార్త** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో కుప్పానికి కృష్ణాజలాలు వస్తున్నాయని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వర్తికుప్పం వద్ద హంద్రీ-నీవా కాలువల్లో చేరిన కృష్ణాజలాలకు వారు మంగళహారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపి రెడ్డెప్ప మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం కుప్పానికి సిఎం జగన్ నీళ్లు తెస్తున్నారన్నారు. ప్రజలు, రైతులకు మేలు చేస్తున్న సిఎం జగన్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ కుప్పంకు కృష్ణాజలాలు వస్తున్న విషయం తట్టుకోలేక కొంతమంది దేశం నేతలు సిగ్గు,శరం లేకుండా విమర్శలు చేయడం దారుణమన్నారు. రైతులు, ప్రజలకు సాగు, తాగునీరు అందించే తాము ఓట్లు అడుగుతామన్నారు. నీళ్లు అందుబాటులో ఉంటే పరిశ్రమలు సైతం వస్తాయన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రజలు కూడా ఎవరు మేలు చేస్తున్నారో గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, రెస్కోచైర్మన్ సెంధిల్‌కుమార్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్లు బాబురెడ్డి, హెచ్ఎం మురుగేష్, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసిలు నితిన్‌రెడ్డి, ఎడిఎస్ శరవణ, కో కన్వీనర్ చంద్రారెడ్డి ఉన్నారు.

# రాష్ట్రానికి అన్ని విధాలా కేంద్రం అండ

## - కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్

**కోట, జనవరి 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని కేంద్ర సమాచారశాఖ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. బుధవారం కోట మండలం జరుగుమల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందడానికి కేంద్రం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కోసం నాలుగు వందేభారత్ రైళ్లనిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. 96 కోట్లతో విశాఖ పట్నం అంతర్జాతీయ విహారనౌక టర్మినల్ నిర్మాణం, జాతీయ రహదారులు వంటి అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి పీఎం కిసాన్, ఆహార భద్రతకు భరోసానిస్తూ పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు 5.12 కోట్ల ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్లు, పిఎం ముద్ర యోజన కింద 80 లక్షలకు పైగా రుణాలు, పీఎం అవాస్ యోజన కింద 48 వేల గృహాలు, సుకన్య సమృద్ధియోజన కింద బాలికల పేరిట 16.35 లక్షల ఖాతాలు ప్రారంభించామన్నారు. 28 ఏకలవ్యఆదర్శ ఆశ్రమ పాఠశాలలు నిర్మించి 8,8 00 మందికి పైగా విద్యార్థులకు ప్రవేశం కల్పించినట్లు తెలిపారు. ఆంధ్రప్ర దేశ్‌లో ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుతో భారతదేశంలోని ఏ ఆసుపత్రిలోఅయినా ఉచిత వైద్యం పొందవచ్చని చెప్పారు. మళ్లీ మూడోసారి కూడా నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. పేదల సంక్షేమమే దేశ సంక్షేమంగా 80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత హామీ ఇస్తున్నామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 13 వేల కోట్లతో కేంద్రప్రభుత్వమే అమలు చేస్తుందన్నారు. దేశంలో 50 కోట్లకు పైగా జన్‌ధన్ ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరంమాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయ ణరెడ్డి కేంద్రప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పనబాక కోటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పురుషోత్తమరెడ్డి, సీనియర్ నాయకులు కోటారెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు డాక్టర్ సారంగం రమేష్‌బాబు, దువ్వూరు గిరిధర్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శుభాష్, పోస్టల్ బ్యాంకు మేనేజర్‌మూర్తి, ఎంపిడిఓ భవాని, అధికారులుపాల్గొన్నారు.





# శ్రీకాళహస్తిలో 80 చెరువులు నిర్మించిన కృష్ణదేవరాయలు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** రాలయ సీమను రతనాల సీమగా పరిపాలించి శ్రీకృష్ణదేవ రాయలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 80 చెరువులను తవ్వించి ఈ ప్రాంత రైతులకు శాశ్వత సాగునీటి వసతి కల్పించిన రైతు బాధవుడు అన్నారు. బుధవారం ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలతో నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణదేవరాయల పాలన ఎంతో ప్రభావాన్ని చేపట్టిందన్నారు. దేశ భాషలందు తెలుగులెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయాలన్నారు. సాహిత్యానికి, శిల్పకళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తన పరిపాలనా శక్తితో సుపరిపాలన అందించటమే కాకుండా అన్ని వర్గాలను అన్ని మతాలను ఆకట్టుకుంటూ రాయలసీమను రతనాల సీమగా పరిపాలించారని వివరించారు. ఆయన పరిపాలనను ఆదర్శంగా తీసుకొని నేడు రాయలసీమ బిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'నవరత్నాలను' రూపకల్పన చేసి అమలు చేస్తూ 'రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి' సాధిస్తూ అందరి చేత మన్ననలను అందుకుంటున్నారన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని నిర్వహించటం తన అదృష్టమన్నారు. శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు తన దిగ్విజయయాత్రకు నిదర్శనంగా ఇక్కడ రాజగోపురం నిర్మించి సుమారు 500 సంవత్సరాల పాటు మనుగడ సాగించి ఈ తరానికి కను విందు చేసిందన్నారు. శ్రీకాళహస్తితో శ్రీకృష్ణదేవరాయల అనుబంధం విడదీయరానిదన్నారు. ఆయన సోదరుడు అచ్యుత దేవరాయల పట్టాబిషేకం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించటం ఈ ప్రాంతం గుర్తింపుకు నిదర్శనంగా చెప్పవచ్చు అని శాసనసభ్యుడు వివరించారు. ఆయన విగ్రహాన్ని రాజగోపురం ఏర్పాటుకు పరిశీలిస్తామన్నారు.

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి!

***కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి.***



తండ ప్రభాకర్ గౌడ్

రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర, సుస్థిర అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రజలందరూ అభిలాషిస్తున్నారు. టిఆర్‌ఎస్ గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి ఉపయుక్తమైన వాటిని కొనసాగించాలి. అదే సమయంలో వారు ఉపేక్షించిన, నిరాదరించిన శాఖలు రంగాలను తిరిగి పట్టాలెక్కించాలి. నిత్య రాజకీయాలు మాట్లాడకుండా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించాలి. ప్రజలు నిత్య విమర్శలను కోరుకోవడం లేదు. సోషల్ మీడియాలో పత్రికలు, ఛానళ్లు, ప్రజావాణి తదితర మార్గాల ద్వారా వెల్లడవుతున్న ప్రజా సమస్యలను ఏరోజుకారోజు గుర్తించి, క్రోడీకరించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించగల అధికారులు, కాలవ్యవధి, పర్యవేక్షణ, పరిష్కారం, ఫీడ్‌బ్యాక్ తదితరాల కోసం రాష్ట్రస్థాయిలోనే పటిష్ట ప్రణాళిక రూపొందించాలి. ఒక గ్రామం పట్టణంలో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువ కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి రావడం, చిన్న సమస్యల కోసం సిఎంను కలవాల్సి రావటం మన వ్యవస్థ వైఫల్యాన్ని తెలియచేస్తుంది. కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి. మంత్రులు 33 జిల్లాలు తిరుగుతూ రాష్ట్రమంతటికి మంత్రులుగా పని చేయాలి. మంత్రివర్గంలోని ఖాళీ శాఖలను తక్షణమే భర్తీ చేయాలి. ఆఫీసు సబార్డినేట్ నుంచి ఐఎఎస్‌ల వరకు 'ఇన్చార్జి' వ్యవస్థలను తొలగించి 'శాశ్వత ఉద్యోగులను' నియమించాలి. కారుణ్య నియామకాల కోసం ఎళ్లతరబడి వేచి చూడకుండా దరఖాస్తు చేసిన నెలలోగా నియామకం చేయాలి. అన్ని శాఖల్లో శాఖపరమైన పదోన్నతుల కమిటీలను నియమించి ఏళ్లుగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న బదలీలు పదోన్నతులు కల్పించాలి. గతంలో వైఎస్సార్ అమలు చేసిన నెలవారి పదోన్నతుల జీవోలను అమలులోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వాలి. ఇతర బిల్లులు నెలలోగా చెల్లించాలి. పాఠశాలలు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, రవాణా భత్యాలు, పరీక్షలు నిర్వహణ మూల్యాంకన ఛార్జీలు, గౌరవభృతి తదితరాలు ఆలస్యం లేకుండా నిర్ణీతకాలంలో చెల్లించాలి. దశాబ్ది కాలంగా ఖాళీగా ఉం



టున్న విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపవిద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, బిఈడి, డిఈడి, లెక్చరర్లు, జూనియర్ లెక్చకరర్లు, తదితర ఖాళీలను పాఠశాల విద్యలోని స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు, పిఎస్‌హెచ్‌ఎంలు తదితర ఖాళీలను పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలి. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘాలను సమావేశపరిచి ఒప్పందం ద్వారా పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. జిల్లా విద్యాశాఖ కార్యాలయాలలో సెక్టార్ ఆఫీసర్లను శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను గురుకుల పాఠశాలలో ప్రతిమండలంలో రెండు జెడ్పిరెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి. రహదారుల నాణ్యతలో సమూల మార్పులు తేవాలి. ఆధునిక రోడ్లను ప్రవేశపెట్టాలి. ప్రతి ఇంటి ముందు సిసిరోడ్డు, డ్రైనేజీ అనేనినాదంతో అభివృద్ధి చేయాలి. దోమల బెడద నివారించడానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త జిల్లాలు మండలాలలో ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ, ఎస్‌టిఓ తదితర కార్యాలయాలను నిర్మించడంతోపాటు పాత ఆఫీసులను కూడా కార్పొరేట్ కంపెనీల ఆఫీసుల తరహాలో ఆధునీకరించాలి. గ్రామీణ పట్టణ నగరాలలో వీధుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామాలలో ఆధునిక గ్రంథాలయాలను నెలకొల్పాలి. కలుషిత ఆహారం తిని ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడటానికి అధికారుల నియామకం, పటిష్ట నిబంధన రూపొందించి అమలు చేయాలి. మీసేవ కార్యాలయాలను మరింత అభివృద్ధి పరిచి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే అవసరమైన పత్రాలుఅందేలా చేయాలి. సున్నాశాతం అవినీతి దిశగా రాష్ట్రాన్ని నడపడానికి స్కాన్డినేవియన్ దేశాల విధానాలను అధ్యయనంచేసి అమలుపరచాలి. సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, ఎమ్మార్వో, ఎస్‌టిఓ, న్యాయస్థానాలు, సివిల్ కాంట్రాక్టు పనులు తదితర కార్యాలయాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్న అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలించడానికి మార్గాలు అన్వేషించాలి. సాధ్యమైనంత మేరకు వారి విచక్షణ అధికారాలను తగ్గించాలి. మద్యపానం, సిగరెట్, గుట్కా, పొగాకు, డ్రగ్స్, వినియోగం తదితర అనర్థాలపై విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత విద్యలాగా ప్రతి తరగతిలో ఒక చాప్టర్ ఉండేలా చేయాలి. మద్యనిషేధం కంటే ప్రజల్లో వచ్చే ఆరోగ్య స్పృహే వారిని దూరంగా ఉంచేలా చేస్తుంది. స్త్రీలు, వృద్ధులు, పిల్లలపై నిశ్శబ్దంగా జరుగుతున్న హింస అత్యాచారాల నిరోధానికి ప్రతినెల ప్రతి ఇంటిని సందర్శించి గుర్తించే పోలీసు అధికారులను ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకరు చొప్పున నియమించాలి. ఎవరు కంప్లైంట్ చేయకుండానే వేధింపులు, హింస ఆనవాళ్లను గుర్తించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేసే అధికారం ఈ పోలీసు అధికారులకు ఇవ్వాలి. బస్టాండ్లను ఆధునీకరించాలి. సోలార్ పవర్ ఉత్పత్తి నిచ్చే ఐదు సంవత్సరాలలో 20వేల మెగావాట్లకు పెంచేలా రంగాన్ని ప్రోత్సహించి అనుమతించాలి. తద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుంది. రాష్ట్రంలో పురాతన ఆలయాలు పర్యాటక ప్రాంతాలు, చెరువులు మొదలైన వాటిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. సంక్షేమ రాజకీయాలు అధికారానికి ఆలంబనగా మారిన నేటి పరిస్థితుల్లో ప్రజలను కూడా చైతన్యపరిచి సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కొంత త్యాగం చేయాలి. కృషి చేయాలి అనే చైతన్యం కల్పించాలి. ●

# కాటేస్తున్న కల్తీ మందులు

జనారోగ్యమే జాతి మహాభాగ్యమంటారు. ఆ లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెబుతున్నా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశ ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందనే చెప్పొచ్చు. అందరికి కనీస వైద్యం అనేది ఇన్నిదశాబ్దాలు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లో దాదాపు డెబ్భైశాతం పైగా మందుల కొనుగోళ్లకై వెచ్చిస్తున్నారు. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు ఉంటే అదే స్థాయిలోనో, అంతకు రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం, నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళికతో మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబాయిలో నాసిరకంమందులు వాడడంతో డజన్‌మందికిపైగా మరణించినట్లు ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవకతవకలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంచేశారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందులు రానురాను పెరిగిపోతున్నాయి. జబ్బులు నయం కాకపోగా రకరకాల సమస్యలతో కొత్త రోగాలను తీసుకువస్తున్నారు. నకిలీ, నాసిరకం మందులు భారత్‌లో పదిశాతానికిపైగా ఉండవచ్చునని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న ఈ నకిలీ నాసిరకం మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని హెచ్చరించింది. అయినా ఇలాంటివి ఏమీ తగ్గడం లేదు. ఆ మధ్య ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన దాదాపు ఇరవై లక్షలకుపైగా నిల్వచేసే ఔషధాలు అధికారులకు పట్టుబడ్డాయి. గత నెలలోఖమ్మం జిల్లాలోదాదాపు ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో తరచుగా పట్టుబడుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ మందుల అమ్మకాలుయధేచ్ఛగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం, నకిలీ జాడలు ఉన్నట్లు బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోనే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందులునాసిరకం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఢిల్లీ లెఫ్ట్‌నెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కాటేస్తున్న ఈ నకిలీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. సిబ్బంది కొరత, మందుల నాణ్యతను పరిశీలించే కేంద్రాలు తగిన సంఖ్యలో లేకపోవడంలాంటి కారణాలు ఎన్నోఇందుకు ఉదహరించవచ్చు. ఫలితంగా దేశంలో నకిలీ నాసిరకం మందుల సరఫరా అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్ నుంచి విదేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ, నాసిరకం ఉండడంతో దేశప్రతిష్టను కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. నకిలీ మందులవల్ల కలిగే దుష్పరిణామాలు అటుంచి జబ్బులు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యం, ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు ముందుచూపులేకపోవడం వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈవ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటాదాదాపు ప్రపంచవ్యాప్తంగా నలభై కోట్ల మంది ఈ వ్యాధినబారిన పడుతున్నారని అందులోనలభై వేల మందికిపైగా అసు వులు బాస్తున్నట్లు అంచనా. ఇది ఆసియా ఖండంలోనే అధికంగా విస్తరిస్తున్నది. దేశంలో చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆతర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధినిసకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఈ నకిలీ, నాసిరకం మందులు వాడడంతో వ్యాధి ముదిరిప్రాణాలకు ముప్పుతెస్తున్నది. పెరుగుతున్న వ్యాధులకు అనుగుణంగా సిబ్బందిలేరు, ఆస్పత్రులు లేవు. దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు ప్రభుత్వవైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. దీంతోగ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇచ్చేవారు ఎక్కువైపోతున్నారు. అర్హతలేనివైద్యులు చేసే చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రాబోయేరోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కొబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.



కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.

జార్జి బెర్నార్డ్ షా



ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

ఛార్లెస్ కాథరింగ్

# తగ్గుతున్న పేదరికం దేనికి సంకేతం?



డాక్టర్ తిరునహరి శేషు

పేదరికం ఒక సామాజిక ఆర్థిక సమస్య. అన్ని సమస్యలలో కెల్లా పేదరికం ఒక తీవ్రమైన సమస్య. కాబట్టి ప్రతి కాలంలోనూ వ్యవస్థలోనూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. దశాబ్దాలుగా ప్రపంచంలోని అనేక దేశాలతోపాటు భారతదేశం కూడా పేదరికం చేత పీడించబడుతుందనేది వాస్తవం. అయితే గత కొంతకాలంగా భారతదేశంలో పేదరికం తగ్గుముఖం పడుతుందని ముఖ్యంగా దేశంలో బహుముఖియ (మల్టీ డైమెన్షనల్) పేదరికం తగ్గుతుందని నీతి ఆయోగ్ తన నివేదికలో స్పష్టంచేస్తుంది. నీతిఆయోగ్ సభ్యుడైన రమేష్ చాంద్ విడుదల చేసిన రిపోర్టు ప్రకారంగా గడచిన తొమ్మిది సంవత్సరాలలో పేదరికం 17.89శాతం తగ్గటం వలన భారతదేశంలో 24.82కోట్లమంది పేదరికం నుండి బయటపడినారని రమేష్ చాంద్ రిపోర్టు వెల్లడి చేస్తుంది. రిపోర్టులో మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే దేశంలో పేదరికంలో ఉన్న పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్‌లో 5.94బీహార్‌లో 3.77 మధ్యప్రదేశ్‌లో 2.30, రాజస్థాన్‌లో 1.87 కోట్ల మంది పేదరికం నుండి బయటపడినారు. ఈ ఐదురాష్ట్రాల్లో దరిదాపు 14కోట్ల మంది పేదరికం నుండి బయటపడటం శుభపరిణామంగానే చెప్పాలి. భారతదేశంలో పేదరికం ఈ విధంగానే తగ్గుతుంటే సుస్థిరాభివృద్ధి లక్ష్యమైన 10 శాతం కంటే తక్కువ పేదరికాన్ని భారత్ తొందరగానే అధిగమించే అవకాశం కనిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగాను భారతదేశంలోనూ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్‌లోని ఆరోగ్యం విద్య జీవన ప్రమాణం లాంటి మూడు ముఖ్య అంశాలకు సంబంధించి 12 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ఆధారంగా పేదరికాన్ని అంచనా వేస్తున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పౌష్టికాహారం శిశు మరణాలు, బాలింతల ఆరోగ్యం పాఠశాలలో హాజరుశాతం, వంటచెరుకు పరిశుభ్రత సురక్షిత తాగునీరు విద్యుత్ శక్తి వినియోగం, గృహసౌకర్యం బ్యాంకు ఖాతాలు లాంటి అంశాలను ఆధారంగా చేసుకుని పేదరికాన్ని లెక్కిస్తున్నారు. అయితే ఈ 12అంశాలకు సంబంధించి కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు అనేకకార్యక్రమాలు చేపట్టడంవలన దేశంలో పేదరికం నుండి బయటపడేవారి శాతం గణనీయంగా పెరుగుతుందనే భావన వ్యక్తంఅవుతుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన ద్వారా ఉచిత బియ్యం పంపిణీ, ఉజ్వలయోజన, స్వచ్ఛభారత్ జల్ జీవన్ మిషన్ సౌభాగ్య ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి ఆత్మనిర్భర స్వస్తి భారత్‌యోజన ప్రధానమంత్రి మాతృవందనంయోజన, మధ్యాహ్న భోజనపథకాలతోపాటు వివిధరాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వటం వలన దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందనే చెప్పాలి. తెలుగు రాష్ట్రాలై తెలంగాణలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికాన్ని తగ్గించడంలో రెండు రాష్ట్రాలు ముందు వరుసలో నిలబడినాయనే చెప్పాలి. 2023 నీతిఆయోగ్‌రిపోర్టు ప్రకారంగా తెలంగాణలో పేదరికం13.18శాతం నుండి 5.88 శాతానికి ఆంధ్రప్రదేశ్‌లో 11.27 శాతం నుండి 6.06శాతానికి తగ్గటమే ఇందుకు ఉదాహరణ. 1975 నుండి 1990వరకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించొచ్చని ప్రభుత్వాలు భావించాయి. కానీ 1990 తర్వాత సరళీకరణ అభివృద్ధిలో భాగంగా అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాల ద్విముఖ వ్యూహంతోపేదరికం నిర్మూలించవచ్చనే ప్రభుత్వాల వ్యూహాలు సత్ఫలితాలు ఇస్తున్నట్లుగానే కనపడుతుంది. ప్రపంచంలోనే భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగి నాలుగు ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా ఆవి ర్భవించబోతున్న తరుణంలో పేదరికం తగ్గటం సంతోషించాల్సిన విషయమేకానీ, నిరుద్యోగం ధరలపెరుగుదల ఆందోళనకర స్థాయిలోఉండటం, రూపాయి విలువ పతనంకావడం అసమానతలు ముఖ్యంగా ఆదాయ అసమానతలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయాలే. భారతదేశంలో ఆదాయ అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆక్స్‌ఫామ్ నివేదిక ఆందోళనవ్యక్తం చేసిందనే విషయాన్ని గమనించాలి. దేశంలో పెరుగుతున్న సంపద అభివృద్ధి సంక్షేమఫలాల కింది వర్గాలకు చేరువకావడమే నిజమైన అభివృద్ధి. అప్పుడే భారత దేశం విశ్వగురువుగా వికసిత్ భారత్‌గాఎదుగుతుంది. అమృత్ కాల్‌లోకి ప్రవేశించిన భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగానే కాదు అతి తక్కువ పేదరికం ఉన్న దేశంగా ఎదగాలి. ●

# ప్రజావాక్కు



## గీతకార్మికుల ఆవేదన ఎవరికీ పట్టదా?

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకుని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెలలో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. ఈవృత్తిని నమ్ముకూని జీవనం కొనసాగించే గీతకార్మికుల కుటుంబాలు పూర్వం చాలా వైభవంగా ఉన్నతంగా ఉండేవి. నాటి గౌడకులవృత్తి వ్యవస్థలోగీతకార్మికులే మూలస్తంభాలుగాఉండేవారు. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమేకాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. పాలకులకు చిత్తశుద్ధి లేకుండాపోయింది. గీత కార్మికులకు టూవీలర్ వెహికల్స్ ఇచ్చి ఆదుకోవాలి. నీరాస్టాల్ ఏర్పాటు చేసి వాటికి గౌడ కులస్తులను భాగస్వాములను చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో హింస

మేం అధికారంలో ఉండిఉంటే నక్సలిజం అంతమైఉండేదనిహింస అమాయకుల ప్రాణాలు పోవడం వంటి ఘటనలు జరిగి ఉండేవి కావని ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా జరిగిన సభల్లో ప్రసంగిస్తూ చెప్పారు బిజెపి పెద్దలు. అయితే వారు చెప్పినవేమీ జరగలేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక కూడా ఛత్తీస్‌గఢ్‌లో హింస ఆగలేదు. పోలీసులు గాయపడడం, మరణించడం జరుగుతోంది. ఇటీవలే నక్సలైట్లకి పోలీసులకి మధ్య జరిగిన కాల్పుల్లో అభంశుభం తెలియని చిన్నారి మరణించడం తల్లి గాయపడడం వంటి హృదయ విదారక ఘటన జరిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంత తొందరెందుకు?

**తెలంగాణలో** ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే బిఆర్‌ఎస్, బిజెపిలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు బురద జల్లే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేశారు. మూడు నెలల తరువాత ఆరునెలల తరువాత చేయవలసిన పనులను ఇప్పుడే చేస్తున్నారు. అయితే జరగవలసినదంతా జరిగిపోయింది. నవంబర్ 30న ప్రజలు ఏం చేయాలో అదే చేశారు. ఇప్పుడు ఆ పార్టీల వారు ఎంత గింజుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి జరిగే నష్టమేమి ఉండదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రీ కాల్ హక్కు కల్పించాలి

**రాజకీయ**వ్యవస్థలో ధనబలం, కండబలం మాత్రమే ఆధిపత్యం వహిస్తున్న విషయం కఠోరసత్యం. ధనికులు, బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్‌రంగం వారు తాము విరాళాలు ఇచ్చిన రాజకీయపార్టీలకు ప్రచార నిమిత్తంధనం కుమ్మరిస్తున్నారు. 2018లో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఎలక్ట్రోరల్ బాండ్ల పథకం ప్రవేశపెట్టడం ద్వారా దేశ రాజకీయ ఎన్నికల నిధులను క్లిన్ అప్‌చేస్తుందని పేర్కొంది. 2019లోక్‌సభ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుదాదాపు60వేలకోట్ల రూపాయలని 'సెంటర్ ఫర్ మీడియా' వారి అంచనా. అంటే దాదాపు ఒక్కొక్క నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కోటీశ్వర్లు ఉన్న పార్టీలు ప్రతి నియోజకవర్గానికి కనీసం 10 కోట్లు ఖర్చు చేసినను పేదలు లబ్ధిపొందుతారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఎవరు ఏ పార్టీకి ఎంత పెట్టుబడి పెట్టారో ప్రజలకు తెలపకుండా దాచి పెట్టడంపై ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తపరుస్తున్నాయి. ఎన్నికైన ప్రతినిధి ప్రజల ప్రయోజనాలను అనుగుణంగా వ్యవహరించకపోతే ఏ సమయంలోనైనా తిరిగి పిలిపించుకునే 'రీకాల్' హక్కు ప్రజలకు కల్పించాలి.

-ఆళవాందర్ వేణుమాధవ్, హైదరాబాద్

## పరిశోధకుల గ్యాలరీ

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సభలు, సమావేశాలు జరిగేటప్పుడు ప్రోటోకాల్ పాటించేవిధంగా యూనివర్సిటీల నుండి పిహెచ్‌డి పట్టా పొందిన పరిశోధకులకు మేధావులకు ఉన్నత విద్యావంతులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలి. వారి సలహాలను సూచనలను ప్రభుత్వం పాటించాలి. రాష్ట్ర అభివృద్ధిలో పరిశోధకుల పాత్ర భాగస్వామ్యం ఉండే విధంగా కృషి చేయాలి. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులను మంజూరు చేయాలి. తగిన ప్రాధాన్యత కల్పించాలి. మండలస్థాయిలోనూ, జిల్లాస్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

## మానవసేవే మాధవసేవ

**దేవుడు గుళ్లోనే** ఉండడు సృష్టిలోని అణువణువునా ఉన్నాడు. ఎక్కడో గుడికట్టి ఆడంబరంగా, ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేయడం అందుకోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం ఎందుకు? ఆడబ్బుల్ని పేదవారికి అన్నంపెట్టడం కోసం యువతకు ఉపాధి కల్పించడం కోసం నిలువనీడలేని వారికి ఆశ్రయం కల్పించడం కోసం వినియోగిస్తే ఎంత బావుంటుంది.


-మిథునం, హైదరాబాద్

# అన్ని పార్టీలపై ప్రభావం చూపుతున్న జోడోయాత్ర



డాక్టర్ సంగని మల్లేశ్వర్

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ప్రీ ఫైనల్‌గా భావించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో కేంద్రంలో ఉన్న అధికార భారతీయ జనతాపార్టీ విజయదుందుభి మ్రోగించింది. కేంద్రంలో2014, 2019లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపేందుకు గాంధీ ఇతర కుటుంబానికి పార్టీ పగ్గాలు అప్పజెప్పిన రాహుల్ గాంధీ ప్రజల కష్ట, సుఖాలను తెల్సుకునేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పాలిట 'సంజీవిని' అయ్యింది. 12 రాష్ట్రాల్లో 75 జిల్లాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 136 రోజుల పాటు కన్యాకుమారి నుండి జమ్మూ, కశ్మీర్ వరకు పాల్గొని గళాన్ని వినిపించారు. దాని ప్రభావం కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారత్ జోడో యాత్ర కొనసాగిన జిల్లాల్లో వచ్చిన ఫలితాలు రుజువు చేసాయి. యాత్ర సందర్భంగా రాహుల్ కేంద్రంపై సంధించిన ప్రశ్నలు, ఉక్కిరి బిక్కిరి చేసాయి. ఆయా రాష్ట్రాల అస్తిత్వ సమస్యలు, ప్రతిపాదించిన గుణాత్మక పరిపాలన విధానాలను పూసగుచ్చినట్టు చెప్పడం వల్ల కర్ణాటకలో అధికారంలో ఉన్న బిజెపి తమ అభ్యర్థులను గెలిపించుకోలేని దుస్థితి వచ్చింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ముక్త భారత్ పేరుతో హిందుత్వం ఎజెండా 282స్థానాల్లో గెలిచి బొటాబొటి మెజార్టీ సాధించిన భారతీయ జనతా పార్టీ 2019లో తిరిగి గతంలో కంటే ఎక్కువ 303 సీట్లతో అజేయంగా నిలవడానికి విపక్షాల ద్వంద వైఖరనే ప్రచారం ఉంది. కేంద్రంలోనూ అధికారం మార్పుకోరుకుంటున్నా దాన్ని అందిపుచ్చుకోవడానికి విపక్షాలు కనుచూపు మేరకు సిద్ధంగా ఉన్నట్లు కన్పించడం లేదు. సొంత ఎజెండాతో ముందుకు సాగడం వల్ల, ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి అపశకునాలు ఎదురవుతున్నాయనే విమర్శ ఉంది. దేశంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. నాడు ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి జరగదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో నమ్మించి అధికారం చేపట్టి రైతులను, యువత గొంతు కోసింది. ఇక కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు తెచ్చిన నల్లచట్టాలతో వ్యవసాయరంగం ప్రమాదంలో పడనున్నదని నిపుణులు చెప్పినా వెనకకు తీసుకోలేదు. విపక్షాల అనైక్యత కారణంగా ఎండగట్టలేకపోయారనే భావన అందిరిలో దాపురించింది. ఇలా చెప్పుకుంటూవెళ్తే కేంద్ర ప్రభుత్వ వైఫ



ల్యాలు కూడా అనేకం. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై విపక్షాలు పార్లమెంటులో, వెలుపల గొంతెత్తుతే నిమ్మకు నీరెత్తినట్టు అధికారపార్టీ వ్యవహరించింది. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అంటూ ప్రపంచదేశాలు చెప్పుకుంటాయి కానీ, దేశ పార్లమెంటరీ చరిత్రలో ఎమర్జెన్సీని తలపించే విధంగా 146మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి ప్రజావ్యతిరేక బిల్లులను ఆమోదించడం బిజెపి అప్రజాస్వామిక పాలనకు నిలువెత్తు నిదర్శనం. నియంతృత్వం వల్ల సుదీర్ఘకాలంగా మిత్రులుగా కొనసాగిన ఉద్ధవ్ శివసేన, అకాలీదళ్ దూరమైనాయి. దక్షిణాదిన పాగా వేయాలని కలలు కన్న బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ఫలితాలు అసెంబ్లీకి ఇస్తూ పార్లమెంట్‌కు అవకాశం ఇవ్వరనేది గత అనేక ఫలితాలు సాక్షాత్కరిస్తున్నాయి. భారత్ జోడో యాత్రకు వచ్చిన ఆదరణ చూసి రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కావాలనే సంకల్పంతో మరోమారు భారత్‌జోడో న్యాయయాత్ర పేరుతో ఈ నెల 14 మణిపూర్ నుండి మార్చి, ముంబయి వరకు దేశంలో జిఎస్టీ పేరుతో చేస్తున్న దోపిడిని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ అధిక ధరల భారాన్ని, సామాన్యులకు జరుగుతున్న అన్యాయాలను చాటి చెప్పేందుకు, దేశ వ్యాప్తంగా, మహిళలపై, దళితులపై, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, న్యాయం కోసం 66 రోజుల పాటు 15రాష్ట్రాల్లోని 110జిల్లాల్లో 6,717 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. యాత్ర కొనసాగితే పుట్టగతులు ఉండవని, హాట్రిక్ కొట్టడం మిస్ అవుతామనే భావంతో అడుగడునా బిజెపి ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తున్నది. మణిపూర్ ప్రభుత్వం కోర్టు మెట్లు ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటేందనే భయం మోడీని వెంటాడుతున్నది. ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటుందనే భయం మోడీని వెంటాడుతున్నది. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి, కేంద్ర, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి భంగం కల్గిస్తూ పాసిస్టు పాలన కొనసాగిస్తున్నా బిజెపిని గద్దె దించడానికి భారత్ జోడో న్యాయ యాత్ర దోహదపడుతుందనే నమ్మకం కాంగ్రెస్ క్యాడర్‌లోనే కాదు, ప్రజాస్వామ్యవాదులకు ఏర్పడింది. మూడు రాష్ట్రాల్లో గెలుపొందిన బిజెపి 2024లో 400 సీట్లు కైవసం చేసుకుంటామని చెప్పుతుంది. అయితే ఓటు షేరింగ్ బిజెపి కంటే కూడా కాంగ్రెస్‌కూ పెరిగిదంటే అతిశయోక్తి కాదు. ఇండియా కూటమిలో తృణమూల్, డీఎంకే, సిపిఐ, సిపిఎం, జనతా దళ్ (యు), ఎప్, ఆర్జేడీ లాంటి తదితర 26 పార్టీలు బిజెపిని ఓడించే క్రమంలో ఒక్కతాటిమీదికి వచ్చాయి. ఇదే అదనుగా దేశంలో ప్రధానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. కట్ చేస్తే భారత్ జోడో న్యాయయాత్ర చేపట్టాలన్న ప్రతిపాదన ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెట్టలేదని నితీష్ తీకునాలు తీయడం వెనుక బిజెపి పాత్ర ఉన్నదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కుంభకోణాల యుడిఎఫ్, అవినీతి ఎల్డీఎఫ్




## కేరళలో ప్రధాని మోడీ ధ్వజం

**కోచి,జనవరి 17:** కేరళలో పాలన కొనసాగించిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్, ప్రస్తుత సిపిఎం ఆధ్వర్యంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాలు కుంభకోణాలు అవినీతిలో కూరుకుపోయాయయని బిజెపి అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తోందని, అందువల్లనే కేరళలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా బిజెపిని గెలిపించగలరని ప్రధానిమోడీ విశ్వాసం వ్యక్తంచేసారు. కోచిలోశక్తికేంద్ర ఇన్‌ఛార్జిల సమ్మేళన్‌లో పాల్గొని వారినుద్దేశించి ప్రసంగించిన మోడీ బిజెపి అనుసరిస్తున్న పారదర్శక విధానా లవల్ల పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని అన్నారు. అంతేకాకుండా పార్టీ నిరంతరం నిరు పేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందన్నారు. గడచిన తొమ్మి దేళ్లలోనే 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందినట్లు సర్వేలే చెపుతున్నాయని మోడీ గుర్తు చేసారు. కాంగ్రెస్ కేవలం గరీబీ హటావో నినాదం మాత్రమే ఇచ్చిందని, అదే బిజెపి మాత్రం వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు పోతున్నదన్నారు. లోక్‌సభ ఎన్నికలతోనే దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు అవకాశం ఉంటుందని, పదేళ్లక్రితమే మనం ఓటర్లకు విజ్ఞప్తిచేసామని, ఉగ్రవాదుల దాడులు, ఉగ్రచర్యల కారణంగా మనదేశానికి విదేశీ పెట్టుబడులు కూడా రాకుండా వెనక్కివెళ్లా యన్నారు. ప్రజలు భద్రత కరువయి విదేశాలకే ఎక్కువ మొగ్గ చూపించారని గుర్తుచేసారు. ఎల్డీఎఫ్, యుడిఎఫ్ రెండిటికీ కుంభకోణాలు, అవినీతి చరిత్ర ఉందని మోడీ దుయ్యబట్టారు. ప్రజల ఆదాయవనరులను మెరుగుపరచడమే బిజెపి లక్ష్యమని, ఆయుష్మాన్‌భారత్‌యోజన కింద కోటిమందికిపైగా ఆరోగ్యప్రయోజనాలు చేకూరా యన్నారు. ఇప్పటివరకూ ప్రజలు జనఔషధి కేంద్రాల ఏర్పాటువల్ల ప్రజలు మందుల కొను గోలులో 25 వేల కోట్లు ఆదాచేసుకోగలిగారని మోడీ చెప్పారు. కార్యకర్తలు చేసే క్షేత్రస్థాయి కృషినుంచే బిజెపి శక్తివంతం అవుతుందని బిజెపి కార్యకర్తలు నారిశక్తి సమ్మేళన్‌నుంచి కూడా మంచి సానుకూల స్పందన వస్తోందని కేవలం పటిష్టమైన పార్టీకి మాత్రమే ఇలాంటి భారీ సదస్సులు నిర్వహించే వీలు ఉంటుందని తనకు ఎంతో నమ్మకమని అన్నారు. శరవేగంగా అభివృద్ధి ట్రాక్‌లో నడిపించే ట్రాక్‌రికార్డు బిజెపికి ఉందన్నారు. పార్టీకార్యకర్తలు బూత్‌స్థాయినుంచి విజయం నమోదుచేయాలని సూచించారు. కేరళలో ఈసారి బిజెపికి మంచి అవ కాశాలున్నాయని కార్యకర్తలకృషిని బట్టి తెలుస్తోం దని మోడీ కేడర్‌కు ఉత్తేజం కల్పించారు. మన మొదటి తీర్మానం మనం మనబూత్‌స్థాయిలో గెలు స్తున్నాం అన్న తీర్మానం ఉండాలని, ఒక బూత్ స్థాయి పోలింగ్‌కేంద్రంలో బిజెపి విజయం సాధిస్తే కేరళలో మొత్తం బిజెపి గెలుస్తుందని చెప్పారు. ఇందుకోసం మరింత కఠినంగా పనిచేయాలని ప్రతి ఓటరుపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపించాలని అన్నారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్రను ప్రతి ఒక్కరికీ చేరువచేయాలని, మోడీకీ గ్యారంటీని ఒక ప్రత్యేక కార్యాచరణగా కొనసాగించాలని ప్రధానిపేర్కొ న్నారు. ప్రభుత్వ విధానాలవల్లనే భారతీయుల్లో మోడీ ప్రభుత్వం పట్ల మరింత విశ్వాసం పెరుగు తున్నదని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచదేశాలన్నీ ఇపుడు భారత్‌వైపే చూస్తున్నాయని, భారత్ ఒక విశ్వామిత్రగా కనిపిస్తోందని గల్ఫ్‌దేశాలతో మన సంబంధాలు గతం కంటే ఎంతో మెరుగుపడ్డా యన్నారు. ఈకారణంతోనే గల్ఫ్ ప్రాంతంలో భార తీయులపట్ల మరింత ఆదరణ పెరుగుతోందన్నారు. ఆయుష్మాన్‌భారత్ వల్ల ప్రజల వ్యయం లక్షకోట్లు ఆదా అయిందని, జనౌషధికేంద్రాలద్వారా అంది స్తున్న డిస్కౌంట్‌తో 25 వేల కోట్లుప్రజలు ఆదా చేసుకోగలిగారన్నారు.

శరవేగంగా అభివృద్ధిచేపడుతున్నదన్న ట్రాక్ రికార్డు ఒక్క బిజెపికే ఉందని మోడీ చెప్పారు. భవిష్యత్తుపై ఎంతో స్పష్టత ఉందని, నిరుపేదలు, మహిళలు, యువత, రైతులే బిజెపికి నాలుగు కేటగిరీలని వీరిలో సాధికారత వస్తే వికసిత్‌భారత్ సాకారం అవుతుందన్నారు. ఈనాలుగు కేటగిరీల ప్రజల సంక్షేమానికి బిజెపి ఎంతోప్రాధాన్యతనిస్తున్న దన్నారు. కేరళ గురువాయూర్ దేవుడి ఆశీస్సులు తీసుకునేందుకు ఈ మందిరానికి వస్తే ఆలయం బయట వేలాదిమందిప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.



# ఉపాధ్యక్ష అభ్యర్థి అతడేనా?

## ఒకే వేదికపై ట్రంప్, వివేక్

**వాషింగ్టన్, జనవరి 17:** అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలిగిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వేదిక పంచుకున్నారు. ఆ సందర్భంగా విపి (ఉపాధ్యక్షుడు) అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా కేకలు వేశారు. అయోవాలో తొలి ప్రైమరీ పోరులో విజయం సాధించిన ట్రంప్ న్యూ హాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆ ప్రచారం మొత్తం ఇద్దరు నేతలు ఒకరినొకరు ప్రశంసించుకున్నారు.

ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ 'అధ్యక్ష రేసులో ఈ వ్యక్తి కంటే మెరుగైన ఎంపిక ఇంకోటి లేదు. అందుకే తర్వాతి అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్‌నకు ఓటు వేయాలని మిమ్మల్ని కోరుతు న్నాను' అంటూ ప్రసంగించారు. దీనిపై ఆయనకు ట్రంప్ కృతజ్ఞతలు తెలియచేశారు. 'ఆయన ఆమోదం లభించడం గర్వంగా ఉంది. ఆయన మాతో కలిసి పనిచేస్తారు. చాలాకాలం పాటు మాతో కలిసి ముందుకుసాగుతారు' అని వెల్లడిం చారు. అలాగే రామస్వామి ప్రచారం తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా 'ఉపాధ్యక్షుడు' అంటూ మద్దతుదారులు పలుమార్లు నినాదాలు చేస్తుంటే, వారిద్దరూ చిరునవ్వులు చిందించారు. ఆయన తన ఉపాధ్యక్ష సహచరుడిగా ఉంటారని ట్రంప్ సూచనప్రాయంగా వెల్లడించారు.

రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్, తొలి ప్రైమరీ పోరులో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆ ఎన్నికల్లో ఆయనకు కేవలం 7.7శాతం ఓట్లు వచ్చాయి. 51 శాతం ఓటింగ్‌తో అయోవా చరిత్రలో ట్రంప్ ఎన్నడూ లేనంత మెజారిటీని దక్కించుకున్నారు. ఇతర అభ్యర్థులు ఆయన దరిదాపుల్లో కూడా లేరు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 18 మంది కార్మికులు మృతి

**బ్యాంకాక్, జనవరి 17:** సెంట్రల్ థాయ్‌లాండ్‌లోని సుపాన్ బూరిరి ప్రావిన్సులో ఓ బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో బుధవారం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు 18 మంది కార్మికులు మృతిచెందినట్లు రెస్క్యు పనులు చేపడుతున్న సిబ్బంది తెలిపారు. ఈ పేలుడు దాటికి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో ఎవరూ ప్రాణాలతో మిగల్లేదని తెలుస్తోంది. ఈప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలికి చేరుకున్న డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ సహాయక టీమ్ చర్యలు చేపడుతోంది.

## జల్లికట్టులో తొక్కిసలాట

### - ఇద్దరు మృతి

**మదురై, జనవరి 17:** తమిళనాడులోని శివగంగ జిల్లాలో జరిగిన జల్లికట్టు కార్యక్రమంలో ఒక మైనర్‌తో సహా ఇద్దరుచనిపోయారు. మరో 40 మందికి తొక్కిసలాటలో తీవ్ర గాయాలయ్యాయి. మృతులు ఇద్దరూ జల్లికట్టులో పాల్గొన్నవారు కాదని తేలింది. జల్లికట్టు చూసేందుకు వచ్చిన వారేనని పోలీసులు తెలిపారు. తమిళనాడులో సాంప్రదా యంగా వస్తున్న వివాదాస్పద జల్లికట్టు ప్రతి ఏటా సంక్రాంతిరోజుల్లో నిర్వహిస్తారు. అనేక న్యాయ పోరాటాలు, అనేక రాజకీయ పోరాటాలు కూడా ఈ జల్లికట్టు నిషేధంపై కొనసాగినా ఇప్పటికీ రాష్ట్రంలో ప్రముఖంగా నిర్వహిస్తున్నారు. ఎద్దుకొమ్ములు పట్టుకుని ఆ వృషభరాజాన్ని లొంగదీసిన వ్యక్తిని విజేతగా నిర్ణయిస్తారు. మదురైకి సమీపంలోని సిరవాయల్‌వద్ద ఈ సంఘటన జరిగింది. అయితే ఎద్దుల పరుగులు తర్వాత వాటియజమానులు వాటిని తరలించుకుపోయారు. మొత్తం 186 ఎద్దులు ఈజల్లికట్టులో పాల్గొన్నాయి.

## నాలుగువేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధానిమోడీ

**కోచ్చి, జనవరి 17:** కేరళలోని కొచ్చిలో సుమారు నాలుగువేల కోట్లు విలువైన అభివృద్ధిప్రాజెక్టులను ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ మూడు మైలికవనరుల ప్రాజెక్టుల్లో కొచ్చిన్ షిప్‌యార్‌నడ లిమిటెడ్‌న్యూడ్రైడాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, కోచ్చింలోని పుదువానయపీన్‌వద్ద ఐఒసి ఎల్పీజీ దిగుమతి టెర్మినల్‌ప్రాజెక్టులను ప్రారంభించారు. కొచ్చిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రధాని మాట్లాడుతూ తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేకప్రార్థనలుచేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజులక్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిం చిపుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్నట్లు ప్రస్తావించానని, అయోధ్యలో ప్రాణప్రతిష్టకు ముందు కేరళ వచ్చి శ్రీరామస్వామి ఆలయంలో ప్రార్థనలుచేసే అవకాశం నాకు దక్కిందన్నారు. కోచి వంటి కోస్తా నగరాలసామర్థ్యం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. షిప్‌బిల్డింగ్ హబ్‌గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యం పెంచడం మౌలిక వసతులను మరింత పటిష్టంచేయడం పోర్టుల అనుసంధాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారత్ అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగామారుతున్న తరుణంలో మన జలవనరులశక్తిని కూడాపెంచుతున్నామని, ఇందుకు కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామన్నారు. కొత్త మౌలికవసపతుల కల్పనద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. నౌకా నిర్మాణం మరమ్మతులు ఎల్పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్దడ్రైడాక్‌గా కొచ్చి నిలుస్తున్నదన్నారు. ఉదయం గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేకప్రార్థనలుచేసారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు బిజెపినేత సురేష్‌గోపి కుమార్తె వివాహ వేడుకలోల కూడా మోడీ పాల్గొన్నారు.

## అయోధ్యకు తొలి ఎయిరిండియా విమానం ప్రారంభం



**లక్నో, జనవరి 17:** అయోధ్య రామమందిర ప్రతిష్టాపన కార్యక్రమం దగ్గర పడుతున్న తరుణంలో అయోధ్య నుంచి కోల్‌కతా, బెంగుళూరును కలుపుతూ ప్రయాణించే తొలి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్‌ను కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం జెండా ఊపీ ప్రారంభించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని ఈసందర్భంగా సింధియా ప్రశంసించారు. గతేఏడాది అందరు దీపావళి జరుపుకున్నారని, తమరాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల తర్వాత దీపావళి జరుపుకున్నారని, ఇప్పుడు మరో దీపావళి జనవరి 22న వస్తోందని అన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కోల్‌కతా-అయోధ్యమధ్య తొలిఫ్లయిట్‌కు బోర్డింగ్ పాస్‌ను యోగి అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమం జరగనుందని, యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుందని, నాలుగేళ్ల క్రితం ఎవరూ ఊహించలేదని అయతే, అది ఈ రోజు సాకారమైందని చెప్పారు. తొమ్మిదేళ్లలో కొత్త విమానాశ్రయాలతోపాటు నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. దీంతో ఉత్తరప్రదేశ్ కీలకంగా మారిందన్నారు.డిసెంబర్ 30న మహర్షి వాల్మీకి విమానాశ్రయం ప్రధాని ప్రారంభించారిన తర్వాత, అయోధ్య-కోల్‌కత్తాను కలుపుతూ విమానసర్వీసు ఈ రోజు నుంచి ప్రారంభమైందని చెప్పారు.

## అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలంటూ హైకోర్టులో పిల్!

**ప్రయాగరాజ్(యుపి), జనవరి 17:** అయోధ్యలో ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టపై నిషేధం విధించాలని కోరుతూ అలహాబాద్‌హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలయింది. అయోధ్యలోని రామమందరింలో బాలరాముని విగ్రప్రతిష్టను నిలిపివేయాలని ఈ పిటిషనర్ డిమాండ్‌చేసారు. ఘజియాబాద్‌కు చెందిన భోలాదాస్ అనే వ్యక్తి ఈపిటిషన్ దాఖలుచేసారు. జగద్గురు శంకరాచార్య అభ్యంతరాలను పరిగణన లోనికి తీసుకుని ఈ పిటిషన్ దాఖలుచేసిన కక్షిదారుడు వెంటనే బ్యాన్‌చేయాలని కోరారు. ఈనెల 22వతేదీ అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట నిర్మాణంలో ఉన్న మందిరంలో ప్రతిష్టచేయ నున్నారు. ప్రధానిమోడీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ల ఆధ్వర్యంలో ఈప్రాణప్రతిష్ట జరుగు తున్నది. వాస్తవానికి పుష్యమాసంలో ఎలాంటి శుభకార్యక్రమాలు, విగ్రహప్రతిష్ట వంటివిచేయరని, దేవాలయం ఇప్పటికీ అసంపూర్తిగానే నిర్మాణంలో ఉందని, అసంపూర్తి దేవాలయంలో ఎలాంటి విగ్రహాలను ప్రతిష్టచేయకూడదని పిటిషనర్ వాదించారు. ప్రాణప్రతిష్ట కార్యక్రమం సనాతన ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. బిజెపి ఈకార్యక్రమాన్ని ఎన్నికల ప్రయోజనాలకోసం వచ్చే లోక్‌సభ ఎన్నికలకోసం మాత్రమే బిజెపి కార్యక్ర మంగా నిర్వహిస్తోందని పిటిషనర్ స్పష్టంచేసారు. అలాగే జగద్గురువులయిన శంకరాచార్యులు వంటి వారే ఈ కార్యక్రమానికి హాజరుకాబోమని స్పష్టం చేసారంటే ఈ ఘడియలను పరిశీలించాలని కోరారు. అందువల్లనే ఇపువు విపక్షాలు హాజరుకాక పోయినా ఆశ్చర్యం లేదన్నారు. సనాతనధర్మ మార్గదర్శకులు శంకరాచార్యులే అభ్యంతరాలు చెపితే పట్టించుకోలేదని రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లోత్ అన్నారు. శంకరాచార్య హాజరు కాకుంటే ఆకార్యక్రమానికి ప్రాధాన్యతే ఉండదని అన్నారు. పూరికి చెందిన శంకరాచార్య స్వామి నిశ్చలానంద్ సరస్వతి మహరాజ్ మాట్లాడుతూ మందిరంలో కీలకమైన విగ్రహప్రాణప్రతిష్ట సనాతన ధర్మానికి అనుగుణంగా లేదన్నారు. ప్రతిష్టలకు పోయే సమయం కాదని, సనాతన ధర్మాన్ని పాటిం చాలని అన్నారు.

మరోపక్క అయోధ్యలో ప్రాణప్రతిష్టకు సంబం ధించిన వేదక్రతువులు మంగళవారంనుంచే ప్రారంభం అయ్యాయి. ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ఈనెల 23నుంచే రామ్ మందిరంలో ప్రజలందరికీ దర్శనం ప్రారంభిస్తా మన్నారు. ప్రాణప్రతిష్టను మధ్యాహ్నం ఒంటిగంట కల్లా పూర్తిచేస్తారు. నేపాల్‌లోని జనక్‌పురి నుంచి వెయ్యి గంపల్లో బహుమతులు అందాయి. మిథిలా నగరంనుంచి కూడా అదేస్థాయిలో వచ్చాయి. ఇక 20,21 తేదీల్లో ఎలాంటి దర్శనాలుండవని చంపత్‌రాయ్‌చెప్పారు.

## ప్రాణ ప్రతిష్ఠకు ఇప్పుడు రాను..

### -శరద్ పవార్



**ముంబై, జనవరి 17:** అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ హాజరుకావడం లేదు. తనకు అందిన ఆహ్వానంపై రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు బదులిస్తూ లేఖ రాశారు. తర్వాత దర్శనానికి వస్తానని పేర్కొన్నారు. 'జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన తర్వాత దర్శనానికి వస్తాను. అప్పుడు దర్శనం సులభంగా ఉంటుంది. అంతేకాకుండా అప్పటికి రామ మందిరం నిర్మాణ పనులు కూడా పూర్తవుతాయి' అని ట్రస్టుకు పవార్ వెల్లడించారు. ఇంతకుముందు కాంగ్రెస్ కూడా ఇదే విధంగా స్పందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన విషయం విదితమే. ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న వారు, దానిని బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించిన విషయం విదితమే. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నార డు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## బంగళా ఖాళీ చేస్తారా? చేయించమంటారా?

### టిఎంసి నేత మొయిత్రాకు కేంద్రం నోటీసులు



**కోల్‌కతా, జనవరి 17:** తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రాపై కేంద్రం సీరియస్ అయింది. ఆమె పార్లమెంట్ సభ్యత్వంపై వేటు పడడంతో ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలంటూ పలుమార్లు నోటీసులు పంపినా ఎంపి పట్టించుకోకపోవడంతో మరో నోటీసు పంపింది. ప్రభుత్వం ఇచ్చిన బంగళాను మీ అంతట మీరు ఖాళీ చేస్తే మంచిది. లేదంటే బల వంతంగా ఖాళీ చేయించాల్సి ఉంటుందంటూ తాజా నోటీసుల్లో పేర్కొంది. వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేసి అప్పగించాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై మహువా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై ఇప్పటికే హైకో ర్టును ఆశ్రయించగా ప్రస్తుతానికి అదే బంగళాలో ఉండేందుకు అనుమతించాలంటూ అధికారులను రిక్వెస్ట్ చేసుకోవాలంటూ కోర్టు సూచించింది. తాజా నోటీసులపై మొయిత్రా మరోమారు హైకోర్టుకు వెళ్లింది. బెంగాల్‌కు చెందిన మహువా మొయిత్రా టిఎంసి టికెట్‌పై పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. అయితే పార్లమెంట్ సభ్యులకు ఇచ్చే లాగిన్ వివరాలను తన స్నేహితుడితో పంచుకుందని, లోక్‌సభలో పలుప్రశ్నలు అడిగేందుకుఆమె డబ్బులు తీసుకుందని ఆరోపణలు వచ్చాయి. ప్రాథమిక ఆధారాలు పరిశీలించిన పార్లమెంట్ ఈ విషయంపై విచారణకు ఓ కమిటీని నియ మించింది.

కమిటీ అందించిన రిపోర్టు ఆధారంగా మొయిత్రా కూడా ప్రస్తుతం ప్రభుత్వ బంగళాలోనే ఉంటు న్నారు. అయితే ఆమె సభ్యత్వంపై వేటు పడటంతో వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్లమెంట్ సభ్యత్వంపై విధించిన సస్పెన్షన్ వేటుపై మొయిత్రా న్యాయ పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో తాను అదే బంగళాలో ఉండేందుకు అనుమతించేలా ఆదేశించా లని తాజాగా మొయిత్రా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

## కేరళలో నటుడు సురేష్‌గోపి కుమార్తె వివాహానికి హాజరైన ప్రధాని



బుధవారం గురవాయూర్ ఆలయంలో సురేష్‌గోపీ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోడీ

**తిరువనంతపురం, జనవరి 17:** మలయాళ నటుడు, బిజెపి నేత సురేశ్‌గోపి కుమార్తె వివాహా నికి ప్రధాని మోడీ హాజరయ్యారు. కేరళ పర్యట నలో ఉన్న ఆయన కొచ్చిలో రోడ్ షో చేపట్టిన అనంతరం త్రిసూర్ వచ్చారు. గురువాయూర్ ఆలయంలో కొత్త జంటను ఆశీర్వదించి వారిద్దరికీ వరమాలలు అందించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మీడియాలో దర్శనమిచ్చాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మాట్లాడిన మోడీ. వారితో ఫొటోలు తీసుకున్నారు. ఈ వేడుకలో మోహన్‌లాల్, మమ్ముట్టి తదితర మలయాళ నటులు సందడిచేశారు. వారితోనూ ప్రధాని ముచ్చ టించారు. అలాగే మరో 30 జంటలను ఆశీర్వదిం చారు. వధువు భాగ్య సురేష్, సురేష్ గోపి పెద్ద కుమార్తె. ఇదిలా ఉండగా బుధవారం ప్రధాని గురు వాయూర్ ఆలయంలో పూజలు చేశారు. ప్రతి భారతీయుడి సుఖ సంతోషాల కోసం పూజలు చేసినట్లు వెల్లడించారు.



కేరళ సూపర్‌స్టార్స్ మమ్ముట్టి, మోహన్‌లాల్‌తో ప్రధాని మోడీ

## ఇజ్రాయెల్‌లో ఉద్యోగాలకోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్

**జలంధర్,జనవరి 17:** ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. దేశంలో నిరుద్యోగ సమస్యపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది పాలస్తీనాకు చెందిన గాజాలోని హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో కార్మికుల కొరత ఏర్పడింది. ఈ నేప థ్యంలో భారతీయులను కార్మికులుగా నియమించు కునేందుకు కేంద్ర ప్రభుత్వం,ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం జరిగింది.

కాగా, ఇజ్రాయెల్‌కు చెందిన అధికారులు హర్యానా లోని రోహతక్‌లో రిక్రూట్ మెంట్‌డ్రైవ్ నిర్వహి స్తున్నారు. నిర్మాణం, పెయిం టింగ్, వ్యవసాయం తదితర రంగాల్లో ఉద్యోగాల కోసం ఆరు రోజుల పాటు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగనుంది. సుమారు పదివేలనుంచి 30వేల మంది కార్మికుల నియామకం జరగనున్నట్లు తెలు స్తుంది. ఇజ్రా యెల్‌లో పనికోసం ఎంపికైనవారికి రూ.1,34, 000వరకు చెల్లించనున్నారు.

## ఫెడరల్ హౌసింగ్ స్కీం కొనసాగింపు!

### గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మానసపుత్రిక పథకమైన ఫెడరల్ హౌసింగ్ స్కీంను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకోసం వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో దీనిని పొడిగించడంతో పాటు లోకాస్ట్ హౌసింగ్ లోన్స్‌కు అందుబాటులో ఉన్న సబ్సిడీలను పెంచాలని భావిస్తోంది. సార్వత్రికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంత బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇందులో తక్కువ ధర గృహాలకు కేటాయింపులను 15 శాతాకిని పైగా పెంచి ట్రిలియన్ రూపాయలకు పెంచనున్నట్లు దీనితో సంబంధం ఉన్న ముగ్గురు విశ్వసనీయ వ్యక్తుల ద్వారా తెలిసింది. 2023-24లో ఈ కేటాయింపులు 790 బిలియన్ రూపాయలుగా ఉండగా ఈ బడ్జెట్‌లో అవి ట్రిలియన్ రూపా యలకు చేరుకోనున్నాయి.

140కోట్లకు పైగా జనాబా ఉన్న భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 15 లక్షల గృహాలకు పైగా తక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం అంచనావేస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్య రెండింతలు అవుతుందని అంచనా. ఈ యేడాది మే చివర్లో ఎన్నికలు ఎదుర్కోబోతున్న ప్రధాని మోడీ 2015లో అందరికి ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు.



## గంగులు కుటుంబానికి జరిగిన దారుణం విని చలించిపోయా: చంద్రబాబు

**అమరావతి, జనవరి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా , చిట్టంపాడుకు చెందిన గంగులు కుటుంబానికి జరిగిన దారుణం విని చలించిపోయానని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. తీవ్ర అనారోగ్యం పాలైన బాలింతను, ఆరునెలల చిన్నారిని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు 5 కి.మీ. డోలీపై మోసుకురావాల్సి రావటం దురదృష్ట కరమని పేర్కొన్నారు. ఇలాంటి దుస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో గతంలోఫీడర్ అంబులెన్స్‌లు తెచ్చామని తెలిపారు.. ఇపుడు వాటిని పక్కన పడేసి గిరిజనుల ప్రాణాలతో చెలగాట మాడు తున్నారని అన్నారు. తల్లీ,బిడ్డ చనిపోవ టానికి ప్రభుత్వ అలసత్వం కాదా? అని ప్రశ్నించారు. కనీసం మనిషి చనిపోయాక కూడ ప్రభుత్వం కని కరించకపోతే ఎలా? అని అన్నారు.. మృతదేహాన్ని తీసుకువెళ్లటానికి ఒక అంబులెన్స్ కూడ ఏర్పాటు చేయలేరా? అని నిలదీశారు.. ఏమై పోయాయి అంబులెన్సులు? పుట్టెడు దు:ఖంలో భార్య మృతదేహాన్నిబైక్ మీద తీసుకువెళ్లాల్సి రావటం ఎంత దయనీయం? అని పేర్కొన్నారు.. ఎంత బాధాకరం? అని అన్నారు. గిరిజనులకు ఎందుకీ దుస్థితి అని పేరొ ్కన్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, ఘటనపై విచారణ జరిపించాలన్నారు. ఆ గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. చిట్టంపాడుకు రోడ్డు నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలన్నారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అంబేద్కర్ పేరును అడ్డుపెట్టుకుని వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.వందల కోట్ల దోపిడీ

## హైదరాబాద్‌లో విగ్రహానికి రూ.150కోట్ల ఖర్చయితే విజయవాడలో విగ్రహానికి రూ.400 కోట్లు లెక్కచూపడం దోపిడీ కాదా?

### - శాఖమూరులో అంబేద్కర్ స్మృతివనాన్ని పరిశీలించిన టిడిపి నేతలు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య

**అమరావతి, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తుళ్లూరు మండలం శాఖమూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం రాజధాని ప్రాంతంలో ఏర్పాటుచేయటం కోసం నారా చంద్రబాబు నాయుడు కేటాయించిన ప్రాంతాన్ని పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య



శాఖమూరులో అంబేద్కర్ స్మృతివనం ప్రాంతాన్ని పరిశీలించిన టిడిపి నేతలు

బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా దొంగిలించబడిన విగ్రహాలు, స్మృతివనం ప్రాజెక్ట నిర్వీర్యం ప్రాంతాలను పరిశీలించారు.మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడారు.. అంబేద్కర్ పేరును అడ్డుపెట్టుకుని వందల కోట్ల రూపాయల దోపిడీకి వైకాపా ప్రభుత్వం తెరలేపిందన్నారు. హైదరాబాద్‌లో రూ.150కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటైతే, అలాంటి విగ్రహానికి ఎపిలో రూ.400 కోట్లు ఖర్చుచూపటం దోపిడీ కాక మరేంటి? అని ప్రశ్నించారు.. తెలుగుదేశం ప్రభుత్వం రూ.137 కోట్లతో 125 అడుగుల ఎత్తు విగ్రహంతో నిర్మించ తలపెట్టిన స్మృతివనాన్ని నాశనంచేశారన్నారు.. రూ.,36కోట్లతో 26శాతం పనులుకూడా తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు కంటే చిన్నది వైకాపా ప్రభుత్వం చేపట్టి రూ.400కోట్లు ఖర్చు చూపడమేంటని ప్రశ్నించారు.. ప్రభుత్వ కనుసన్నల్లోనే అంబేద్కర్ విగ్రహాలు దోపిడీకి గురయ్యాయని అన్నారు. నాడు అంబేద్కర్ స్మృతివనం కోసం రూ.36కోట్లు ఖర్చుపెట్టామని, 26శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు.. ఫౌండేషన్ పనులు మొత్తం అయి పోయిందన్నారు... దానికి సంబంధించిన అంబేద్కర్ నమూనా విగ్రహాలు 7 పెట్టటం జరిగిందన్నారు. అందులో ఆరు విగ్రహాలు దొంగిలించుకు పోయారన్నారు. ఒక విగ్రహం మాత్రమే మిగిలిఉందన్నారు.. తాజాగా విజయవాడలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించబోతున్నారని చాలా గొప్పగా చెబుతున్నారని అన్నారు.. నాడుఅంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా చంద్రబాబునాయుడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ గొప్పతనాన్ని శ్లాఘిస్తూ ప్రతిఒక్కరూ కొనియాడారని అన్నారు. ఆరోజు జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించి బయటకు వెళ్లిపోయారన్నారు. నాడు తీసుకునే నిర్ణయం రాజధానులు 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ఇండోర్, అవుట్‌డోర్ బుద్ధిష్ట కేంద్రం పదివేల పుస్తకాలతో ఒక లైబ్రరీ అదేవిధంగా మ్యూజియం ఏర్పాటుచేయాలని 20 ఎకరాలను చంద్రబాబునాయుడు కేటాయించారని గుర్తుచేశారు. ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అమరావతిని ఏ విధంగా నిర్లక్ష్యంగా చంపేశారో,,అదేవిధంగా అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టునుకూడ చంపేసి విజయవాడలో విగ్రహం పెడుతున్నారని చెబుతూ వస్తున్నారని అన్నారు. నాడు అంబేద్కర్ పేరుమీద ఆయనకు ఎంత ప్రేమ ఉంటే ..చంద్రబాబు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్య పేర్లు జగన్ విదేశీ విద్యగా ఏరు మార్చారన్నారు. ఇంతకంటే సిగ్గుమాలిన చర్య ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ, అమరావతిని చంపేసినట్టే అంబేద్కర్ స్మృతివనాన్ని జగన్‌రెడ్డి చంపేశారన్నారు. గత 5ఏళ్లలో దళితులపట్ల జగన్‌రెడ్డి చేసిన పాపాలు ఎప్పటికీ పోవని అన్నారు. జగన్‌రెడ్డికి అంబేద్కర్, రాజ్యాంగం పైనా ఏమాత్రం చిత్తశుద్ధి గౌరవం లేదన్నారు. కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గం ఇన్‌చార్జి సేవల దేవాదత్తు, పార్టీ నాయకులు పిల్లి మద్దిరాల మ్యాని, పిల్లి మాణిక్యరావు, దేవతోటి నాగరాజు, సుశీలరావు, కోడూరి అఖిల్, మైనర్‌బాబు, బత్తుల హరిదాసు, పులి చిన్నా, కారంగి అనిల్, సాపాటి సత్యం, ఆదాము, బలరామ్, మాణిక్యం పార్టీ నాయకులు, దళిత నేతలు పాల్గొన్నారు.



సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మకు అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మ సేవలో తరిస్తున్న ప్రముఖులు

**ఇంద్రకీలాద్రి, జనవరి 16, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మను బుధవారం మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలుపలికారు. అలాగే ద్విసహస్ర అవధాని (సంస్కృతం, తెలుగు) బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ దుర్గమ్మను దర్శించు కున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి వేదాశీర్వచనాలను వేదపండితులు అందించారు. శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేశారు.

- **నిత్యాన్నప్రసాదానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి చెన్నైకు చెందిన కెవి ప్రసాద్‌రెడ్డి రు.1లక్ష ను విరాళంగా బుధవారం అందజేశారు. అలాగే విజయవాడకు చెందిన డి శోభన్‌బాబు మరియు కుటుంబసభ్యులు రు.1,01,116లను విరాంగా అధికారులకు అందజేశారు.

దాతలకు దుర్గమ్మ దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమెం టోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.

## పవన్ కల్యాణ్‌ను కొడుకు పెళ్లికి స్వయంగా ఆహ్వానించిన పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల హైదారాబాద్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను స్వయంగా ఆయన ఇంటికి వెళ్ళి తన కుమారుని పెళ్ళికి ఆహ్వానించారు.తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి హాజరు కావాలంటూ శుభలేఖను అందించారు.ఈ సందర్భంగా కాబోయే నూతన జంట వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారు.ఏపీ పీసీసీ చీఫ్ నియమితురాలైన షర్మిలకు ఈ సందర్భంగా పవన్ పుష్ప గుచ్ఛం అందించారు.అయితే వీరిద్దరి మధ్య కేవలం వ్యక్తిగత అంశాలు తప్పించి, రాజకీయాల ప్రస్తావన రాలేదంటున్నారు.షర్మిల తన కుమారుని వివాహానికి స్వయంగా ఇంటికి వచ్చి ఆహ్వానించడం పట్ల పవన్ ఆమెకు ధన్యవాదాలు తెలిపినట్లు సమాచారం,.తప్పకుండా వివాహానికి హాజరవు తానని ఆయన ఆమె తెలిపినట్లు సమాచారం.

## గ్రామ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీ - ఫలితాలు విడుదల

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పశుసంవర్ధకశాఖలో సహాయకుల పోస్టుల రాత పరీక్ష ఫలితాలు బుధవారం అందుబాటులోకి వచ్చాయి,సీఎం జగన్ ఈ ఫలితాలను లాంఛనంగా విడుదల చేసారు.ఈ ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ీఎఆప్వా రిక్రూట్‌మెంట్ ఆప్టోలైన్ అనే వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు,గ్రామ సచివాలయాలకు అనుబంధంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 1896 గ్రామ పశుసంవర్ధక సహాయకులు(వీఏహెచ్‌ఏ) పోస్టుల భర్తీకి పశుపంవర్ధక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.గత ఏడాది డిసెంబర్ 31 కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించింది.ఈ పోటీలకు ఎంపికైన వారి ఫలితాలు ఇప్పుడు విడుదల చేసింది.ఎంపికైన వారికి రెండేళ్ళ పాటు ప్రొబేషన్ పిరియడ్ ఉంటుంది.ఈ కాలంలో రూ.15వేలు కన్సాలిడేషన్ పే ఇస్తారు.అటుతరువాత వారికి రూ.22,460 వేతనాన్ని అందజేస్తారు.

జిల్లాల వారిగా అనంతపురం 473,చిత్తూరు 100,కర్నూలు 252,వైఎస్సార్ 210, నెల్లూరు 143, ప్రకాశం 177,గుంటూరు 229, కృష్ణా 120, పశ్చిమగోదావరి 102, తూర్పుగోదావరి 15, విశాఖపట్టణం 28, విజయనగరం 13, శ్రీకాకుళం 34 పోస్టులకు గ్రామ పశుసంవర్ధక సహాయకులు (వీఏహెచ్‌ఏ) పోస్టులను భర్తీ చేస్తోంది.

## పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి సిఎం కార్యాలయం నుంచి పిలుపు?



**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి తాడేపల్లిలోని సీఎం కార్యాలయం నుంచి బుదవారం పిలుపు వచ్చినట్లు తెలియవచ్చింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి పిలుపు రావడంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ విషయం మార్పులు చేర్పులు చేసేందుకే చేశారా.. లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తె లియాల్సి ఉంది. ఇటీవల పుట్టపర్తి వైసీపీ నాయకుడు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాఉడతూ. ఎమ్మెల్యే శ్రీదర్‌రెడ్డిపైన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేను మార్చకపోతే వచ్చే ఎన్నికల్లో గెలుపు కష్టమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా అసమ్మతి నాయకులు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డితో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చి రెండు మూడు రోజులు కాకముందే పుట్టపర్తి ఎమ్మెల్యేకు సీఎం కార్యాలయం నుంచి పిలుపురావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగామారింది.

## తెలుగుదేశంలో టికెట్ల విషయాన్ని చంద్రబాబు త్వరగా తేల్చాలి

### - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ శాసనసభ్యులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పెద్దవడుగూరు మండలంలో బస్సు యాత్ర ప్రారంభించారు. తాడిపత్రి పట్టణంలోని జెసి కార్యాలయం నుంచి కాన్వాయ్‌తో పెద్దవడుగూరు మండలానికి చేరుకున్నారు. కిష్టిపాడు, లక్ష్మంపల్లి, పెద్దవడుగూరులో ప్రదర్శన నిర్వహించారు. పెద్దవడుగూరు మండలంలోని మిడుతూరు వద్ద డాబా వద్దకు చేరుకుని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి, బస్సు యాత్రను ప్రారంభించారు. 18వ తేదిన కొండూరు, వీరనపల్లి, నాగలాపల్లి, కొట్టాలపల్లి, 19న గోపురాజుపల్లి, మురికితాళ్ల, చిత్రచేడు గ్రామాల్లో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ విధంగా వివిధ గ్రామాల్లో బస్సు యాత్రను చేపట్టనున్నారు. మొదటి రోజు జరిగిన కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రినియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు., ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేజెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరుపున రాబోయే ఎన్నికల్లో ఎవరిని బరిలో దింపుతారో అన్నది అభ్యర్థులు ఎవరన్నది తమ నేత చంద్రబాబునాయుడు త్వరగా తేల్చాలని అభిప్రాయ పడ్డారు. అభ్యర్థులు ఎవరన్నది త్వరగా తేల్చితే.. జనంలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. చివరి నిమిషంలో టికెట్టు వచ్చినా చంద్రబాబును చూసి ఓట్లు వేస్తారు. తాము గెలిచిపోతామన్న ఊహల్లో చాలా మంది టిడిపి నేతలు ఉన్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎంత మంది జనాల్లో తిరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి కొన్ని స్థానాల్లో మార్పులు చేయడం, కొత్తవారికి అవకాశం ఇవ్వడం, ఏదో విధంగా అభ్యర్థులను ప్రకటిస్తూ జనాల్లోకి పంపుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా త్వరగా టికెట్లను ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పులుల మృతి కేసులో నలుగురు అధికారుల సస్పెన్షన్

### మరికొందరిపైనా వేటు పడే అవకాశం

### నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న అధికారులు



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రెండు పెద్ద పులుల మృతి ఘటనలో నలుగురు అటవీ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పులులు మృతి చెందిన సమాచారాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు చేర్చడంలో నిర్లక్ష్యంతో పాటు ఘటనను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించారన్న ఆరోపణలతో వీరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈనెల 6, 8వ తేదీల్లో రెండు పులులు కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో మృతిచెందిన తరువాత అటవీ శాఖ చీఫ్ డోబ్రియాల్ రంగంలో దిగి పరిస్థితిని సమీక్షించారు. పులుల మృతికి ప్రధానంగా సిబ్బంది నిర్లక్ష్యం ఉందని గమనించారు. ఈ ఘటనలో బాధ్యులుగా గుర్తించిన అటవీ శాఖ డివిజనల్ అధికారి వేణుబాబు, ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్, కాగజ్ నగర్ సెక్షన్ ఆఫీసర్ పోశెట్టి, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్‌లను సస్పెండ్ చేశారు. మరికొందరి నిర్లక్ష్యం కూడా ఉందని గుర్తించిన అధికారులు మరిన్ని వివరాలు సేకరించే యత్నంలో ఉన్నారు. పులులు మృతి చెందిన వెంటనే వీరిని సస్పెండ్ చేయడానికి నిర్ణయించినప్పటికీ పులుల గాలింపు, కేసు దర్యాప్తులో సమస్యలు తలెత్తకుండా ఆగినట్లు సమాచారం. ఉన్నతాధికారులు సంఘటనా స్థలికి వెళ్లే వరకు కూడా పులులు స్థానికత కోసం జరిగిన పోరాటంలో మృతి చెందినట్లు ప్రచారం జరిగింది. అయితే అధికారులు స్వయంగా జరిపిన దర్యాప్తులో 8వ తేదీన మృతి చెందిన పులి మెడకు ఇనుప ఉచ్చును గుర్తించడమే కాకుండా సమీపంలో పడి ఉన్నపశువు కళేబరం వద్ద కొన్ని ఈగలు మృతి చెంది ఉండటాన్ని గమనించారు. దీనితో పులులకు విషప్రయోగం జరిగిందని నిర్ధారించారు. మృతి చెందిన పశువు యజమాని కోవ గంగుతో పాటు, ఆత్రం జలపతిలను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. అనంతరం కోర్టు అనుమతితో తమ కస్టడీలో తీసుకుని విచారణ కొనసాగించారు. 11యేళ్ల బాలుడి ప్రమేయం కూడా ఉందని గుర్తించినప్పటికీ మైనర్ కావడంతో తల్లిదండ్రుల బైండోవర్‌తో వదిలిపెట్టారు. నిందితులు వాంకిడి మండలం వెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రెంరీట్ గ్రామానికి చెందిన వారు. అనంతరం జరిపిన దర్యాప్తులో ఆరుగురు వ్యక్తులకు ఈ ఘటనతో ప్రమేయం ఉందని గుర్తించారు. అనుమానితులను అదుపులో తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. విషం పూసిన పశుమాంసాన్ని మూడు పులులు తిన్నట్లు వీడియోలు లభించాయి. అప్పటి నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చివరకు శనివారం 73వ క్యాంపు సిబ్బందికి కే14 పులి పాదముద్రలు, 51 క్యాంపు సిబ్బందికి కే16, 17పులులు ట్రాప్ కెమెరాలో తారసపడ్డాయి. ఆసీఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలోని ఒక రైతుకు పత్తి చేనులో పులి కనిపించింది. అయితే పులుల వ్యవహారం అటు అటవీ శాఖలోను ఇటు గిరిజనల్లోను చిచ్చు రేపింది. ఇద్దరు గిరిజనులను అరెస్ట్ చేయడంపై మానవహక్కుల వేదిక నిరసన వ్యక్తం చేసింది. గంగుకు చెందిన ఆవు నెల రోజుల క్రితమే ఆటవీ ప్రాంతంలో తప్పిపోయిందని, అప్పటి నుంచి దాని కోసం గాలిస్తూనే ఉన్నారని వేదిక ప్రతినిధులు చెప్పారు. అయితే అనూహ్యంగా పశువు చనిపోవడం, దాని మాంసం తిన్న పులులు కూడా మృత్యువాత పడటం జరిగిందని, ఈ ఘటనలో అమాయకులైన గిరిజనులను బాధ్యులు చేసి జైలుకు పంపడం సరికాదని వారు ఆరోపిస్తున్నారు. కాగా పెద్దపులుల మృతిపై అటవీ శాఖ, వైల్డ్‌లైఫ్ సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో పెద్దపులుల సంచారం కనిపిస్తోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలలోకి వెళుతున్నాయి. కాగజ్‌నగర్ కారిడార్‌లో 400 వరకు గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం పులుల సంచారం పెరగడంతో ఈ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు పెద్దపులుల వల్ల సమస్యలు పెరిగాయి. ఒకపక్క పులులు గిరిజనులపైనా, పశువులపైనా దాడులు చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తమ సమస్యలను పట్టించుకోకుండా పులుల పరిరక్షణ మాత్రమే తమ బాధ్యత అన్నట్లు వ్యవహరించి గిరిజనులపై కేసులు పెట్టడం సరికాదని మానవ హక్కుల వేదిక విచారం వ్యక్తం చేస్తోంది. పులులను రక్షించడంతో పాటు గిరిజనుల సమస్యను కూడా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## తెలంగాణకు మరో ఆరుగురు ఐపిఎస్‌లు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ తెలంగాణకు ఆరుగురు ఐపిఎస్ అధికారులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఎపికి ముగ్గురు ఐపిఎస్‌లను కేటాయించింది. తెలంగాణకు పదిమంది ఐపిఎస్‌లను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కోరడం తెలిసిందే. జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న వారిలో పదిమంది ఐపిఎస్ అధికారులను ఈ ఏడాది తెలంగాణకు కేటాయిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ప్రస్తుతం కేంద్రం ఆరుగురు యువ ఐపిఎస్‌లను రాష్ట్రానికి కేటాయించింది. తెలంగాణకు కేటాయించబడిన వారిలో ఆయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయిని వున్నారు. ఎపికి కేటాయించిన వారి పేర్లు వెల్లడి కాలేదు. వీరంతా ప్రస్తుతం పోలీసు అకాడమిలో శిక్షణలో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్ చివరన జరిగే దీక్షాంత్ పరేడ్ తరువాత విధుల్లో చేరనున్నారు.

## లక్షల మంది రైతుల భూ హక్కుల సమస్య

### అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం

### సిసిఎల్‌ఏలో మరో సమావేశం నిర్వహిస్తాం

### గత యుపిఎ ప్రభుత్వ ప్రతిపాదనలపై పరిశీలిస్తాం

### ధరణి సమస్యలపై సచివాలయంలో కమిటీ రెండో సమావేశం: కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** ధరణి కీలక అంశమనీ, ఇది లక్షల మంది రైతుల భూమి హక్కుల సమస్య అని ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సమావేశం అభిప్రాయపడింది. ఈ పోర్టల్ అనేక సమస్యలను తెచ్చి పెట్టిందనీ, వీటిన్నంటిని పరిష్కరించాల్సిన పెద్ద బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు... పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటి రెండో సమావేశం బుధవారం తెలంగాణ సచివాలయంలో జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోదండరెడ్డి మాట్లాడుతూ 2023 డిసెంబర్ నాటికి ధరణి తీసుకువచ్చి ఆరు సంవత్సరాలు పూర్తి అయ్యిందనీ, ఈ పోర్టల్‌లో లోపాలపై ప్రధానంగా చర్చించామన్నారు. ఒక్కొక్క సమస్యపై చర్చించుకుంటూ వస్తా మన్నారు. వచ్చే సోమవారం సిసిఎల్‌ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ లోపాల కారణంగా రైతులకు అనేక సమస్యలను తెచ్చిపెట్టిందని స్పష్టం చేశారు. సిసిఎల్‌ఏ కమి షనర్ కమిటీకి పూర్తిసమాచారం అందజేశారనీ, ఈరోజు కీలక అంశాలపైచర్చించామన్నారు. ధరణ కమిటి రెండో సమావేశంలో కీలక అంశాలపై చర్చలు జరిపిందన్నారు. అసలైన పని ఇప్పటి నుంచే ప్రారంభం కాబోతున్నదనీ, తొందరపాటు వల్ల ఏదైనా తప్పు జరిగితే ఇబ్బందేనని వ్యాఖ్యానించారు. అందుకే అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా తమ కమిటీ పని చేస్తుందనీ, ఆనాటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపోజల్స్‌ను అమలు చేసే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ధరణి కమిటీ సభ్యుడు సునీల్ మాట్లాడుతూ సోమవారం పూర్తి స్థాయి సమావేశం సిసిఎల్‌ఏలో జరుగుతుందనీ, ఆ సమావేశంలో చాలా వరకు సమస్యలను పరిష్కారం కనుక్కుంటామని చెప్పారు. ధరణి కమిటీ సభ్యులు అధికారులను సమాచారం కోరగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## తెలంగాణ సాంస్కృతిక శాఖపై సర్కార్ నజర్

### సుదీర్ఘకాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న అధికారి

### తెలంగాణ కళాకారులకు మొండి చేయి,

### అవినీతి ఆరోపణలతో బదలీకి రంగం సిద్ధం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న ఉద్యోగులకు స్థాన చలనం కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖపై దృష్టి సారించినట్లు సమాచారం. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ పెద్దల అండదండలతో బదిలీ లేకుండా ఒకే స్థానంలో ఉన్న అధికారుల బదిలీకి రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అధికారి బదిలీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. సాంస్కృతిక శాఖకు కేంద్రమైన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలను తెలంగాణకు చెందిన కళాకారులకు కాకుండా కేవలం ఆంధ్ర ప్రాంత కళాకారులకే కార్యక్రమాలు చేసుకోవడానికి అనుమతిస్తున్నాడని సదరు అధికారిపై గతంలో పలుమార్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు కళా ప్రదర్శనలకు తనకు తెలిసిన వారికైతే రవీంద్రభారతి వేదికను వెంటనే అనుమతి మంజూరు చేస్తాడనీ, తనకు తెలియని వారైతే నెలలతరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రవీంద్రభారతితో ఎలాంటి సంబంధం లేనప్పటికీ సినీవారం పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. భాషా సాంస్కృతిక శాఖ పదవిని అడ్డు పెట్టుకుని అనేక మంది సినీ ప్రముఖులతో పరిచయాలు ఏర్పరచుకుని ప్రభుత్వ సొమ్ముతో ముద్రించిన పుస్తకాలను నచ్చిన వారికి ఉచితంగా పంపిణీ చేసి వారి మన్ననలు పొందుతాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రశ్నించిన తమను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ అధికారి అవినీతి ఆరోపణలపై ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గత ప్రభుత్వంలోని పెద్దలతో ఉన్న సాన్నిహిత్యంతో ఎలాంటి చర్యలు లేకుండా బయటపడ్డారని సమాచారం. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొందరు ఆయన వ్యవహారంపై మరోమారు ఫిర్యాదు చేయగా సదరు అధికారి బదిలీకి రంగం సిద్ధమైనట్లు తెలిసింది.

## ప్రజాభవన్ వద్ద కారు ప్రమాదం

### మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కేసు, లుకవుట్ నోటీసులు జారీ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రజా భవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ పై పంజాగుట్ట పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. గత నెల 23వ తేదీన ప్రజా భవన్ వద్ద అర్ధరాత్రి సమయంలో సాహిల్ కారులో వేగంగా వస్తూ అక్కడి బారికేడ్లను ఢీకొట్టి వాటిని ధ్వంసం చేయడం సంచలనం రేపడం తెలిసిందే. ప్రమాదం జరిగిన వెంటనే పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సాహిల్‌తో పాటు కారులో వున్న వారిని స్టేషన్‌కు తరలించిన తరువాత కారును నడిపిన సాహిల్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పంపగా అక్కడి నుంచి సాహిల్ పారిపోయి తనకు బదులు తన డ్రైవర్‌ను పంపి తానే కారును నడిపినట్లు అబద్ధం ఆడించడం విదితమే. ఈ కేసులో సాహిల్‌కు బదులు అతని డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ వ్యవహారం అంతా అక్కడి సిసి టివిల్లో నమోదవడంతో ఇదికాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేసి ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌కు తాఖీదులు జారీ చేశారు. దీని తరువాత ఈ కేసులో సాహిల్‌ను ఎ1గా చేర్చగా ఈలోపే సాహిల్ దుబాయ్‌కు పారిపోయాడు. అయితే గత నెల 24వ తేదీన దుబాయ్ పారిపోయిన సాహిల్ తిరిగి రాకపోవడంతో అతనిపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. దీని తరువాత సాహిల్ పై నమోదైన కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా చూడాలని షకీల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తన కుమారుడికి ముందస్తు బెయిల్ పొందారు. దీనిపై కోర్టు లో ఓవైపు విచారణ సాగుతుండగానే షకీల్‌పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులను మభ్య పెట్టినందుకు షకీల్‌పై కేసు నమోదయ్యింది.

అయితే షకీల్ ఆచూకీ తెలియక పోవడంతో ఆయనపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కాగా ఇదేకేసులో 10 మంది నిందితులు వుండగా ఇద్దరి ఆచూకీ లేకపోవడంతో వారిపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు.



బుధవారం సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం

## ప్రాజెక్టులు కుంగడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనం

### వేలకోట్ల రూపాయల ప్రజాధనం వృధా
### కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లించక తప్పదు
### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం గొప్పలు చెబుతూ నిర్మించిన మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు వంద యేండ్లు ఉండాల్సినయి మూడు న్నర యేండ్లకే ముచ్చటగా కుంగిపోవడం విడ్డూ రంగా ఉందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం అన్నారు. బుధవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు కుంగిపోవడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనమని వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లింక తప్పద న్నారు. సిద్దిపేట జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టుల భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిం చలేద న్నారు. మల్లన్నసాగర్ 50 టిఎంసిలకు నిర్మింప జేస్తే ఆ రోజుల్లో ఇంజనీర్లు, ఉద్యమకారులు, జాతీయ సంస్థకు చెందిన భూగర్భ శాస్త్రజ్ఞులు వ్యతిరేకించారని ఆప్రాంతంలో పగుళ్లు ఉన్నాయని చెప్పారని గుర్తు చేశారు. అయినప్పటికి కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. భవిష్యత్‌లో ఏదైనా విపత్తు జరిగితే ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అందుకు కారణం కెసిఆర్ కుటుంబ మేనని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో చేసినటు వంటి దోపిడీని క్షుణంగా పరిశీలించి చట్టబద్దమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరి పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దన్నారు. త్వరలోనే విచారణ ప్రారంభించే అవకాశం ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఎంపి ఎన్నికల్లో టిజెఎస్‌కు సీట్ల అనే విషయంపై చర్చించలేదన్నారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విశ్రాంత ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కోదండరాంకు తెలంగాణ ఉద్యమ నాయ కులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తెలం గాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ జన సమితి నాయకులు ఏ.బాపురావు, సూపర్ ప్రవీణ్, స్వామి, కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, ప్రవీణ్‌కుమార్, మల్లారెడ్డి, అశోక్‌కుమార్, మధు సూదన్‌రెడ్డి, సిపిఐ నాయకులు బన్సీలాల్, ఎస్సీ నాయకులు బైరి వెంకటేశం పాల్గొన్నారు.

## రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు
## రాజకీయాల్లోకి దేవుడిని లాగడమే వ్యతిరేకం

### ఓట్ల కోసం అయోధ్యలో గుడికట్టారు: వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** 'రాముడు అందరివాడు...దేవుడి మీదా అందరికీ భక్తి వుంటది.. ఎవరికి వీలైనప్పుడు వారు దర్శనంకు పోతారు... నువ్వు(మోడీ) పిలిచినప్పుడే రావాలా మాకు వీలైనప్పుడు పోతాం.. ఇవ్వాలో రేపో పోతాం' అంటూ మాజీ రాజ్యసభ సభ్యుడు పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమం తరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ బిజెపికి రాముడి మీద ప్రేమలేదు, హిందు ఓట్ల మీదనే ప్రేమ అని ఆయన ఆరోపించారు. రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకమని బిజెపి అసత్య ప్రచారం చేస్తోందని విహెచ్ మండిపడ్డారు. రాముడికి, రామమందిరానికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు, రాజకీయాల్లోకి దేవుడిని లాగడం ఓట్లు సంపాదించుకోవాలని బిజెపి చూడటమే వ్యతిరేకి స్తున్నదని ఆయన ప్రకటించారు. దేశంలో పేదలు మరింత పేదలై వారి జీతాలు అతలాకతలం అవు తుంటే 25కోట్ల పేదలను ధనికులను చేశానని ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వోత్కర్షలు చెప్పు కోవడం నవ్వాలో ఏడ్వాలో తెలియని పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ చలవతో అంబానీ మించి ఆధాని ఆస్తిపరు డైనాడని విమర్శించారు.

**తమ్మినేనిని పరామర్శించిన విహెచ్:** సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను వి.హనుమంతరావు పరామర్శించారు. వీరభద్రం ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు నిన్నటికంటే మెరుగ్గా వుందని చెప్పారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బిపి కూడా తగ్గిందని త్వరలోనే కోలుకుంటావని వీరభద్రంకు స్వాం తనం కలిగించారు.

## హైకోర్టు తరలింపు ఏకపక్షం కాదు

### మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే నిర్ణయం
### మెట్రో కనెక్టివిటి కల్పించాలి: హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టును బుద్వేలకు తరలింపు అనేది ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంకాదని, సీనియర్ న్యాయవాదుల అభిప్రా యాలు, అన్నీ ఆలోచించే ప్రధాన న్యాయ మూర్తి నిర్ణయం తీసుకున్నారని హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు సమర్థించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజేంద్ర నగర్‌లో 100 ఎకరాలను ఉన్నత న్యాయ స్థానా నికి కేటాయించడం అనేది అసాధారణ విషయ మన్నారు. గతంలో హైకోర్టుకు కేటా యించిన భూములను వేలం వేసి అమ్మివేశారని చెప్పారు. బుధవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లా డారు. విశాలమైన ప్రాంగణంలో కోర్టులు, నివాస సముదాయాలు, ఆడిటోరియంలు, ఆట స్థలాలు, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటా యించడంతో లా సిటీగా మారుతుందన్నారు. నగరంలోని ఉప్పల్, పటాన్‌చెరువు, కోఠి, బొల్లారం (అల్వాల్), కూకట్‌పల్లి నుంచి మెట్రో సౌకర్యం కల్పిస్తే న్యాయవాదులు ఇతర కోర్టులకు కూడా మెట్రోలో సులభంగా వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ విష యమై ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ తామని నాగేశ్వరరావు వెల్లడించారు.

ప్రస్తుతం బొల్లారం నుంచి హైకోర్టుకు రావడానికి బస్సులో కనీసం గంటన్నర అవుతుందని గుర్తు చేశారు. మెట్రో కనెక్టివిటి కల్పించి రాయితీపై పాసులు కల్పిస్తే ఇంకా మంచిదన్నారు. ఇప్పుడున్న పరిస్థి తుల్లో తరలింపును వ్యతిరేకిస్తే భవిష్యత్తులో ఔటర్ రింగురోడ్డు లోపల 100 ఎకరాలు దొరక డం అసాధ్యమన్నారు.

## దేవాలయ ఉత్సవ కమిటీల నియామకాలు

### న్యాయస్థానం ఆదేశాల అమలుకు మంత్రి కొండా ఆదేశం
### ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంతో ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్రం లోని దేవాలయాల్లో ఉత్సవ కమిటీల నియామ కానికి మార్గం సుగమమైంది. ఈ కమిటీల నియా మకానికి సంబంధించి గతంలో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అమలుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టుబట్టడంతో అధికారులు ఆగమేఘాల మీద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250కి పైగా ఆల యాల్లో ఏటా ఉత్సవాలు జరుగుతాయి. వీటి నిర్వహణకు ప్రభుత్వం స్థానికులతో కమిటీలను ఏర్పాటు చేస్తుంది. అయితే, గతంలో ఓ కమిటీ వ్యవహారం న్యాయస్థానానికి చేరడంతో మొత్తానికి బ్రేకులు పడ్డాయి. అప్పటి నుంచి ఆలయ అధికా రులే ఉత్సవ పెద్దలుగా వ్యవహరిస్తున్నారు. ఆ తరువాత 2022లో గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయస్థానం ఎత్తివేసినప్పటికీ అధికారులు ఆ అంశాన్ని పట్టించుకోలేదు. వరం గల్‌జిల్లా ఐనవోలులోని మల్లికార్జునస్వామి ఉత్స వాల నేపథ్యంలో కమిటీని నియమించాలని వర్ధ న్నపేట ఎమ్మెల్యే నాగరాజు మంత్రి కొండాను కోరారు. దీంతో స్పందించిన మంత్రి ఆలయ కమి టీల నియామకానికి ఉన్న ప్రతిబంధకాలపై నివే దిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించ డంతో మధ్యంతర ఉత్తర్వుల తొలగింపు వ్యవహారం వెలుగు చూసింది. ముందుగా మల్లికార్జున స్వామి ఉత్సవాల దృష్ట్యా గత శుక్రవారం 15 మందితో కమిటీని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఆలయానికి కమిటీని నియ మించిన పక్షంలో మిగతా ఆలయాల నియామకా లకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం భావించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల కు కమిటీలు వేసేందుకు ప్రజాప్ర తి నిధుల ద్వారా ఆయా సభ్యుల ప్రతిపాదనలను ప్రభుత్వం రప్పించుకుంటోంది. నియోజకవర్గాల వారీగా దేవా లయాలను గుర్తించి ఈనెలాఖరులోగా కమిటీల నియామకానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

## హైదరాబాద్‌లో నేటి నుండి వింగ్స్ ఇండియా
## కొత్త తరం విమానాల ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** హైదరా బాద్‌లో వింగ్స్ ఇండియా–2024 పేరిట విమా నాల ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శన ఈ నెల 18 నుండి 21 తేదీ వరకూ బేగంపేట్ విమా నాశ్రయంలో నిర్వహించబడుతుందని భారత ప్ర భుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వింగ్స్ ఇండియా ఈ వెంటన్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపింది. వివిధ తయారీదారులు, అనుబంధ విమానయాన సేవలు, అనుబంధ విభాగాలు, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు చెందిన కొన్ని కొత్త తరం విమానాల ప్రదర్శనతో పాటు, వివిధ దేశాలు, ఇతరఉన్నతస్థాయి కంపెనీలతో ఈ ఏడాది ఈ ఈవెంటన్‌ను పెద్ద ఎత్తున నిర్వహి స్తున్నట్లు వెల్లడించింది. ఈ విమానాల ప్రదర్శన కార్యక్రమా నికి చివరి రెండు రోజుల్లో దాదాపు లక్ష మందికి పైగాసందర్శకులువచ్చేఅవకాశముందని పేర్కొంది.

### పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే
# పాలిస్టర్ పరిశ్రమ బంద్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం కారణంగా పాలి స్టర్ వస్త్ర పరిశ్రమను బంద్ చేస్తున్నట్లు యజ మానులు ప్రకటించారు. సిరిసిల్లలో గత మూడు రోజులుగా పాలిస్టర్ మరమగ్గాలు బంద్ చేశారు. దీంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన నేత కార్మి కుల ఉపాదిపై దెబ్బపడుతుందని ఆందోళన వ్యక్తమవుతున్న క్రమంలో పాలిస్టర్ యజమానులు తాము కేవలం పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే బంద్ చేస్తున్నామని త్వరలో పరిశ్రమ యథావిధిగా పని చేస్తుందని తెలుపడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వేలాది నేత కార్మిక కుటుంబాలు వస్త్ర పరిశ్రమనే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం మారడం తో వస్త్రపరిశ్రమపై కూడా రాజకీయం మొదలు కావడం చర్చనీయంశంగా మారింది. మొదట పాలిస్టర్ యజమానులు మాంద్యం కారణంగా మార్కెట్‌లో ఉత్పత్తి చేసిన గుడ్డకు డిమాండ్ లేదని గోదాముల్లో నిలువలు పేరుకుపోయాయని చెప్పి మరమగ్గాలను బంద్ చేస్తున్నట్లు యజ మానులు ప్రకటించారు. అలాగే బతుకమ్మ చీరల బకాయిలు కూడా 200 కోట్లకు పైగా ప్రభుత్వం నుంచి రావాల్సి ఉండడంతో యజమానులు ఆం దోళన చెందుతున్నారు. అలాగే కాంగ్రెస్ అధికా రంలోకి రాకముందు కేవలం కొంతమంది పెద్ద వ్యాపారుల చేతిలోనే బతుకమ్మచీరల ఆర్డర్ నడు స్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి ప్రభుత్వ ఆర్డర్లు ఈ యజ మానులకు ఇచ్చే అవకాశం లేకపోవడంతోనే పరిశ్ర మను బంద్ చేయించారని ఆరోపణలు వస్తున్నా యి. పరిశ్రమ బంద్ చేసిన మూడు రోజుల తరు వాత విమర్శలు రావడంతో తిరిగి యజమానులు త్వరలో పరిశ్రమ నడుస్తుందని ప్రకటించారు. పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం బుధవారం మాట్లాడుతూ పేరుకుపోయిన నిలువలను అమ్ముకునేందుకు పరిశ్రమను బంద్ చేసినట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీ యాలు లేవని తెలిపారు. దేశంలోనే పాలిస్టర్ పరిశ్రమలో మాంద్యం నెలకొందన్నారు. కేవలం ఉత్పత్తులు పేరుకుపోయిన సందర్భంలో అమ్ముకో వడం కోసం బంద్ చేసినట్లు తెలిపారు. బంద్‌తో కొంత రేటు పెరిగిందన్నారు. పేరుకు పోయిన నిలువలు అమ్ముకుని తిరిగిప్రారంభిస్తామని ప్రభుత్వ ఆర్డర్‌లు కూడా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. రెండు, మూడు రోజు ల్లో పరిశ్రమ ప్రారంభమవుతుందని తెలిపారు.


మరమగ్గాలు

## నేటి నుండి 2024-25 బడ్జెట్‌పై శాఖాల వారీ చర్చలు

### 18న మంత్రులు నాగేశ్వరావు, శ్రీనివాసరెడ్డితో సమీక్షలు

**హైదరాబాద్, జనవరి 17ప్రభాతవార్త:** వచ్చే 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి తెలంగాణ వార్షిక అంచనా బడ్జెట్ రూపక ల్పనకు ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. ఇం దులో భాగంగా ఏమేరకు నిధుల అవసరం ఉంటుందనే దానిపై వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఈ నెల 11వ తేదీ నాటికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందాయి. ఈ నేపథ్యంలో వీటిపై ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకూ ఆర్థిక శాఖ అధి కారులు సంబంధిత శాఖలో సమీక్షలు నిర్వహిం చనున్నారు. ఈ సమీక్షల్లో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. రోజుకు ఇద్దరుమంత్రులకు సంబంధించిన శాఖల తో సమావేశం జరగనుంది. 18న తమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబం ధించి శాఖలు, 19న దనసరి అనసూయ, దామో దర రాజానర్సింహా, 20న కోమటిరెడ్డి వెంక టరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నిర్వహిస్తున్న శాఖల ప్రతిపాదనలపై సమీక్షలు జరగనున్నాయి. అలాగే 22వ తేదీన నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండాసురేఖకు చెందిన శాఖలు, 23న జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ శాఖలకు సంబం ధించి సమీక్ష నిర్వహిస్తారు. ఇక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నశాఖకు సంబం ధించిన సమావేశాలు 24, 25, 27 తేదీల్లో రోజుకు నాలుగు శాఖలకు చొప్పున ప్రతిపా దనలపై చర్చించనున్నారు.

## సాగర్ డ్యామ్ నిర్వహణ భద్రత పగ్గాలు కెఆర్‌ఎంబికి ఇవ్వండి

### సిఆర్‌పిఎఫ్ పర్యవేక్షణకు ఎపి, తెలంగాణ సమ్మతి: కేంద్ర జల్‌శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ

**హైదరాబాద్,జనవరి 17,ప్రభాతవార్త:** ఎన్ఎస్‌పి నిర్వహణ భద్రతా పగ్గాలు కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని కేంద్రజల్‌శక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఆదేశించారు. నాగార్జున సాగర్ నీటి పంపకాలపై ఇటీవల జరిగిన వివాదంతో బుధవారం కేంద్రజల్‌శక్తి కార్యదర్శి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం జరిపారు. అయితే తెలంగాణ అధికా రులు మాత్రం నాగార్జున సాగర్ భద్రతను సిఆర్‌పి ఎఫ్ పర్యవేక్షన కొనసాగించడానికి సమ్మతి తెలిపింది. నాగార్జునసాగర్ డ్యామ్ రోజువారి నిర్వ హణ, విద్యుత్ ప్రాజెక్టులు, అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులపై నిర్ణయం తీసుకోవడానికి కెఆర్‌ఎంబికి అప్పగించాలని దేబశ్రీ ముఖర్జీ తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు ఇప్పటి వరకు తెలంగాణకు వుండేవి దీనిని వదులు కోవడానికి ఇక్కడి పాలకులు సంసిద్ధంగా లేకపోవడంతో ఏ నిర్ణయం తీసుకో కుండా అసందిగ్ధంగా సమావేశం ముగిసింది. నవంబర్30 తేదిన శాసనసభ ఎన్నికల నిర్వ హణలో తెలంగాణ పోలీసులు వుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పరిధిలోని 13 గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని నాగర్జునసా గర్‌పైకి ఏపి పోలీసులనుపంపి స్వాధీనం చేసుకొంది. దీనితో ఇరు రాష్ట్రాల మధ వివాదం చెలరేగింది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును మాకు నిర్వహణకు అప్పగించాలని ఈ సమావే శంలో కేంద్రజల్‌శక్తి దేబశ్రీముఖర్జీన తెలంగాణ అధికారులుకోరారు. ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఎన్ఎస్‌పి నిర్వహణ అజమాయిషీ తెలంగాణదీ మాత్రమే అని ఆర్టికల్ 3 విభజన చట్టంను వుల్లంఘించడం తగదని జల్‌శక్తి అధికారులకు తెలంగాణ అధికారులు వివరించారు. కేంద్రంసూచించినట్లు 28నవంబర్ 2023 కు ముందువున్న పరిస్థితి కొనసాగించాలనని చూడా లని వారు కోరుతున్నారు. డ్యామ్ పూర్తిగా అప్పగిస్తే గేట్ల నిర్వహణ మరమ్మతులు చూసుకుం టామని తెలంగాణ విన్నవించింది. ఏపి వైపు నిర్వ హణ చేయలేకపోతున్నామని వారు వివరించారు.

## మీ ముంగిటికే వాతావరణ సమాచారం

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రైతులు, ప్రజల ముంగిటకే వాతావరణ సమాచారాన్ని భారత వాతావరణ శాఖ అందించడం ప్రారం భించింది. ఏడాది పాటు జరిగే భారత వాతావరణ విభాగం 150వ వార్షికోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమైన నేపథ్యంలో అప్పటి నుంది ఊరూరుకూ వాతావరణ సమాచారాన్ని అందిస్తుంది. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని వారందరికీ వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా హార్ హార్ మౌసం, హార్ ఖర్ మౌసం పేరుతో ప్రత్యేకించి యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రంలో ఈయాప్‌ను విడుదల చేసినట్లు కేంద్రం అధికారి డాక్టర్ నాగ రత్న వెల్లడించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌తో పాటు, 11 భాషల్లో ఈ సమా చారం అంద నుందని చెప్పారు. వాతావరణంలో వచ్చే మార్పులు, భూకంపాలు, తుపానులు, భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లకు సంబంధించిన సమాచారం ముందుగానే తెలిసే వీలుండటంతో ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తం అయ్యేం దుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా వాతావరణ సూచనలను మండలాల స్థాయి నుండి గ్రామాలకు తీసుకెళ్లడం సాధ్యమైందని తెలిపారు. పంచాయితీ స్థాయి వాతావరణ సేవల ద్వారా దేశంలోని ప్రతీ గ్రామంలో కనీసం ఐదు గురు రైతులతో అనుసంధానం కావాలనే లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు.

## మహిళా రైతులకు పిఎం కిసాన్ సాయం రూ.12 వేలకు పెంపు!

### మిగిలిన వారికి రూ.8 వేలు చేసే ఆలోచనలో కేంద్రం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలోని మహిళా రైతులకు సంబంధించి కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ఇప్పటికే దేశ వ్యాప్తంగా కేంద్రం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి వ్యవసా య పెట్టుబడుల నిమిత్తం 6 వేల రూపాయల రూపాయలను మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. అయితే త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రైతులకు అందించే ఆర్థిక సాయాన్ని ప్రత్యేకంగా మహిళా రైతులకు రెట్టింపు చేసే ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ లెక్కన అర్హులైన మహిళా రైతులకు ఏడాదికి 12 వేల రూపాయలకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనపథకం ఆర్థిక సహాయాన్ని పెంచాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రంప్రవేశపెట్టనున్న 2024–25 మధ్యం తర బడ్జెట్‌లో ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి అదనంగా 12వేల కోట్ల రూపాయలు ఖర్చు పెరగనుందని బడ్జెట్ అంచనాల్లో పేర్కొ న్నట్లు సమాచారం. ఇదే సమయంలో పిఎం కిసాన్ కింద ప్రస్తుతం అందిస్తున్న 6వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిగిలిన రైతులకు మరో2 వేల రూ పాయలు పెంచి రూ.8వేలు చేసే అవ కాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది. దీన్నికూడా వచ్చే కొత్త బడ్జెట్‌లో వెల్లడించేవీలుందని కేంద్రఆర్థిక మంత్రి త్వశాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

## తెలంగాణ వర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు

### స్థలం కోసం రాష్ట్రానికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలం గాణ లోని వివిధ విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఉమెన్ హాస్టళ్ల ప్రారం భంతో యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో వర్కింగ్ ఉమె న్‌లకు మెస్‌సౌకర్యంతో పాటు, వసతి కూడా లభించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి విశ్వవిద్యాలయ అధిపతులకు బుధవారంలేఖ రాసింది. యూని వర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఆ లేఖలో సూచించింది.

పది రోజుల్లో స్థలాన్ని లేక భవనాల సమాచారాన్ని సమర్పించాలని పేర్కొంది. హాస్టళ్ల నిర్వహణ బాధ్యతలను కేంద్రం చూసుకుంటుందని స్పష్టం చేసింది. శ్రామిక శక్తితో పాటు, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్‌టిఇఎమ్) విద్యలో ప్రవేశించేందుకు పెరుగు తున్న మహిళల అవసరాలను తీర్చే లక్ష్యంతో విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను స్థాపించేందుకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవతో ముందుకు వచ్చినట్లు ఒక ప్రకటలో వెల్లడించింది.

దేశ వ్యాప్తంగా యూని వర్సిటీల్లో 43శాతంమంది మహిళలు గ్రాడ్యు యేట్లుగా ఉన్నారు. అలాగే మహిళా శ్రామిక భాగ స్వామ్యం 23.3 శాతం నుండి 37 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు, బాలికలు టైర్–1మరియు మెట్రో నగరాలకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల లభ్యత కోసం వస్తుండటంతో, అటువంటి వారికి సురక్షితమైన, తక్కువ ధరల్లో వసతి అవసరం ఉందని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది.

## నేటి నుండి మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను

### నోటిఫికేషన్ విడుదల చేసిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలో చెరుకు పంట దిగుబడి తగ్గుతుందనే అం చనాలతో కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది వెంటనే 18వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలిపేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు మొలాసిస్‌పై 50 శాతం ఎగుమతి సుంకాన్ని విధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది పెట్రోల్‌లో 15 శాతం ఇథనాల్ కలపాలని కేంద్రం ఇప్పటికే లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా చమురు దిగుమతుల బిల్లు తగ్గుతుందని చెబుతోంది. కాగా గత ఏడాది చెరుకు ఉత్పత్తి 37.3 మిలియన్ టన్నులు జరిగింది. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో 32.2 నుండి 33 మిలియన్ టన్నులు మాత్రమే చెరుకు దిగుబడి అవుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. మరోపక్క ముడి, శుద్ధి చేసిన వంట నూనెలపై దిగుమతి సుంకం తగ్గింపు 2025 మార్చి 31 వరకూ వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మరో నోటిఫికేషన్‌లో పేర్కొంది. దేశంలో వంట నూనెల ధరలను అదుపులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

## గవర్నర్ ట్విటర్ ఖాతా హ్యాక్
## పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోసాగారు. ఇప్పటికే అనేక మంది సెలబ్రిటీల సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేసి అడ్డగోలు పోస్టులతో గందరగోళం సృష్టిస్తున్న సైబర్ నేరగాళ్లు తాజాగా గవర్నర్ తమిళిసై ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేశారు. గవర్నర్ ట్విటర్ ఎక్స్ ఖాతాను హ్యాక్ చేయడంతో పాటు పాస్ వర్డ్‌ను కూడా మార్చివేశారు. ఈ విష యాన్ని గుర్తించిన గవర్నర్ వెంటనే రాజ్ భవన్ అధికారులకు సమాచారం అందించగా వారు సైబర్ నేరగాళ్లకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేయ డంతో పాటు ఆమె ఖాతాతో సంబంధం లేని పోస్టింగులు వుంచిన ట్లు తేలింది. దీనిపై సైబర్ నేరగాళ్ల విచారణ చేయసాగారు.

## బిఆర్ఎస్ ఎంఎల్సీ కవిత సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత సౌషల్ మీడియా అకౌంట్లు హాక్ అయ్యాయి. ఈ విషయాన్ని కవిత సామాజిక మాధ్యమాల వేదిక గా బుధవారం వివరించడంతో పాటు దీనిపై డిజిపి రవి గుప్తాతో పాటు సైబర్ పోలీసు లకు ఎక్స్ వేదికగా ఫిర్యాదు చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖాతాలు హ్యాక్ అయ్యా యని ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. మంగళవారంరాత్రి నుంచి బుధవారం ఉద యం 11గంటల వరకు వరుసగా కొందరు హ్యాకింగ్‌కు యత్నించారని ఆమె వివరిం చారు. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సంబంధంలేని ఓవీడియోను చూసిన తరువాత కవిత అప్ర మత్తమై ఎక్స్‌వేదికగా డిజిపితో పాటు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన సోషల్ మీడియాఖాతాలు పునరుద్దరించే ప్రయత్నా లు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

## 20న పాస్‌పోర్టు అదాలత్

### సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** ఈనెల 20న పాస్‌పోర్టు అదాలత్ నిర్వహిం చనున్నట్లు సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ ప్రాం తీయ కార్యాలయం అవరణలో అదాలత్ జరగనున్నట్లు చెప్పారు. వివిధ కారణా లతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు నేరుగా సంప్రదించవచ్చునన్నారు. శని వారం ఉదయం 10గంటల నుంచి మధ్యా హ్నం 12గంటలవరకు ఈకార్యక్రమంలో ఉంటుందని దరఖాస్తుదారులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## హైకోర్టులో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు 22, 23 తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టు లో భర్తీ చేయనున్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు ఈ నెల 22 , 23 తేదీలలో సర్టిఫికే షన్ వెరిఫికేషన్ ఉంటుంది. ఈ మేరకు సంబంధిత అభ్యర్థులకు హైకోర్టు నుంచి కాల్ లెటర్లు పంపారు. హైకోర్టు ప్రాంగణంలో సి బ్లాక్ లోని రెండో అంతస్తులో ఉన్న రిక్రూట్‌మెంట్ సెల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వెరిఫికేషన్ ఉంటుందని, తమ ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కోరారు. తమ అసలైన ధృవపత్రాలను సమర్పిం చని వారిని ఒరల్ ఇంటర్యూలకు పిలవడం జం గదని కూడా రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఇంకా అద నపు సమాచారం కోసం హైకోర్టు హెల్ప్‌డెస్క్ 040–23688394, రిక్రూట్‌మెంట్ సెల్ 040–23688 320 నంబర్లను సంప్రదించ వచ్చని సూచించారు. ఉన్నత న్యాయస్థానం వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఇవ్వకపోయినా పార్టీకి విధేయుడినే: అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి17,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ టికెట్ ఆశించిన మాట వాస్తవమే, ఎమ్మెల్సీ టికెట్ రాకపోయినా పార్టీకి విధేయుడిగా వుం టూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు సామాన్య కార్యకర్తగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకత్వం నా పట్ల ఎంతో సానుకూలంగా వున్నారని నా పనితీరుకు అనుగుణంగా అవకాశం కల్పిస్తారని ఆయన తెలి పారు. ఎమ్మెల్సీ కంటే మంచి పదవి రావొచ్చని భావిస్తున్నాను అని ఆయన అన్నారు. నాపట్ల మీడియాలో వస్తున్న వార్తలు అభిమానులు నమ్మొద్దని ఆయన తెలిపారు.

# 'హను-మాన్' మూవీ కనులపండువగా ఉంది: బాలకృష్ణ

హను-మాన్ చిత్రం కనులపండువగా ఉందని, అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారని నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రశంసించారు.. యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్.. జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన



ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. తాజాగా హను-మాన్ చిత్రాని నందమూరి బాలకృష్ణ వీక్షించారు.. అనంతరం యూనిట్‌ను అభినందించారు. బాలయ్య మాట్లాడుతూ, హను-మాన్‌లో అద్భుతమైన కంటెంట్ ఉందన్నారు.. ఇపుడున్న టెక్నిక్‌ను బ్రహ్మాండగా వాడుకుని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారని అన్నారు. కనులపం డువగా ఉందన్నారు. శ్రీరాముడు, ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించారని అనానరు. సినిమా మేకింగ్‌లో చాలా ప్యాషన్ కన్పించిందన్నారు. చిత్ర నిర్మాతను కూడ కెప్టెన్ ఆఫ్ ది షిప్ అని అనాలని అనానరు.. సినిమా తీయటానికి రెండున్నరేళ్లు పట్టిందంటే, మూమూలు విషయం కాదన్నారు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలన్నారు. అన్ని క్రాఫ్ట్స్ అద్భుతమైన పనితీరు కనపరిచాయని, డైరెక్షన్, ఫొటోగ్రఫీ, వీఎఫ్‌ఎక్స్, మ్యూజిక్, నటీనటులు , ఇలా అందరూ ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మ్ చేశారన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకుట్టుకునేలా చేశారన్నారు. హను-మాన్ టీంకు అభినందనలుచెబుతూ, హను-మాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు.ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుని, బాక్సాఫీసు వద్ద రికార్డు బ్రేకింగ్ కలెక్షన్స్‌తో ప్రపంచ వ్యాప్తగా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్'

వరుణ్‌తేజ్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడోన్స్, రినైసన్స్ పిక్చర్స్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్ ఆపరేషన్ వాలెంటైన్.. ఫస్ట్‌సింగిల్ వందేమాతరం అమృత్‌సర్‌లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసిన తొలి పాటగా చరిత్ర కెక్కింది... ఈ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్‌తేజ్, మానుషి చిల్లార్‌తో సహా మొత్తం టీం సమక్షంలో లాంచ్ చేశారు.



టైటిల్ సూచించినట్టుగా వందేమాతరం దేశ స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం..వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నటుట చూపే ఈపాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి.. ఈపాట గొప్పతనాన్ని ఉత్తేజాన్ని కల్గిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కల్గిస్తోంది... ఈచిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్‌తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్‌గా, అద్భుతంగా కన్పించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లార్ యుద్ధంలో ఉన్న తన బాయ్‌ఫ్రెండ్ గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్‌గా కన్పించిది.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపిది. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు. ఈపాటను తెలుగులో అనురాగ్ కులకర్ణి, హిందీలో సుఖ్వీందర్ సింగ్ ఆలపించారు.. అద్భుతమై కంపోజిషన్, దేశభక్తి ఫంక్తులు, మంత్రముగ్దులను చేసే వోకల్స్, కట్టిపడేసే విజువల్స్‌తో వందేమాతరం పాట బ్లాక్‌బస్టర్ నెంబర్ అవుతుంది. ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు.. నందకుమార్ అబ్బినేని, గాడ్‌బ్లెస ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు.. శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకతవం వహించారు. ఈచిత్రం తెలుగు, హిందీలో ఫిబ్రవరి 16న విడుదల కానుంది.

# 'శతమానం భవతి' నెక్స్ట్ ఫేజ్

వచ్చే ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేయనున్నారు. స్టార్ హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే డిఫరెంట్ కంటెంట్ ఒరియెంటెడ్ చిత్రాతో మినిమం బడ్జెట్‌తో రూపొందిస్తూ ఘన విజయాలను సాధిస్తున్న నిర్మాత దిల్‌రాజు .. ఈయన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 2017లో రూపొందిన చిత్రం శతమానం భవతి.. సతీష్ వేగేశ్న ఈసినిమాను తెరకెక్కించారు.. శతమానం భవతి చిత్రంలో




శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ప్రకాష్‌రాజ, జయసుధ ఇతర పాత్రల్లో నటించారు.. 2017లో భారీ చిత్రాల మధ్య గట్టిపోటీతో విడుదలైన ఈచిత్రం తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది..అందరి దృష్టిని ఆకర్షించింది.. కుటుంబ కథా చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌కు శతమానం భవతి చిత్రం ప్రత్యేక గుర్తింపు తీసుకురావటమే కాకుండా ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును దక్కించు కుంది.తెలుగు ఇండస్ట్రీ గొప్పతనాన్ని చాటింది.. ఈక్రమంలో 2024 సంక్రాంతికి నిర్మాత దిల్‌రాజు శతమానం భవతి కు సీక్వెల్‌గా శతమానం భవంతి నెక్స్ట్ ఫేజ్‌ను రూపొందిస్తున్నట్టు ప్రకటించారు.. బ్యానర్ వాల్యూకు తగ్గట్టు గ్రాండ్ స్కేల్‌లో ఈ సీక్వెన్స్‌ను రూపొందించను న్నారు.. త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసి శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్టు దిల్ రాజు తెలిపారు.

# తెలుగులో శివకార్తికేయన్ 'అయలాన్'


శివకార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్‌ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్..రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె.రాజేష్ నిర్మిచంగా, ఆస్కార్ గ్రహీత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈనెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది.. అయలాన్ అంటే



ఏలియన్..ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావటం ఇదే తొలిసారి.. రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న తెలుగులో విడుదల చేయనున్నట్టు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్న గంగ ఎంటరటైన్‌మెంట్ సంస్థ తెలియజేసింది.. తెలుగులోనూసూపర్ డూపర్ హిట్ అందుకున్న వరుణ్ డాక్టర్ సినిమా తర్వాత శివకార్తికేయన్ , కేజెఆర్ తమిళనాడులో అయలాన్ సినిమా బ్లాక్ బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. కేవలం 4 రోజుల్లో రూ.50కోట్లు కలెక్ట్‌చేసింది.. ఈవారంలో వంద కోట్ల మార్క్‌కు చేరువకానుంది.. శివకార్తికేయన్ నటనతో పాటుకామెడీ, సినిమా కాన్సెప్ట్ తమిళప్రేక్షకులన ఆకట్టుకున్నాయి. సైన్స్‌ఫిక్షన్‌యూనివర్స్ కాన్సెప్ట్ కావటంతో తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలు కూడ సినిమాలో పుష్కలంగా ఉన్నాయి.. కార్యక్రమంలో కోటపాడి జె.రాజేష్ మాట్లాడుతూ, హాలీవుడ్ స్థాయి ఏమాత్రం తీసిపోని సినిమా భారతీయ ప్రేక్షకులకు అందించాలని క్వాలిటీ విషయంలో మా టీం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు.

# వెండి'తెర' దైవం

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి



**పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు .. నటుడిగా, ప్రజానాయకుడిగా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు. తన నటన, రాజకీయ సామర్థ్యలో తెలుగోడి గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపజేసిన మహనీయుడు...**

ఎన్టీరామారావు కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించారు.. బాల్యంలోనే సంస్కృత శ్లోకాలు, పద్యాలు, పెద్ద బాలశిక్ష అవపోసన పట్టి సాంప్రదాయక అలవాట్లను నేర్చుకున్నారు. విజయవాడ, గుంటూరులో విద్యాభ్యాసం చేశారు. చదువుకునే రోజుల్లోనే నాటకాలు వేస్తూ నటనలో ప్రాథమిక శిక్షణపొందారు.. అప్పటి దర్శక,నిర్మాతలు పుల్లయ్య, గూడవల్లి రామబ్రహ్మం దృష్టిని ఆకర్షించిన ఎన్టీఆర్ 'మనదేశం' సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు.. అప్పటి నుంచి రాముడు, కృష్ణుడు మొదలైన పౌరాణిక జానపద, సాంఘిక చిత్రాల్లో పలు పాత్రల్లో నటించి జీవించి 320 సినిమా ల్లో నటించి తెలుగు సినిమాకు వన్నె తగ్గని కీర్తిని సంపా దించి పెట్టారాయన. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేని కథానాయకుడిగా నిలిచిపోయారు. ఇదిలా ఉండగా 1982లో తెలుగు వారి కోరిక మీదట సినీరంగ నుంచి రాజకీయ రంగప్రవేశం చేసి పార్టీని స్థాపించారు. 9నెలలకే సిఎంగా ఎన్ని కై చరిత్ర సృష్టించారు. నటుడిగా, రాజకీయనాయకుడిగా ఎత్తుపల్లాను చవిచూసిన ఎన్టీఆర్ 1996 జనవరి 18న కన్నుమూశారు.

**మరపు రావు...**

'సీతారామ కళ్యాణం' సినిమాలో దశకంధరుడు పొలస్త్యుడు 'కానరాన కైలాస నివాసా' పాట ఆఖరున రుద్రవీణా గానంతో నాద శరీరుడు శంకర భగవానుడిని ఆనంద పరచటం, గుడిగంటలు (1964)లో కథానాయకుడు శ్రీనివాసరావు తన అంతరాత్మతో సంభాషించిన సన్నివేశం సహా పలు సన్నివేశాలు. 'లవకుశ' (1963)లో శ్రీరామ చంద్ర ప్రభువు సీతాదేవిని త్యజించాలనే నిర్ణయాని తీసుకోవలసి వచ్చినప్పటి, ఆ నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత వచ్చినటు వంటి సన్ని వేశాలు. ' కథానాయకుడు' (1969)లో హీరో సారధి పాల్గొనగా 'ఇంతే నయా.. తెలుసు కోవయా.. ఈలోకం ఇతేనయా.. నీతి లేదు. నిజాయతీ లేదు.. ధనమే జగమయ్యా..' అనే పల్లవితో సాగి క్లబ్ డేన్సు... 'భలేతమ్ముడు) (1969) సినిమాలో ' బంగారు గువ్వను నేను రంగేళీ రవ్వవు నీవు..' అంటూ సాగే కవ్వాలి తన నర్తనం.. 'చిట్టిచెల్లెలు' (1970)లో అనేక సన్నివేశాలు. దాన వీర శూరకర్ణ సినిమాలో 'ఏమంటివి.. ఏమంటివి..అనే సంభాషణ ధనుర్బాణాలు, మయసభా భవనమున తనను పాంచాలి పరిహసించిందని కౌరవాగ్రజుడు 'పాంచాలీ పంచ భర్తృక.. పగులబడి నవ్వుటయా..' అని మిగుల వేదన పడిన సన్నివేశ రాజము.. సర్దార్ పాపారాయుడు (1980) లో చట్టానికి లొంగిపొమ్మంటూ పాపారాయుడుతో అతడి కుమారుడు , పోలీసాఫీసర్ రామ్‌మోహన్ వాదులాడినప్పటి సన్నివేశం.. అగ్గిరవ్వ (1981)లో పోలీసు ఇన్‌స్పెక్టర్ రాము వాళ్ల డాడీ కి యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్‌లో చేరిన వేళ రాము రియాక్షన్, జబ్బుల జాలయ్యగా మారువేషం వేసు కుని రాము నాగరాజపురానికి డ్యూటీపై వెళ్లినప్పటి ఎపి సోడ్.. కొండవీటి సింహం (1981)లో మిస్టర్ రంజిత్ కుమా ర్, ఎ బ్యాడ్ న్యూస్ ఫర్‌యు..నీ భార్య చనిపోయిం దట.. అనే కబురును రంజిత్‌కుమార్‌కు అతడి ఉన్న తాధికారి చెప్పినపుడు కెనై..కెనై... కెనై గో సర్..' అంటూ రంజిత్ కుమార్ సెల్యూట్ చేశాక అడుగు తడబడిన అప్పటి ప్రతిస్పందన.. బొబ్బిలిపులి (1982)లో అనేక సన్నివేశాలు, మరీ ముఖ్యంగా ఆఖరలో పోలీసులు బొబ్బిలిపులి ఉరఫ్ మేజర్ చక్రధర్‌ను అరెస్టు చేసిన అనంతరం న్యాయ స్థానంలో వచ్చే విచారణ దృశ్యం... మేజర్ చంద్రకాంత్ (1993)లో పుణ్యభూమి నాదేశం నమో.నమామి..



ధన్యభూమి నా దేశం సదా స్మరామి.. పాటలో ఉరికొయ్య ఉగ్గ పాలు తాగాడూ... అనే పంక్తిలో వీరపాండ్య కట్టబొమ్మనగా ఉరిత్రాడును ముద్దాడి మెడలో తనంతట తాను వేసుకున్నప్పటి దృశ్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్‌టి రామారావు యొక్క మరచిపోలేని అటువంటి నట వైభవాలు ఎన్నో ఎన్నెన్నో మనం మది పదిల పరచుకోలేదూ అంటాను..

**సీనియర్ ఎన్టీఆర్ గురించి మరిన్ని విశేషాలు**

పాతాళ భైరవి (1951)లో విడుదలైంది.. ఈసినిమాతో ఎన్టీఆర్ రాత్రికి రాత్రి వర్ధిష్ణు తారగా మారారు. కొద్దికాలానికే సొంత అభిరుచితోపాటు పలు సందేశాత్మక సినిమాలను తీసి నష్టపోయారు.. ఈ క్రమంలోనే ప్రభుత్వం అవార్డులను ఇచ్చిన సత్కరించింది.. ఆనక తన దారిని ఆయన మార్చుకుని వ్యాపారాత్మమైన చలన చిత్రాలను ఆందించి, ఘన విజయాలను అందుకునానరు. పదుల సంక్యలో సినిమా మీద సినిమాలను చేస్తూ ఇటు డబ్బును, అటు ప్రేక్షక లోకం యొక్క అభిమానాన్ని కూడ సంపాదించుకున్నారు. పాండురంగ మహత్మ్యం (అను భక్త పుండరీకుని కథ), (1957లో వచ్చింది)... భీష , (1962), సినిమాలతో విమర్శకుల నోళ్ల వెంటంట వేనోళ్ల ప్రశంసలను నోచుకున్నారు. సీతారామ కళ్యాణ: (1961), శ్రీక్రిష్ణపాండవీయం (1966), దానవీర శూర కర్ణ (1977), శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర చలన చిత్రాలు ఆయన కీర్తికిరీటంలో మణిపూసలు.. వాటిని ఆయన స్వీయ దర్శకత్వంలో గుదిగుచ్చారు. ఎన్టీ రామారావు వృత్తి జీవనంలో మిట్లతోపాటు పల్లాలను అనుభవంలోకి తెచ్చుకున్నారు. అయినప్పటికీ సినిమాల్లో వేయటం మాని వేరే వ్యాపకాన్ని వెతుక్కోలేదాయన.. అలాగే పదుల సంఖ్యలోకుటుంబాలకు బ్రతుకుతెరువును చూపెట్టారు. మూడు వందల రెండు సినిమాల్లో ఎన్టీఆర్ వేస్తే, వాటిలో రెండు వందల డెబ్బై అయిదు సినిమాలు విజయం సాధించాయి. అంటే జనం ఆయన్నిఎంతగా మెచ్చారో, ఆయన తనవైపు నుంచి చిత్ర పరిశ్రమకు ఎంతగా తోడ్పడ్డారో గ్రహించవచ్చు. అరవై సంవత్సరాల వయస్సులో ఇండస్ట్రీ హిట్‌లను, బ్లాక్‌బస్టర్‌లను ఇచ్చిన ఖ్యాతిని సాధించుకున్నారు. ఎన్‌టి రామారావు సీనియర్ జ్ఞాపకార్థం ఎన్‌టిఆర్ జిల్లా పేరిట ఒక కొత్త జిల్లాను 2022 ఏప్రిల్ 4వ తేదీన ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫై చేసింది.. ఈజిల్లా కేంద్రంగా విజయవాడను స్థిరపరచటం జరిగింది.




—— దిలీప్

## పరిశ్రమలో 'పెద్దాయన' ఎవరైనా ఉండేవారు అంటే అది ఒక్క ఎన్టీఆరే..!

రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిదే నెలల కాలంలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కాగలిగిన ఖ్యాతిని ఎన్‌టిరామారావుకు కట్టబెట్టింది ప్రజల ప్రేమా, ఇంకా నమ్మకమే అని చెప్పాలి.. జనాల ఆశాలను ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి కాదు రెండు కాదు మూడు సారులు ముఖ్యమంత్రిగా సేవలను అందించిన ఎన్టీఆర్ సీనియర్ చాలా వరకు నెరవేర్చారు. పాలన సంస్కరణలను అనేకంగా తెచ్చారు. తెలుగువాళ్లు ఆప్యాయంగా 'అన్నగారు' అని పిలచుకున ఎన్‌టిరామారావు పేదల సంక్షేమానికి, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి పెద్దపీటను వేయటానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చారు.. సమాజం దేవాలయం, పేదలు నా దేవుళ్లు.. వారికి కూడు-గూడు-గుడ్డలను సమకూర్చటమే నా కార్యాచరణ ప్రణాళిక అని పదే పదే చెప్పటమే కాకుండా ఆ మాటలను చేతల్లో కూడ చూపెట్టారాయన. క్రమశిక్షణ,అంకిత భావం, నమ్మిన దాన్ని చివరికంటా ఆచరించటం ఎన్‌టిరామారావు గుణగణాలు.. ఆ మహానుభావుడు 1996 సంవత్సరలో అస్తమించారు. ఎన్‌టిరామారావు కంచు విగ్రహాన్ని భారతదేశం పార్లమెంట్ (పాతభవనం) ఎంట్రన్స్ గేటు వద్ద ఏర్పాటు చేయగా, 2017 మే 8వ తేదీ నాడు అప్పటి లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ విగ్రహావిష్కణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'ఫియర్' ప్రారంభం

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'ఫియర్'.. మూవీ తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయ్యిది. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. సస్పెన్స్‌థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఫియర్‌మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లోకన్పించ నున్నారు. ఈసినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమలో నటుడు మురళీమోహన్ పాల్గొని స్క్రిప్టును అందించారు.. డైరెక్టర్ కరుణాకరన్ క్లాన్ ఇచ్చారు.. ఈకార్యక్రమలో డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులుఅతిథులుగా పాల్గొన్నారు..హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ఫియర్ మూవీ షూటింగ్ కోసం ఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని అన్నారు.. ఈసినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్‌ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నా క్యారెక్టర్ మల్టీ డైమన్షన్‌తో



ఉంటుందన్నారు.. నేను తెలుగులో కాంచన, రూలర్ సినిమాల్లో నటించానని అన్నారు.. ఓ వెబ్‌సిరీస్ చేశానుకానీ, సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదన్నారు.. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్టు రెడీ చేశారని అన్నారు.. ఈ కథ నాకు చెప్పినపుడు బాగా ఇంప్రెస్ అయ్యానని, స్టోరీ, క్యారెక్టర్ డిజైన్‌లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారని తెలిపారు. కొత్త డైరెక్టర్ అని నాకు అన్పించలేదన్నారు. దత్తాత్రేయ మీడియా సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. అవార్డు విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్‌తో ఫియర్ మూవీ చేస్తున్నామని అన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. దర్శకుడు హరిత గోగినేని మాట్లాడుతూ, డైరెక్షన్ చేయటం అనేది నా డ్రీమ్ కాదని, డెస్టినీ అనుకుంటున్నానని అన్నారు. దత్తాత్రేయ మీడియా నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిదన్నారు. ఇవాళ మా ఫియర్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. ప్రేక్షకులు ఎలాంటి సినిమా నచ్చుతుంది అనేది ఆలోచిస్తూ ఏడాదిపాటు ఈసినిమాకు స్క్రిప్టును రెడీ చేశానని తెలిపారు. ఈస్క్రిప్టుకు వేదికలాంటి హీరోయిన్ దొరకటం సంతోషంగా ఉందన్నారు. మంచి టీం దొరికిందన్నారు. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ, హరిత నా వైఫ్ అని,, మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్‌చేసిందన్నారు. ఆమూవీకి చాలా క్రాఫ్ట్స్ సూపర్ విజన్ చేసేదన్నారు. ప్రతిపనిలో డెడికేటెడ్‌గా ఉంటుందని తెలిపారు. స్క్రిప్టును చాలా బాగా రాసుకుందని అన్నారు. ఆ స్క్రిప్టును యాక్సెప్ట్ చేసి హరితకు సపోర్ట్ చేస్తున్న వేదికగారిఇ థాంక్స్ అన్నారు. ఆమె ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో కన్పించబోతోందన్నారు. అలాగే అరవింద్‌కృష్ణ స్పెషల్ రోల్‌చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, సినిమాటోగ్రాఫర్ ఐ ఆంద్రూ తదితరులు మాట్లాడారు.

# కెప్టెన్‌మిల్లర్.. ట్రైలర్ రిలీజ్

సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్‌మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం జనవరి 26న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. , సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. సంక్రాంతికి జనవరి 12న థియేటర్లలోకి వచ్చిన ఈసినిమా బ్లాక్‌బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది..కాగా ఇపుడు తెలుగు ట్రైలర్ విడుదలైంది... కింగ్



నాగార్జున, విక్టరీ వెంకటేష్ తమ సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ధనుష్‌ను టైటిల్ రోల్‌లో కెప్టెన్ మిల్లర్‌గా పరిచయంచేస్తూ బ్రిటీషు పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకెళ్తుంది ట్రైలర్.. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవటానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కన్పించారు. అతన్ని బ్రిటీషువారు డెకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి ఉందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది..ధనుష్ డిఫరెంట్ అవతార్స్‌లోకన్పించారు. అద్భుతమైన నటనను కనబర్చి సినిమాను తన భుజాలపై నడిపారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన, డాక్టర్ శివరాజ్‌కుమార్ కూడ ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. అరుణ్ మాధేశ్వరన్ కథను ఆసక్తికరంగా మలిచారు.. ధనుష్‌ను మునుపెన్నడూ లేని విధంగా ఇంటెన్స్, యాక్షన్ అవతార్‌లో చూపించారు.. సిద్ధార్థ నువి కెమెరా పనితనం అద్భుతంగా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అరుజన్ త్యాగరాజన్ నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. ఈచిత్రాన్ని జి.శరవణన్, సాయిసిద్ధార్థ్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి ఈట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# పాక్ ఎన్నికల బరిలో తొలి హిందూ మహిళ..



మహిళలు ఎన్నో రంగాల్లో తమ ప్రతిభ చాటుతున్నా కొన్ని దేశాల్లో మాత్రం ఇంకా వెనుకబాటుతనం కనిపిస్తూనే ఉంది. ప్రత్యేకించి రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం అనేక దేశాల్లో ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. ఇలాంటి ప్రాంతాల్లో దాయాది దేశం పాకిస్థాన్ ముందు వరుసలో ఉంటుంది. దీనిని చెరిపేందుకు అక్కడి ఎలక్షన్ కమిషన్ జనరల్ స్థానాల్లో ఐదు శాతం సీట్లు మహిళలకు కేటాయించేలా నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి హిందూ మహిళైన డాక్టర్ సవీరా పర్కాశ్ నామినేషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్ ఎన్నికల బరిలో నిలిచిన తొలి హిందూ మహిళగా వార్తల్లో నిలిచింది.

**తండ్రి అడుగుజాడల్లో...** సవీరా పర్కాశ్ తండ్రి ఓమ్ పర్కాశ్ ఇటీవలే డాక్టర్‌గా రిటైరయ్యారు. ఆయన గత 35 ఏళ్లుగా పాకిస్థాన్ పిపుల్స్ పార్టీ (పిపిపి)లో సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ పార్టీకి బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్నారు. సవీరా గతేడాది అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీలో వైద్యవిద్యను పూర్తి చేసింది. అయినా తండ్రి అడుగు జాడల్లో నడిచి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలనుకుంది. ఈ క్రమంలోనే బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తోంది. తాజాగా పికె-25 జనరల్ సీటుకు ఆమె నామినేషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో జిల్లాలోనే నామినేషన్ వేసిన మొదటి మహిళగా.. దేశంలోనే మొదటి హిందూ మహిళగా ఘనత సాధించింది.

**మహిళల హక్కులపై ....** నామినేషన్ వేయడమే కాదు. ప్రజలకు తానేం చేయాలనుకుంటోందో కూడా సవీరాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఈ సందర్భంగా డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే సమయంలో ఎంతోమంది పేదవారి సమస్యలను దగ్గర్నుంచి గమనించాను. ఎన్నికైన తర్వాత పేదవారి అవసారాలు తీర్చడానికి ప్రయత్నిస్తాను. ఎన్నో సంవత్సరాల నుంచి మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. వారికి సంబంధించిన హక్కులపై అవగాహన కల్పిస్తాను. అలాగే వారు పని చేయడానికి జీవించడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తానని చెప్పుకొచ్చింది.

**సామాజిక మాధ్యమాల్లో...** ఈ క్రమంలో-బునేర్ ప్రాంతంలోని పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు సవీరాకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు 'పితృస్వామ్య వ్యవస్థ ఫలితంగా ఎన్నో ఏళ్లుగా సమాజంలో పలు మూసధోరణులునెలకొన్నాయి. వాటిని బద్దలుకొట్టడానికి సవీరా ముందుకొస్తోంది. బునేర్ ప్రాంతం పాకిస్థాన్‌లో విలీనమై 55 ఏళ్లు దాటింది. ఇన్ని సంవత్సరాల్లో ఈ ప్రాంతం నుంచి ఒక మహిళ ముందుకొచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం ఆనందంగా ఉంది' అంటూ తమ మద్దతు ప్రకటిస్తున్నారు.

**ఈసారే అధికం ..** పాకిస్థాన్ ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం మొత్తం 28,626 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 11 శాతానికి పైగా అంటే 3139 మంది మహిళలు ఉన్నారు. 2013, 2018 ఎన్నికలతో పోల్చితే ఈ సంఖ్య



అధికం. 2013లో 1171 మంది మహిళలు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా.. 2018 ఆ సంఖ్య 1687కి పెరిగింది. ❑

# చలిలో చర్మసంరక్షణ



శీతకాలంలో చర్మసంరక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిందే ! ఈ కాలంలో సహజంగా చర్మం మెరవాలంటే ఇవి పాటించేయండి..

- వాతావరణం చల్లగా ఉందనో.. దాహంగా లేదనో నీటిని తాగడానికి బద్ధకిస్తుంటాం. కానీ తరచూ కొద్దికొద్దిగా నీటిని తాగుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల శరీరంలోని మలినాలు బయటకి పోయి చర్మం కాంతిమంతంగా, తేమగా కనిపిస్తుంది.
- చలికి ఉదయాన్నే నిద్ర లేవాలనిపించదు. కానీ కాస్త ఓపిక చేసైఉకుని వేకువజామున మేల్కోవడానికి ప్రయత్నించండి. కనీసం ఇంట్లో అయినా నడవడం, నిలబడి జాగింగ్ వంటివి పావుగంటైనా చేస్తే శరీరం దృఢంగా మారడంతో పాటు ముఖం తాజాగా కనిపిస్తుంది.
- చలిగాలులకి మృతకణాలు పేరుకుపోయి, చర్మం పొడిబారడమే కాదు కళావిహీనంగానూ కనిపిస్తుంది. అందుకే ఇంట్లోనే వారానికోసారైనా స్క్రబ్ చేసుకోవలి. తర్వాత కిచెన్‌లో దొరకే వాటితో ఫేస్‌మాస్క్ వేసుకుంటే ముఖం మృదువుగా, తేటగా కనిపిస్తుంది.
- ఉదయం, సాయంత్రం ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. తర్వాత మాయిశ్చరైజర్‌తో పాటు ఎండలోకి వెళితే సన్‌స్క్రీన్ లోషన్ తప్పనిసరి. వీటితో పాటు వేళకు నిద్రపోవడం, అదీ కనీసం ఏడుగంటలకు తక్కువ కాకుండా చూసుకుంటే సరి. ముఖంపై పూతలు అవసరం లేకుండానే మెరిసిపోవచ్చు. ❑

# చిన్నారులకు క్లిప్పుల జడలు






చిన్నారి జట్టు.. బేబీ కట్ అయితే ఒక టిక్‌టాక్ పెట్టేస్తాం. అదే వెంట్రుకలు కాస్త పొడుగ్గా ఉంటే హెడ్ బ్యాండుల్లాంటివి వాడుతుంటాం. అప్పుడప్పుడు చిన్న జడలు కట్టి రబ్బరు బ్యాండ్లూ వేస్తుంటాం. కానీ ఎప్పుడూ అవేనా.. అలాంటి క్లిప్పులూ, బ్యాండ్లతోనే చక్కని హెయిర్ స్టైల్‌ని తెప్పిస్తే అందరిలో పాపాయి ప్రత్యేకంగా కనిపించదూ! మరయితే ఎప్పుడు వాడేవి పక్కన పెట్టి కొత్తగా వస్తున్న ఈ హెయిర్ యాక్సెసరీల్ని ఒక్కసారి ప్రయత్నించి చూడండి.. అమ్మాయి ముస్తాబంతా వేసుకునే డ్రెస్సూ, హెయిర్ స్టైల్ మీదే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుకే పెద్దవాళ్ల విషయంలోనే కాదు, బుజ్జాయిల్నీ ముద్దుగా రెడీ చేయాలన్నా ముందుగా ఫోకస్ పెట్టేది మంచి దుస్తులూ, చక్కని జుట్టు అలంకరణపైనే. నిజమే కానీ డ్రెస్సుల్లో అయితే బోలెడన్ని వెరైటీలు దొరుకుతాయి. హెయిర్ విషయంలోనే అంతగా ఆప్షన్లు కనిపించవుగా అనుకుంటారు చాలామంది. ఇదిగో ఇప్పుడా మాటను కొట్టేస్తూ ఎన్నో రకాల హెయిర్ యాక్సెసరీలూ వచ్చాయి. పెద్దల కోసం అందుబాటులో ఉండే హెయిర్ పిన్నులూ, క్లిప్పులూ, బ్యాండ్లూ..ఇంతకు ముందు పిల్లల కోసం రకరకాల బొమ్మలూ, చూడచక్కని రంగుల్లో తయారై వస్తే.. ఈ మధ్య ఇంకొంచెం కొత్తదనాన్ని వెంటేసుకుని ఒక క్లిప్పుతోనే జుట్టు లుక్కుని మార్చేలా దొరుకుతున్నాయి.








# అటుకుల కేసరి..



కావలసినవి : అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియ బెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి రెడీ. ❑

# ప్రయాణంలో వాంతులా?



కొందరు ప్రయాణాలు చేయడం అంటేనే హడలెత్తిపోతుంటారు. దీనికి కారణం మోషన్ సిక్‌నెస్, బస్సు, కారు, రైలు ఇలా దేనిలో ప్రయాణిస్తున్నా వాంతులు, వికారం, తల తిప్పటం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. దీన్నుంచి బయట పడాలంటే ఈ చిట్కాలు చూసేయండి.

**అల్లంతో :** ఇది వికారం, వాంతులు వంటి లక్షణాలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు అల్లం క్యాండీలను తీసుకొని నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉండండి. సమస్య తగ్గుతుంది.

ఇందులో ఉండే ఆమ్లాలు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు పుదీనా ఆకుల వాసన చూడడం లేదా టీ తాగటం వంటివి చేయండి. ఇవి అజీర్తి, ఉబ్బరం వంటి సమస్యలకు చెక్ పెట్టి వికారాన్ని తగ్గిస్తాయి.

**యాలకులు :** వీటిలో అజీర్తి, ఉబ్బరం, వికారం వంటివాటి నుంచి ఉపశమనం ఇచ్చే లక్షణాలు ఉంటాయి. వీటిని వాసన చూడటం, నమలడం వల్ల ఉపశమనం కలుగుతుంది. అలానే త్రిఫలాలు అంటే ఉసిరి, తానికాయ, కరక్కాయలను చూర్ణంగా చేసి తీసుకున్నా లేదా చప్పరించినా చాలు. ఈ లక్షణాలు తగ్గుతాయి. అలానే ప్రయాణానికి ముందు కడుపు నిండా తినొద్దు. వేపుళ్లు, మసాలా, నూనె, పుల్లటి పదార్థాల జోలికి అసలు వెళ్లొద్దు. వీటి ద్వారా ఇంకాస్త వికారం పుడుతుంది. దాంతోపాటు ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటమూ తప్పనిసరి. ❑


# మతి మరుపునకు పలు కారణాలు!

**ప్రశ్న:** మా అమ్మాయి రాత్రంతా కష్టపడి చదివినదంతా ఉదయానికి మరచిపోతున్నాది. ఆమె పదవ తరగతి చదువుతోంది. ఇక రెండు నెలల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. పదవతరగతికి వచ్చిన మొదటి రోజుల్లో బాగానే ఉండేది. రాను రాను మతిమరుపు సమస్య పెరిగి పోతున్నది. గత రెండు నెలల నుంచి విపరీతమైన తలనొప్పి వస్తోంది. డాక్టరు పరీక్షలు చేసి మైగ్రెయిన్ తలనొప్పిగాతేల్చి చెప్పారు. మానసిక ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. నొప్పి వచ్చినపుడు వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. పబ్లిక్ పరీక్షలు కావడంతో కొంత ఎక్కువ సేపు చదవక తప్పదు. ఒత్తిడి అనుకుంటే మంచి మార్కులు రావు.కాబట్టి తట్టుకుని లక్ష్యాన్ని సాధించమని ధైర్యం చెపుతున్నాము. అయినా ఆమెలో ఆత్మవిశ్వాసం కలగడం లేదు. గతనెల రోజుల నుంచి అన్నం తినడం కూడ తగ్గించి వేసింది కనీసం ఒక కిలో బరువు తగ్గి ఉంటుంది. గతకొంత కాలంగా ఎక్కువసేపు స్నానం చేస్తున్నది. రోజు అర్ధగంటవరకు బాత్‌రూంలోనే ఉంటున్నది. ఒక్కోసారి ఇంకా ఎక్కువ సమయం గడిపేస్తున్నది. రెండు నెలల నుంచి రుతుక్రమం ఆలస్యం అవుతున్నది. ఆమె బాధ చూసి మార్కులు తగ్గినా ఫరవాలేదని చెప్పాము. అయితే ఆమె అందుకు సమ్మతించడం లేదు. ఎలాగైనా ర్యాంకు సాధించాలంటుంది. ఒక్కోసారి తనలో తాను కుమిలిపోయి కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. కొద్ది రోజుల క్రితం ర్యాంకు సాధించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని తన స్నేహితురాలితో చెప్పిందట. ఈ పరిస్థితులలో ఆమెలో ఆత్మవిశ్వాసం పెంచడం ఎలాగో అర్థం కావడం లేదు. అలాగే అంత బాగా చదివినా మరచిపోవడానికి కారణం అర్థం కావడం లేదు. ఈ పరిస్థితులలో మా అమ్మాయిని ర్యాంకు సాధించేలా చదివించడానికి తగిన సూచనలు చెప్పండి. ఒత్తిడి నుంచి బయట పడటానికి తగిన సలహాలు, మార్గాలు సూచించండి.

- ప్రసన్నలక్ష్మి, కాకినాడ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



**జవాబు :** అమ్మా మీ అమ్మాయి భయం, ఆందోళన, ఒత్తిడి, నిద్ర లేమితో బాధపడుతున్నదని భావించక తప్పదు. సహజంగా అర్థం చేసుకుని చదివిన అంశాలు గుర్తుంటాయి. చదివిన పాఠశాల సారాంశం లేదా భావన ఎక్కువ కాలం గుర్తుంటుంది. అయితే వాక్యాలు, పదాలు మక్కికి మక్కి అలాగే గుర్తుండవు. రోజులు గడిచే కొద్ది చెరిగిపోతాయి. ఉదాహరణకు మనం ఒక సినిమా చూస్తే అందులోని సారాంశం దీర్ఘకాలం గుర్తుంటుంది. అందులోని హీరో, హీరోయిన్ కూడ గుర్తు ఉంటుంది. అయితే నిర్మాత, పాటల రచయిత సహనటులు, ఇతర అంశాలు కొద్ది రోజుల్లో మరచి పోతాము అయితే సినిమాల మీద ఎక్కువ ఆసక్తి ఉన్న వారికి అన్ని విషయాలు ఎక్కువ రోజులు గుర్తుంటాయి. అంటే ఇక్కడ ప్రాధాన్యత, ఆసక్తిని బట్టి జ్ఞాపక శక్తి ఆధారపడి ఉంటుంది. మనలో ప్రతి వారికి అప్పుడప్పుడు తాళాలు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు మరచి పోవడం అనుభం అయిన అంశం దీనికి కారణం మనసు మరొక ముఖ్యమైన అంశం గూర్చి ఆలోచించడం లేదా మరొక విషయంలో నిమగ్నం కావడం వల్ల తాత్కాళికంగా మరచి పోతుంటాము. అయితే కొద్ది రిలాక్స్ కాగానే గుర్తుకు వస్తాయి. రాత్రంతా వేలుకుని పని చేయడం వల్ల మరసటి రోజు సామర్థ్యం క్షీణించడం, చిన్న చిన్న విషయాలు మరచి పోవడం అనుభంలోని అంశమే. అర్థంకాని అంశాలు కూడ మరచి పోతుంటాము. అందుకే అర్థం కాని చదువు వ్యర్థం అంటుంటారు. ఆకలి, దప్పిక, నీరసం, నిరుత్సాహం ఉన్నప్పుడు కూడ కొన్ని చిన్న, చిన్న అంశాలు మరిచి పోతుంటారు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వల్ల కూడ కొన్ని విషయాలు సమయానికి గుర్తుకు రావు. విద్యార్థులకు మూల సూత్రాల పై పట్టులేక పోయినా చదివిన విషయాలు గుర్తు ఉండవు. అతి తక్కువ మందిలో హార్మోన్ల సమస్యలు, మానసిక రుగ్మతలు జ్ఞాపక శక్తిని క్షీణింప జేస్తుంటాయి. తలకు గాయాలు తగిలిన వారిలో చాలా అరుదుగా జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. అంటే మతి మరుపుకు పలు కారణాలు ఉంటాయి. వాటిని తెలుసుకుంటే పరిష్కార మార్గాలు సులభంగా స్ఫురిస్తాయి. నిద్రలేమి వల్ల చదివింది మరచిపోతున్నామని తెలిస్తే సరిపడినంత నిద్రపోతే చాలు. చదివింది అర్థం కానప్పుడు కొంత శ్రద్ధ తీసుకుని మూల సూత్రాలు నేర్పిస్తే సరిపోతుంది. అలాగే ఇతర కారణాలు పరిశీలిస్తే పరిష్కారం తెలుసుకోవచ్చు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే భయం, ఆందోళన, ఒత్తిడి ప్రధాన కారణంగా భావించాలి. అతిగా ఊహించుకోవడం, నిద్రలేమి ఇందుకు ప్రధాన కారణంగా చూడాలి. కాబట్టి ముందు ఆమె దృక్పథం మార్చడానికి ప్రయత్నించండి. ర్యాంకులే జీవితంకాదు, ప్రతివారికి ర్యాంకులు రావు అన్న వాస్తవాలను అర్థమయ్యేలా చెప్పండి. పదునులేని కత్తితో చక చకా కోయలేము, మూల సూత్రాల పట్ల అవగాహన లేకపోతే చదివింది అర్థంకాదు, మెదడుకు ఎక్కదు అన్న విషయం గుర్తించేలా చేయండి. ఆమె బరువు తగడం, రుతుక్రమంలో తేడాలు రావడం, స్నానం ఎక్కువ సేపు చేయడం మానసిక సమస్యగా గుర్తించి కౌన్సెలింగ్ చేయించండి. ఆమెలో ఒక మోస్తరు డిప్రెషన్ కూడా ఉన్నట్టు ఉంది. ఇది కూడ కౌన్సెలింగ్ ద్వారా తగ్గి పోతుంది. రోజు తగినంత సేపు నిద్రపోయేలా జాగ్రత్త పడండి. అర్థంకాని అంశాలను ఓర్పుగా నేర్పండి. సమతుల ఆహారం, వ్యాయామం, ధ్యానం వల్ల మెదడు చురుగ్గాపని చేస్తుందని గుర్తించండి. ❑

వ్యథ

# ప్రసాద ప్రాప్తి !



ఆధ్యాత్మికం

**సాయిబాబా వర్ధంతి** కార్యక్రమాలు కాశీలో జరుపుదామని ఉపాసనీ బాబాకు ఆలోచన వచ్చింది. 1920 ఏప్రిల్ నెలలో హనుమ జయంతికి ఆ కార్యక్రమాలు ముగిసాయి. 11 రోజులపాటు ఘనంగా జతగిన ఆ కార్యక్రమాలు ముగిసాయి.ఏప్రిల్ 3, 1920న హనుమజయంతితో ముగిసినవి. 12వ రోజున సంతర్పణ కార్యక్రమం ఉన్నది. దానికి రావ్ సాహెబ్ సాఠే, బాపూ సాహెబ్ జోగ్, యశ్వంతరావ్ జోరవేకే, మెహర్ బాబా, దుర్గాబాయి మొదలైన వారు విచ్చేసారు. ఉపాసనీ మహరాజు అందుకుగాను కాశీలో ఒక హనుమాన్ మందిరం వద్ద ఏర్పాట్లు చేయించారు. శతచండీ యాగాన్ని నిర్వహించారు. నలభైమంది బ్రాహ్మణులతో భగవద్గీత, రామగీత, సప్తశతి, ఆధ్యాత్మ రామాయణము, విష్ణు సహస్ర నామము పారాయణ చేయించారు ఉపాసనీ. సాయిబాబాకు ఇతర గురువులకు ఉత్తర క్రియలు జరిపారు ఆయన. పరిసమాప్తి కార్యక్రమంగా అన్న దానము ఏర్పాటు చేశారు. కొన్ని వేలమందికి సంతర్పణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. సాయి బాబా పెద్ద చిత్రపటం అందరి దృష్టిని ఆకర్షించిందని వేరుగా చెప్పనక్కర లేదు. సాయిబాబాకు ఇతర గురువులకు ఉత్తర క్రియలు జరిపారు ఆయన. పరిసమాప్తి కార్యక్రమంగా అన్న దానము ఏర్పాటు చేశారు. సాయిబాబా ఫొటోను చూచిన కొందరు ఛాందసులు సాయిబాబా మహమ్మదీయుడు. మహమ్మదీయుని పేర జరిగే అన్న సంతర్పణలో మేము భుజించము అన్నారు. వారిని చూచి మిగిలిన వారు వంత పాడారు. ఇది ఉపాసనీకి పరీక్షవంటిది అయింది. ఉపాసనీ తాను కూడ ఒక బ్రాహ్మణుడేనని, సద్గురుమూర్తి సాయి బాబా సకల మతాలకు అతీతుడని వారికి ఎంత గానో నచ్చ చెప్పాడు. కానీ, ఆ బ్రాహ్మణులందరు ఒకే మాట మీద ఉన్నారు. ఉపాసనీ దక్షిణగా రూ.5/- బదులు రూ.15/- ఇస్తానన్నాడు. వారు కొంత మెత్తబడ్డారు. సాయి ఫొటోను కిందకి దింపితే చాలు అన్నారు. ఫొటోనే గదా కాసేపు పక్కన పెడదాం అనే ఆలోచనే రాలేదు ఉపాసనీకి. పంˆబ్రహ్మ స్థాయి లోని సాయిని నేలబారుగా దిగజార్చ లేదు. మీరు భోజనం చేయక పోయినా ఫరవాలేదు, అని గంగ బడ్డున జరిగే అన్న దానానికి రమ్మని కాశీలో చాటింపు చేయించాడు. ఆ చాటింపు విని సుమారు 15వేల మంది వచ్చి భోజనం చేశారు. కాశీ పండితులు బేరానికి వచ్చారు. వారికి ఉపాసనీ లొంగలేదు. ప్రసాదం ఎవరికి ప్రాప్తమో ఎవరికి ఎరుక?

- యం.పి.సాయినాథ్



## కోహ్లీ గోల్డెన్ డకౌట్!

**బెంగళూరు:** ఆఫ్ఘనిస్తాన్‌తో మూడో టి20లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ పూర్తిగా నిరాశపరిచాడు. తొలిబంతికే ఔట్ అయి పెవిలియన్ చేరాడు. కాగా టి20 ప్రపంచకప్ 2024కు ముందు టీమిండియా చివరిగా ఆడుతున్న ఈసిరీస్‌తోనే కోహ్లీ అంతర్జాతీయ టి20లత్లో పునరాగమనంచేసాడు. తొలిమ్యాచ్‌కు దూరం అయిన కోహ్లీ ఇండోర్‌లోజరిగిన రెండో మ్యాచ్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. మొత్తంగా 16 బంతుల్లో 29 పరుగులతో రాణించాడు. బెంగళూరులో జరిగే మూడో టి20లో మాత్రం పూర్తిగా విఫలం అయ్యాడు. ఓపెనర్ యశస్విజైస్వాల్ నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ స్థానంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆఫ్ఘన్ పేసర్ ఫరీద్ అహనమద్ బౌలింగ్‌లో ఇన్నింగ్స్ మూడో ఓవర్ నాలుగో బంతికి పుల్‌షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కోహ్లీ విఫలం అయ్యాడు. ఈక్రమంలో మిడాఫ్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న ఇబ్రహీం జద్రాన్‌కు క్యాచ్ ఇచ్చి పరుగులు లేకుండానే డకౌట్ అయ్యాడు. తద్వారా అంతర్జాతీయ టి20 కెరీర్‌లో తొలిసారిగా కోహ్లీ గోల్డెన్‌డకౌట్ నమోదుచేసాడు. అదికూడా ఐపిఎల్‌లో తన సొంతమైదానం అయిన చిన్నస్వామి స్టేడియంలో ఈచెత్తరికార్డుమూటగట్టుకున్నాడు.

## ధోనీపై మాజీ బిజినెస్ పార్ట్‌నర్స్ పరువునష్టం దావా



**న్యూఢిల్లీ:** టీమిండియామాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీపై ఆయన మాజీ వ్యాపార భాగస్వాములు పరువునష్టం కేసు దాఖలుచేసారు. ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణచేపట్టనున్నది. మాజీ వ్యాపార భాగస్వాములు తనను రూ.15 కోట్ల మేర మోసం చేసారంటూ ధోనీ ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్కా స్పోర్ట్స్ డైరెక్టర్లు మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లు ఇపుడు దోనీపై పరువునష్టం దావావేసారు. తమపై తప్పుడు ఆరోపణలుచేసి తమ పరువుకు భంగం కలిగించారని, ఆయన నష్టపరిహారంచెల్లించాలని వారు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తమపై అవాస్తవాలనుప్రచారంచేయకుండా సామాజిక మాధ్యమాలు మీడియా సంస్థలను కట్టడిచేయాలనికోరారు. వీరి అభ్యర్థనపై హైకోర్టు శుక్రవారం విచారణ జరపనున్నది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. ఫ్రాంచైజీ ఫీజులు లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందంలోని షరతులను పాటించలేదని, ధోనీ వైదొలిగారు. తనకు రావాల్సిన చెల్లింపులపై ఆయన కోర్టును ఆశ్రయించారు. కంపెనీకి చెందిన మిహిర్‌దివాకర్, ఆయనభార్య సౌమ్యదాస్‌పై ఆయన క్రిమినల్‌కేసు దాఖలుచేసారు. ఈ ఆరోపణలన్నీ అవాస్తవమని దివాకర్‌కొట్టిపారేసారు. కోర్టులో ఉండగానే దోనీ న్యాయవాది ప్రెస్‌మీట్‌పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తంచేసారు. తమ ప్రతిష్ట దెబ్బతీసారంటూ తాజాగా దావావేసారు.



బుధవారం న్యూఢిల్లీలో షూటర్ ఇషా సింగ్‌కు అర్జున అవార్డును అందజేస్తున్న కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

ఆట



## భారత్ టాప్ ర్యాంకర్‌గా ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** చెస్ యువ సంచలనం గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లోనే తొలిసారి చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను దాటి భారత టాప్ ర్యాంకర్‌గా అవతరించాడు. బుధవారం జరిగిన టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్ నాలుగోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను ఓడించడంతో ఈ రికార్డుసాధించాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్ ప్రకారం ప్రజ్ఞానంద 2748.3 పాయింట్లతో11వ స్థానంలో ఉన్నాడు. విశ్వనాథన్ ఆనంద్ 2748 పాయింట్లతో 12వ స్థానంలోకొనసాగుతున్నాడు.

దీనితో భారత్ తరపున టాప్ ప్లేయర్‌గా ఈ యువ గ్రాండ్ మాస్టర్ అగ్రస్థానంలోకి ఎగబాకాడు. అంతే కాదు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత క్లాసికల్‌చెస్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా నిలిచాడు. భారత నంబర్ వన్ ప్లేయర్‌గా ప్రజ్ఞానంద అవతరించడంపై ఆదానిగ్రూప్‌ఛైర్మన్ గౌతమ్ ఆదాని ప్రశంసలు కురిపించారు. అద్భుతమైన క్షణాలు,ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి ఈ ఘనత అందుకున్నావు. నిన్నుచూసి ఈ దేశం గర్వపడుతోందని అభినందించారు. ప్రజ్ఞా నందకు ఆర్థికంగా అండగా ఉంటామని ఇటీవల ఆదాని గ్రూప్ ప్రకటించింది. గత ఏడాదిజరిగిన చెస్ ప్రపంచకప్‌లో ప్రజ్ఞానంద కొద్దిలో టైటిల్ కోల్పోయాడు. అయినా ఫైనల్‌లో దిగ్గజ ఆటగాడు కార్ల్‌సన్‌కు గట్టిపోటీనిచ్చి అందరినీ ఆకట్టుకున్నాడు.

## ప్రేమించి పెళ్లాడిన శివమ్‌దూబే!



**ముంబయి:** టీమిండియా స్టార్‌ఆల్‌రౌండర్ శివమ్‌దూబే టాక్ ఆఫ్‌ది ఇండియా క్రికెట్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్‌లో మూడు టి20ల సిరీస్‌లో తొలి రెండుమ్యాచ్‌ల్లో అర్థశతకాలతో సత్తాచూపించాడు. బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శనచేసి భారత విజయాల్లో కీలకపాత్రపోషించాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్లేస్ భర్తీచేస్తున్నాడు. కాలుకదపకుండా స్పిన్నర్లను చీల్చి చెండాడతాడు. సిక్స్‌లు బాదేస్తాడు. అందుకేటీమిండియా మేనేజ్‌మెంట్ ఆతడిని ఎంపికచేసింది. ఇక ఆతని వ్యక్తిగత జీవితం ఇపుడు చర్చకు వస్తోంది. ఆతని ప్రేమ కథ ఇపుడు ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తన ప్రియురాలు అంజుమ్‌ఖాన్‌తో సుదీర్ఘకాలం ప్రేమాయణం నడిపిన శివమ్‌దూబే 2021లో పెళ్లిచేసుకున్నాడు. ఇరుకుటుంబాలు అభ్యంతరాలు తెలిపినా వారిని ఒప్పించి పెళ్లిచేసుకున్నాడు. యుపికి చెందిన అంజుమ్‌ఖాన్ ఆలిఘర్ ముస్లిం వర్సిటీలో డిగ్రీపూరినతచేసింది. మోడల్ అయిన ఆమె అనేక హిందీ సీరియల్స్‌తోపాటు పలు ముస్లిం ఆల్బమ్స్‌లో నటించింది. ఇక దూబే అంజుమ్‌ఖాన్‌లకు 2022లో ఒక బాబు పుట్టాడు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ జంట ఎప్పటికప్పుడు తమ ఫోటోలు షేర్‌చేసానతరు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడుతున్న శివమ్‌దూబే ధోనీ సారథ్యంలో రాటుదేలిపోయాడు.

## స్టీవ్‌స్మిత్‌కు షాకిచ్చిన యువ ప్లేయర్!





**అడిలైడ్:** ఆస్ట్రేలియాలో ఇపుడు టెస్టు సందడి కొనసాగుతోంది. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసిన ఆసీస్ ఇపుడు వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడుతోంది. మొదటి టెస్టులో తొలిరోజు ఆటముగిసేసరికి ఆసీస్ 59 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది.క్రీజులో ఖవాజా30 పరుగులతోను కామెరూన్‌గ్రీన్ ఆరుపరుగులతో ఉన్నారు.సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే తొలి వికెట్ నష్టపోయింది. ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్‌స్మిత్ 12 పరుగులకే ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన షామర్ తన తొలిబంతికే స్మిత్‌ను ఔట్‌చేసి షాక్ ఇచ్చాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన లబుషేన్ 10ని కూడా షామర్ పెవిలియన్‌కు పంపించాడు. స్మిత్ తన టెస్టు కెరీర్‌లో తొలిస్థానంనుంచి తొమ్మిది స్థానాలవరకూ బ్యాటింగ్‌కు రావడం గమనార్హం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన వెస్టిండీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది. ఆదిలోనే ఓపెనర్లు చంద్రపాల్ ఆరు, బ్రాత్‌వైట్ 13ను కమ్మిన్స్ ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన అథనాజ్ 13కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవకపోవడంతో విండీస్ 52 పరుగులకే వికెట్లుకోల్పోయింది. ఈదశలో బ్యాటింగ్‌కు వచ్చిన హోడ్జ్ 12తో కలిసి మెకంజీ 50 పరుగులతో ఇన్నింగ్స్ చక్కదిద్దాలనిచూసాడు. నాలుగో వికెట్‌కు 46 పరుగులుజోడించారు. ఈక్రమంలోనే మకంజీ అర్థసెంచరీ చేసాడు. హేజిల్‌వుడ్ చెలరేగడంతో వెస్టిండీస్ బ్యాటర్లు వరుసగా క్యూకట్టారు. 133 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్‌కు 17 పరుగులుచేసిన రోచ్‌తో కలిసి షామర్‌జోసెఫ్ 36 పరుగులుచేసి 55 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో ఇదే మంచి భాగస్వామ్యం. ఆసీస్ బౌలర్లలో కమిన్స్, హేజిల్‌వుడ్ చెరోనాలుగు వికెట్లు స్టార్క్, నాథన్ లయన్ తలో వికెట్‌తీసారు.

## కివీస్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌కు అవమానం



ఆక్లాండ్: న్యూజిలాండ్ పాకిస్థాన్ మధ్య డునెడిన్‌వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌ఫకర్‌ఝమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈక్రమంలో స్టేడియంలో పాటలను డీజే ప్లేచేయడాన్ని తీవ్రంగా అవమానించినట్లు ఫీలయ్యాడు. డబ్లుడబ్ల్యుఈ రెజ్లర్లు వచ్చేటపుడు ప్లేచేసే ది బిగ్‌షో థీమ్‌సాంగ్‌ను ప్లేచేసాడు. దీనితో పాక్ ఫ్యాన్స్ డీజెతోపాటు కివీస్ జట్టు తీరుపైనా తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. ఒక క్రికెటర్‌ను ఇలా అవమానించడం తగదని ధ్వజమెత్తారు.న్యూజిలాండ్ పాకిస్థాన్‌మధ్య డునెడిన్ వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లోభాగంగా ఫకర్‌జమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈ క్రమంలో స్టేడియంలో పాటలను ప్లేచేస్తున్న డీజే దిబిగ్‌షో థీమ్‌సాంగ్‌ప్లేచేసాడు. దీనిపై పాకిస్థాన్ ఫ్యాన్స్ ఎక్స్ వేదికగా మండిపడుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.